సూర్య
www.suryaa.com
19 వ వసంతంలోకి ...
visit us @ http://epaper.suryaa.com

నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

బుధవారం | 3 డిసెంబర్ 2025 | హైదరాబాద్
సంపుటి 19 | సంచిక 43
| పేజీలు 10+8 | వెల: రూ. 6.50

Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi



విద్యార్థులకు దిశా నిర్దేశం..నిరుద్యోగులకు మార్గనిర్దేశకం...



☞APPSC,TSPSC పోటీపరీక్షల గైడెన్స్
☞నిపుణులైన అధ్యాపకులతో నాణ్యమైన మెటీరియల్
☞కరెంట్ అఫైర్స్
☞నమూనా ప్రశ్నాపత్రాలు
☞విద్యా ఉద్యోగ సమాచారం
'సూర్య' ఆన్‌లైన్ఎడిషన్ www.suryaepaper.com చూడండి.


అనుగ్రహం
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం : దక్షిణాయణం - హేమంతరుతువు, మార్గశిర మాసం శుక్ల పక్షం శుద్ధ త్రయోదశి ఉ.10.02, భరణి సా.4.51, వర్జ్యం తె.4.01 నుంచి 5.31 వరకు
రాహుకాలం మ.12.00 నుంచి 1.30 వరకు దుర్ముహూర్తం ఉ.11.26 నుంచి 12.11 వరకు

## భారత్‌తో సంబంధాలపై
# గర్విస్తున్నాం

- ఎస్ 400లపై పుతిన్, మోడీ చర్చిస్తారు ● భారత్‌కు రానున్న పుతిన్
- రెండు దేశాల సంబంధాలపై క్రెమ్లిన్ ప్రతినిధి కీలక వ్యాఖ్యలు
- రెండు రోజుల భారత పర్యటనకు రానున్న రష్యా అధ్యక్షుడు
- ఆకాశం నుంచే అణుదాడికి ఆదేశాలిచ్చేలా ప్రత్యేక విమానం
- బుల్లెట్లు, బాంబుల దాడిని తట్టుకునే ఆరస్ సెనెట్ కారులో ప్రయాణం
- నాలుగంచెల భద్రతా వ్యవస్థతో కట్టుదిట్టమైన ఏర్పాట్లు



6 లో

రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ భారత పర్యటనకు సిద్ధమవుతుండగా, రెండు దేశాల సంబంధాలు మరోసారి ప్రాధాన్యం సంతరించుకున్నాయి. డిసెంబర్ 4, 5 తేదీల్లో జరిగే ఈ పర్యటన ముందు, క్రెమ్లిన్ ప్రతినిధి దిమిత్రి పెస్కోవ్ భారత్– రష్యా సంబంధాలపై కీలక వ్యాఖ్యలు చేశారు. భారత్ ఎదుగుదల సమయంలో రష్యా భుజాలపై వేసుకుని నిలిచిందని, ఇలాంటి చారిత్రక బంధంపై తాము గర్విస్తున్నామని ఆయన స్పష్టంగా తెలిపారు. పెస్కోవ్ చెప్పిన ప్రకారం, భారత్– రష్యా సంబంధాలు కేవలం ఒప్పందాలు, ప్రోటోకాల్స్ వరకే పరిమితం కావు. దశాబ్దాలుగా ఏర్పడిన పరస్పర నమ్మకం, అర్థం చేసుకునే భావం, అంతర్జాతీయ వ్యవహారాల్లో ఒకే విధమైన దృక్పథం సంబంధాలకు బలం చేకూర్చాయని పేర్కొన్నారు. రెండు దేశాలు పరస్పర ప్రయోజనాలను గౌరవించుకుంటూ ముందుకు సాగుతున్నాయని, ఈ నేపథ్యం ద్వైపాక్షిక సహకారాన్ని మరింత విస్తరించే వీలు ఇస్తోందని చెప్పారు.

## నష్టాల్లో స్టాక్ మార్కెట్లు



5 లో

- 503 పాయింట్లు పతనమైన సెన్సెక్స్, 143 పాయింట్లు కోల్పోయిన నిఫ్టీ
- ఆర్బీఐ పాలసీ సమావేశంపై నెలకొన్న ఆందోళనలు ● బ్యాంకింగ్, ఫైనాన్షియల్ రంగాల్లో అమ్మకాల ఒత్తిడి

## రాజ్ భవన్ పేరు లోక్‌భవన్‌గా మార్పు




6 లో

- పీఎంవో పేరును సేవాతీర్థ్‌గా మార్చిన కేంద్ర ప్రభుత్వం
- మోడీ సర్కార్ సంచల నిర్ణయం

## ఖమ్మం జిల్లా
# కాంగ్రెస్‌కు కంచుకోట

- కొత్తగూడెం బహిరంగ సభలో సీఎం రేవంత్ రెడ్డి స్పష్టీకరణ
- కొత్తగూడెంలో ఎర్త్ సైన్సెస్ యూనివర్సిటీకి భూమి పూజ
- అభివృద్ధి కోసం మంచి సర్పంచ్‌లను ఎన్నుకోండి
- ఖమ్మం జిల్లా అభివృద్ధికి నిధులు, అనుమతులు మంజూరు చేస్తా
- ఖమ్మం జిల్లా అభివృద్ధి బాధ్యత నాదేనని సీఎం భరోసా
- ఎర్త్ సైన్స్ యూనివర్సిటీని ప్రపంచ స్థాయికి తీసుకువెళ్తామన్న డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క



2 లో

ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీకి కంచుకోటగా ఉంటుందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. గత 10 ఏళ్లలో ఖమ్మం జిల్లాకు అన్ని రంగాల్లో తీవ్ర అన్యాయం జరిగిందన్నారు. మంగళవారం నాడు ఖమ్మం జిల్లాలోని కొత్తగూడెంలో పర్యటించారు. ఈ సందర్భంగా కొత్తగూడెంలో డా.మన్మోహన్ సింగ్ ఎర్త్ సైన్స్ యూనివర్సిటీ ప్రారంభించారు. ఎర్త్ సైన్స్ యూనివర్సిటీకి మన్మోహన్ సింగ్ పేరు పెట్టుకోవడం గర్వకారణంగా ఉందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ఖమ్మం జిల్లా మంత్రులు ప్రభుత్వం ప్రవేశపెట్టే ప్రతి పథకాన్ని ప్రతీ లబ్ధిదారుని వద్దకు తీసుకు వెళ్తున్నారని అన్నారు. ప్రతీ సంక్షేమ పథకం ఖమ్మం నుంచే ప్రారంభించామని గుర్తు చేసారు. 1969లో మొట్టమొదటి తెలంగాణ ఉద్యమం ఖమ్మం నుంచే మొదలైందని, రాష్ట్ర సాధనకు మొదటి అడుగులు ఇక్కడి నుంచే పడ్డాయని పేర్కొన్నారు.

సూర్య వెబ్‌సైట్

సూర్య ఈ - పేపర్

## తెలంగాణ రైజింగ్ 2047
# విజన్ డాక్యుమెంట్



- వార్ రూమ్‌ను సందర్శించి, సూచనలు ఇచ్చిన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ● ప్రజా భవన్‌లో ఏర్పాటుచేసిన తెలంగాణ రైజింగ్ 2047 విజన్ డాక్యుమెంట్

ప్రజా భవన్‌లో ఏర్పాటుచేసిన తెలంగాణ రైజింగ్ 2047 విజన్ డాక్యుమెంట్ వార్ రూమ్‌ను మంగళవారం డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు సందర్శించారు. 8,9న భారత్ ఫ్యూచర్ సిటీలో ఏర్పాటు చేస్తున్న గ్లోబల్ సమ్మిట్ విజయవంతానికి ఏర్పాటు చేసిన పనితీరు, ప్రగతి తదితర అంశాలను చర్చించారు.

## మహేశ్వరంలో రూ.8 వేల కోట్లతో
# డ్రోన్లకు ప్రత్యేక ఫెసిలిటీ

- ఈ ఫెసిలిటీతో భారీ స్థాయిలో ఉద్యోగాలకు అవకాశాలు రానున్నాయి ● గ్లోబల్ సమ్మిట్ ద్వారా మరిన్ని పెట్టుబడులకు ఛాన్స్
- పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు



3 లో

దేశంలోనే మొట్టమొదటిసారిగా తెలంగాణలో డ్రోన్లకు ప్రత్యేక డిఫెన్స్ ఫెసిలిటినీ జేఎస్‌డబ్ల్యూ కంపెనీ ఏర్పాటు చేయడం రాష్ట్రానికి గర్వకారణమని ఐటీ, పరిశ్రమలశాఖ మంత్రి శ్రీధర్‌బాబు అన్నారు. రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండల కేంద్రంలో జెఎస్‌డబ్ల్యూ డ్రోన్ కంపెనీ ఏర్పాటుకు పార్థ జిందాల్ భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన శ్రీధర్‌బాబు మాట్లాడుతూ..రూ.8వేల కోట్ల అంచనా వ్యయంతో దావోస్ వరల్డ్ ఎకనామిక్ ఫోరంలో కుదిరిన ఒప్పందం ప్రకారం ఈ ప్రాజెక్టు చేపట్టినట్లు వెల్లడించారు. ఈ ఫెసిలిటీతో మహేశ్వరంలో భారీ స్థాయిలో ఉద్యోగ అవకాశాలు రానున్నాయని తెలిపారు.

## పవన్ తెలంగాణపై చేసిన
## వ్యాఖ్యలు బాధ్యతారహితం



2 లో

- వెంటనే క్షమాపణలు చెప్పాలని డిమాండ్
- మంత్రి పొన్నం ప్రభాకర్

ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ తెలంగాణపై చేసిన వ్యాఖ్యలు రెండు రాష్ట్రాల మధ్య అనవసర ఉద్రిక్తతలను రేకెత్తించేలా ఉన్నాయని రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తీవ్రంగా విమర్శించారు. తెలంగాణ ప్రజలను అవమానించే రీతిలో చేసిన వ్యాఖ్యలపై వెంటనే క్షమాపణలు చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రెండు రాష్ట్రాలు అన్నదమ్ముల్లా ఉండాలని ప్రజలు కోరుకుంటున్నారని గుర్తుచేశారు.

## అంతా ఇంతే!



ఆయన పర్సు చోరీ కాదు,
ఓటు చోరీపై నినాదాలట !

## హోం మంత్రి అమీషాతో ఎంపీ
# ఆర్.కృష్ణయ్య భేటీ



2 లో

### బీసీల సమస్యలపై చర్చ

బీసీ నాయకుడు రాజ్యసభ సభ్యుడు ఆర్ కృష్ణయ్య హోం శాఖ మంత్రి అమీషాను పార్లమెంట్ చాంబర్లో కలిసి బీసీల సమస్యలపై అరగంటకు పైగా చర్చలు జరిపారు తెలంగాణలో జరుగుతున్న స్థానిక సంస్థల బీసీ ఉద్యమం పైన చర్చించారు బీసీల జనాభా ప్రకారం విద్య ఉద్యోగం స్థానిక సంస్థల్లో అలాగే చట్టసభల్లో రిజర్వేషన్ కల్పించే విధంగా రాజ్యాంగాన్ని సవరించాలని కృష్ణయ్య హోంమంత్రి అమిత్ షాన్ కోరారు.

## పార్టీ బలోపేతంపై
# కీలక సూచనలు

- గాంధీభవన్‌లో టీపీసీసీ కార్యవర్గ సమావేశం
- టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్




2 లో

టీపీసీసీ కార్యవర్గ సమావేశంలో పార్టీ అభివృద్ధి, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో చేపట్టాల్సిన చర్యలపై టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ కీలక సూచనలు చేశారు. సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలు, పార్టీ చేపట్టాల్సిన వ్యూహాలు, బీసీ రిజర్వేషన్లు, కుల సర్వే వంటి అంశాలపై ఆయన స్పష్టమైన సందేశం ఇచ్చారు.

## డాక్యుమెంట్ -2047లో మహిళా సాధికారత,
# ఆర్థిక అభివృద్ధికి పెద్ద పీట

- 95 శాతం మంది మహిళలకు ఉపాధి కల్పనే లక్ష్యంగా విజన్ డాక్యుమెంట్ -2047 ● మహిళల ఉపాధి, ఉద్యోగ అవకాశాలను విస్తృతంగా పెంచేందుకు సమగ్రమైన వ్యూహం ● డాక్యుమెంట్ రూపకల్పనలో అధికారులకు పలు కీలక సూచనలు చేసిన మంత్రి సీతక్క



2 లో

తెలంగాణ విజన్ డాక్యుమెంట్–2047 రూపకల్పనలో భాగంగా మహిళల సాధికారత, ఆర్థిక అభివృద్ధి, సంరక్షణ పోషకాహారం అంశాలపై చేపట్టాల్సిన కీలక చర్యలపై మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి డా. దనసరి అనసూయ సీతక్క మంగళవారం ఉదయం ప్రజాభవన్‌లో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మహిళా శిశు సంక్షేమ శాఖ కార్యదర్శి అనిత రామచంద్రన్, డైరెక్టర్ శృతి ఓజ, సెర్ప్ సీఈఓ దివ్య దేవరాజన్ పాల్గొన్నారు.

రాష్ట్రీయం తెలంగాణ

# ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీకి కంచుకోట






- కొత్తగూడెం బహిరంగ సభలో సీఎం రేవంత్ రెడ్డి స్పష్టీకరణ
- కొత్తగూడెంలో ఎర్త్ సైన్సెస్ యూనివర్సిటీకి భూమి పూజ
- అభివృద్ధి కోసం మంచి సర్పంచ్‌లను ఎన్నుకోండి
- ఖమ్మం జిల్లా అభివృద్ధికి నిధులు, అనుమతులు మంజూరు చేస్తా
- ఖమ్మం జిల్లా అభివృద్ధి బాధ్యత నాదేనని సీఎం భరోసా
- ఎర్త్ సైన్స్ యూనివర్సిటీని ప్రపంచ స్థాయికి తీసుకువెళ్తామన్న డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క
- త్వరితగతిన యూనివర్సిటీని అందుబాటులోకి తీసుకువస్తామని వెల్లడి

కొత్తగూడెం, : ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీకి కంచుకోటగా ఉంటుందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. గత 10 ఏళ్లలో ఖమ్మం జిల్లాకు అన్ని రంగాల్లో తీవ్ర అన్యాయం జరిగిందన్నారు. మంగళవారం నాడు ఖమ్మం జిల్లాలోని కొత్తగూడెంలో పర్యటించారు. ఈ సందర్భంగా కొత్తగూడెంలో డా.మన్మోహన్ సింగ్ ఎర్త్ సైన్స్ యూనివర్సిటీ ప్రారంభించారు. ఎర్త్ సైన్స్ యూనివర్సిటీకి మన్మోహన్ సింగ్ పేరు పెట్టుకోవడం గర్వకారణంగా ఉందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ఖమ్మం జిల్లా మంత్రులు ప్రభుత్వం ప్రవేశపెట్టే ప్రతి పథకాన్ని ప్రతీ లబ్ధిదారుని వద్దకు తీసుకు వెళ్తున్నారని అన్నారు. ప్రతీ సంక్షేమ పథకం ఖమ్మం నుంచే ప్రారంభించామని గుర్తు చేసారు. 1969లో మొట్టమొదటి తెలంగాణ ఉద్యమం ఖమ్మం నుంచే మొదలైందని, రాష్ట్ర సాధనకు మొదటి అడుగులు ఇక్కడి నుంచే పడ్డాయని పేర్కొన్నారు. మంచి మంత్రులు ఉంటె సరిపోదని, మంచి సర్పంచులు కూడా ఉంటేనే ప్రభుత్వ పథకాలు అందరికీ చేరుతాయని.. కాబట్టి సర్పంచ్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. మరో పదేళ్లు రాష్ట్రాన్ని ఎలాంటి ఆటంకాలు లేకుండా సస్యశామలం చేసుకోవాలంటే కాంగ్రెస్ పార్టీ జెండా ప్రతి గ్రామంలో ఎగరాలని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ గత ఎన్నికల్లో ఖమ్మం జిల్లా సంపూర్ణంగా ఆశ్వీరధించి ప్రభుత్వానికి అండగా నిలబడ్డదన్నారు. ఈ రోజు డాక్టర్ మన్మోహన్ సింగ్ ఎర్త్ యూనివర్సిటీ శంకుస్థాపన చేసుకున్నామని, కొత్తగూడెం థర్మల్ పవర్ స్టేషన్ కోసం వందలాది ఎకరాల ను రైతుల ఇచ్చారని సీఎం రేవంత్ పేర్కొన్నారు. కాని ఉద్యోగాలు మాత్రం ఇతర ప్రాంతాల వారికి ఇచ్చారని, అందుకే తెలంగాణ ఉద్యమం పాల్వంచ లోనే ప్రారంభమైందని తెలిపారు. తెలంగాణ ఉద్యమానికి స్ఫూర్తినిచ్చిన ప్రాంతం కొత్తగూడెం అని, తెలంగాణ ఉద్యమ ఆకాంక్షను నేరవేర్చి రాష్ట్రాన్ని ఇచ్చిన మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ పేరు ఎర్త్ యూనివర్సిటీ కి పెట్టడం గొప్ప అవకాశం అని పేర్కొన్నారు. పదేళ్లు ప్రధానమంత్రిగా మన్మోహన్ సింగ్ సంక్షోభంలో ఉన్న దేశాన్ని ఆకాశమంత ఎత్తుకు తీసుకుపోయారని, తెలంగాణ ప్రాంత వాసుల చిరకాల వాంఛ నెరవేర్చిన మన్మోహన్ సింగ్ పేరు యూనివర్సిటీకి పెట్టామని వెల్లడించారు. దేశంలో ఉన్న ఆకలి కేకలను చూసి ప్రపంచంతో పోటీ పడాలని తొలి ప్రధాని నెహ్రూ ఎడ్యూకేషన్ పాలసీ ని తీసుకువచ్చి గొప్ప గొప్ప యూనివర్సిటీలను ప్రారంభించారన్నారు. దేశంలో అహార ఉత్పత్తులను పెంచడానికి బాక్రానంగల్ నుంచి శ్రీశైలం , నాగార్జున సాగర్ వరకు అనేక ప్రాజెక్టులను నెహ్రూ కట్టించారని సీఎం రేవంత్ రెడ్డి గుర్తు చేశారు. విద్య మాత్రమే తెలంగాణ ను ఉన్నతస్థానంలో నిలబెడుతుంది.అందుకే ఆ వైపు ప్రయత్నాలు చేస్తున్నామన్నారు. సింగరేణి లాంటి సంస్థలను పెంచాలంటే ఎర్త్ యూనివర్సిటీ లాంటి వి అవసరం అని, క్రిష్ణా, గోదావరి జలాలతో ఖమ్మం జిల్లా పొలాలను పారించి సిరులు కురిపించాలని మా ప్రభుత్వం ప్రయత్నం చేస్తోందని తెలిపారు. ఖమ్మం జిల్లాలో సాగు నీటి ప్రాజెకటుల 10 యేళ్లు నిర్లక్ష్యానికి గురయ్యాయి .గత పాలకులకు కమిషన్లు కురిపించాయి తప్ప నీళ్లు పారలేదన్నారు. తెలంగాణ కు నేను సీఎం గా ఉన్నప్పటికి ఖమ్మం జిల్లా మంత్రులు భట్టి, పొంగులేటి, తుమ్మల అనుకుంటే ఏమైనా జరుగుతుందని కితాబునిచ్చారు. ఖమ్మం జిల్లా అభివృద్ధికి నిధులు, అనుమతులు మంజూరు చేసే బాధ్యత నాది అని సీఎం రేవంత్ రెడ్డి భరోసానిచ్చారు. రేషన్ కార్డుల పంపిణి, సన్నబియ్యం, ఇందిరమ్మ ఇళ్లు, ఇందిరమ్మ చీరలు ఏ కార్యక్రమైనా ఖమ్మం జిల్లా నుంచే ప్రారంభించామని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. భద్రాద్రి రాముల వారి సాక్షిగా ఖమ్మం జిల్లా అభివృద్ధి బాధ్యత నాది అని భరోసా నిచ్చారు. ప్రజా పాలనను అందించి మంచి పాలన అందిస్తున్నామని, మంచి పాలన ఉంటే ఉచిత కరెంటు, రేషన్ కార్డుల పంపిణి, సన్న బియ్యం, ఇందిరమ్మ ఇళ్లు, ఇందిరమ్మ చీరలు లాంటివి ఇక్కడి నుండే వస్తాయన్నారు. అందుకే గ్రామాల్లో సర్పంచ్ లు మంచోళ్లు ఉండాలని, మంత్రులతో కలిసి పనిచేసే వాళ్లు కావాలన్నారు. అభివృద్ధి కోసం మంచి సర్పంచ్ లను ఎన్నుకోవాలని సీఎం రేవంత్ రెడ్డి పిలుపు నిచ్చారు. గ్రామాల్లో రాజకీయ కక్షలు మానండి.. పదేళ్లు అండాగా నిలబడండని, తెలంగాణను దేశంలో అగ్రగామిగా నిలబడదామని సీఎం రేవంత్ రెడ్డి పిలుపు నిచ్చారు.

**ఎర్త్ సైన్స్ యూనివర్సిటీని ప్రపంచ స్థాయికి తీసుకువెళ్తాం : భట్టి విక్రమార్క**

అనంతరం ఈ బహిరంగ సభలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మాట్లాడుతూ ఎర్త్ సైన్స్ యూనివర్సిటీని ప్రపంచ స్థాయికి తీసుకువెళ్తామని భరోసా నిచ్చారు.
త్వరితగతిన యూనివర్సిటీని అందుబాటులోకి తీసుకువస్తామని వెల్లడించారు. దివంగత ప్రధాని మన్మోహన్ సింగ్ పేరు పెట్టిన యూనివర్సిటీని ఆయన స్థాయిలోనే ప్రపంచ స్థాయికి తీసుకువెళ్తామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. ఈరోజు భూమి పూజ చేసుకున్న దేశంలోనే అత్యున్నత యూనివర్సిటీని ఎంత త్వరగా వీలైతే అంత త్వరగా బిల్డింగులు, సకల సౌకర్యాలు పూర్తి చేస్తాం అందుబాటులోకి తీసుకువస్తాం అని డిప్యూటీ సీఎం తెలిపారు. ఈరోజు కొత్తగూడెంలో భూమి పూజ చేసుకున్న హెల్త్ సైన్స్ యూనివర్సిటీ కార్యక్రమం రాష్ట్రంలోనే కాదు దేశంలోనే ఓ పెద్ద కార్యక్రమం అని అన్నారు. పూర్తిస్థాయి ఎర్త్ సైన్సెస్ యూనివర్సిటీ ఈ దేశంలో ఇప్పటివరకు ఎక్కడా లేదని అన్నారు. ఎర్త్ సైన్సెస్ యూనివర్సిటీ ద్వారా భూమి, భూమి లోపల ఉన్న పొరలు, భూమి లోపల ఉన్న ఖనిజాలు, భూమి చుట్టూ ఉన్న అనేక అంశాల పైన పరిశోధనలు చేయడమే కాకుండా తద్వారా ఈ దేశానికి, ప్రపంచానికి విజ్ఞానాన్ని అందించే అద్భుత కార్యక్రమానికి, అత్యున్నత యూనివర్సిటీకి సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఈరోజు భూమి పూజ చేసి పనులు మొదలుపెట్టామని తెలిపారు. యూనివర్సిటీ దేశానికి తలమానికం, అత్యున్నత యూనివర్సిటీ ఏర్పాటు ద్వారా ఈ దేశానికి తెలంగాణ రాష్ట్రం దిక్సూచిగా మారుతుందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తెలిపారు. కాగా, కొత్తగూడం లో డాక్టర్ మన్మోహన్ సింగ్ ఎర్త్ యూనివర్సిటీ కి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శంకుస్థాపన చేయగా, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క,మంత్రులు వాకిటి శ్రీహరి, తుమ్మల నాగేశ్వర రావు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ఖమ్మం ఉమ్మడి జిల్లా ఎంఎల్ ఏ లు, ఎంఎల్సీ లు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# హెూం మంత్రి అమీషాతో ఆర్ కృష్ణయ్య భేటీ

### బీసీల సమస్యలపై చర్చ



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : బీసీ నాయకుడు రాజ్యసభ సభ్యుడు ఆర్ కృష్ణయ్య హెూం శాఖ మంత్రి అమీషాను పార్లమెంట్ చాంబర్లో కలిసి బీసీల సమస్యలపై అరగంటకు పైగా చర్చలు జరిపారు తెలంగాణలో జరుగుతున్న స్థానిక సంస్థల బీసీ ఉద్యమం పైన చర్చించారు బీసీల జనాభా ప్రకారం విద్య ఉద్యోగం స్థానిక సంస్థల్లో అలాగే చట్టసభల్లో రిజర్వేషన్ కల్పించే విధంగా రాజ్యాంగాన్ని సవరించాలని కృష్ణయ్య హెూంమంత్రి అమిత్ షాన్ కోరారు 17 డిమాండ్లతో కూడిన విజ్ఞాపన పత్రాన్ని అందజేశారు.పార్లమెంటులో బి.సి. బిల్లు ప్రవేశపెట్టి, చట్ట సభల్లో బీసీ లకు 50 శాతం రాజకీయ రిజర్వేషన్లు కల్పించాలని. బి.సి ఉద్యోగులకు ప్రమోషన్లను రిజర్వేషన్లు కల్పించాలి. ఇందుకు రాజ్యాంగ సవరణ చేయాలని, కేంద్ర విద్యా, ఉద్యోగ రిజర్వేషన్లు బి.సి.ల జనాభా ప్రసాదం 27శాతం నుండి 56 శాతంకు పెంచాలని కోరారు. పంచాయతీరాజ్ సంస్థలో బి.సి. రిజర్వేషన్లను 22 శాతం నుంచి 50 శాతంకు పెంచాలి. ఈ రిజర్వేషన్లకు రాజ్యాంగ భద్రత కల్పించాలని కోరారు.బి.సి.ల విద్యా, ఉద్యోగ, రిజర్వేషన్ల పై ఉన్న క్రిమి లేయర్‌ను తొలగించాలని, బి.సి.లకు ప్రత్యేక మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేయాలి. బీసీల అభివృద్ధికి ప్రత్యేక స్కీములను రూపొందించాలని, ఎస్సీ /ఎస్టీ అట్రా సిటీ యాక్ట్ మాదిరిగా బి.సి.లకు సామాజిక రక్షణ, భద్రత కల్పించడానికి బి.సి. యాక్టు తీసుకురావాలని, ప్రపంచీకరణ సరళీకృత, ఆర్థిక విధానాలు రావడం పారిశ్రామికీకరణ వేగవంతంగా జరగడం ప్రైవేటు రంగంలో పెద్ద ఎత్తున పరిశ్రమలు వచ్చాయి. అందుకే ఎస్సీ/ఎస్టీ /బి.సి.లకు ప్రైవేటు రంగంలో రిజర్వేషన్లు పెట్టాలని కోరారు. సుప్రీం కోర్టు-హై కోర్టు జడ్జీల నియామకాలలో ఎస్సీ/ ఎస్టీ బి.సి.లకు రిజర్వేషన్లు పెట్టాలని, కేంద్రంలో బి.సి.లకు పోస్ట్ మెట్రిక్స్ స్కాలర్ షిప్ ఫీజు రియంబర్స్మెంట్ స్కీము విధానం సాచురేషన్ పద్ధతిలో ప్రవేశపెట్టాలి. రాష్ట్రాలకు 80 మ్యా - చింగ్ గ్రాంట్ ఇవ్వాలని, కేంద్ర ప్రభుత్వ శాఖలలో, ప్రభుత్వ రంగ సంస్థలలో ఖాళీగా ఉన్న 16 లక్షల ఉద్యోగ ఖాళీలను భర్తీ చేయాలని కోరారు.కేంద్ర స్థాయిలో 2 లక్షల కోట్ల బడ్జెట్ బి.సి సబ్ ప్లాన్ ఏర్పాటు చేయాలని, జనాభా లెక్కల లో బి.సి. కులాల వాది లెక్కలు సేకరించాలని కోరారు.

**కేంద్ర హెూం శాఖ మంత్రి హామీ :** జనాభా లెక్కలు రాగానే కులాల వారి వివరాలు తెలుస్తాయి అప్పుడు రిజర్వేషన్ల సమస్యలను శాశ్వత పరిష్కారం లభిస్తుందని హెూం మంత్రి అన్నారు బిసి లకు న్యాయం చేయడంలో బీజేపీ ముందుంటుందని కులాల వారి లెక్కలు తీయడానికి గత ప్రభుత్వాలు ముందుకు రాలేదని ప్రభుత్వం కులాల వారి లెక్కలు చేయడానికి చరిత్రత్మకమైనదని లెక్కలు రాంగానే నిర్ణయం తీసుకుందామని అన్నారు. బీసీ డిమాండ్ల పై హెూం మంత్రి అమీత్ షా హామీ ఇచ్చారు.

# పార్టీ బలోపేతంపై కీలక సూచనలు

- గాంధీభవన్‌లో టీపీసీసీ కార్యవర్గ సమావేశం
- టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్




తెలంగాణ బ్యూరో ప్రతినిది : టీపీసీసీ కార్యవర్గ సమావేశంలో పార్టీ అభివృద్ధి, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో చేపట్టాల్సిన చర్యలపై టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ కీలక సూచనలు చేశారు. సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలు, పార్టీ చేపట్టాల్సిన వ్యూహాలు, బీసీ రిజర్వేషన్లు, కుల సర్వే వంటి అంశాలపై ఆయన స్పష్టమైన సందేశం ఇచ్చారు.మహేష్ గౌడ్ మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికల దృష్ట్యా సీఎం జిల్లాల పర్యటనలు మరింత వేగం కానున్నాయి.డీసీసీ పదవుల ప్రాధాన్యత పెరిగిందని, జిల్లా కమిటీల ఎంపికలో ఏఐసీసీ నిష్ణాతుల అబ్జర్వర్లు పాల్గొంటారని తెలిపారు. "జిల్లా అధ్యక్షుడి పదవి రాని నేను, ప్రజలు ఇచ్చిన గుర్తింపుతో పీసీసీ అయ్యాను. పార్టీలో కష్టం చేస్తేనే పదవులు వస్తాయి" అని అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి, ఇంచార్జ్ మీనాక్షి అణగారిన వర్గాల కోసం కృషి చేస్తున్నారని గుర్తుచేశారు. రాహుల్ గాంధీ ఆకాంక్ష మేరకు తెలంగాణలో కులసర్వే నిర్వహించడమే, ప్రధాని మోదీ జనగణనలో కులసర్వే చేస్తామని ప్రకటించేలా చేసిందని అన్నారు. బీసీ రిజర్వేషన్ల కోసం ఢిల్లీ వేదికగా నిర్వహించిన ధర్నా కేంద్ర ప్రభుత్వానికి కనువిప్పు కలిగించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. రెండు సంవత్సరాల్లో ఆరు గ్యారెంటీలలో ఎక్కువ భాగం పథకాలు ప్రజలకు చేరుతున్నాయని తెలిపారు. సీఎం, మంత్రుల సమన్వయంతో రాష్ట్రానికి రూ.1.80 లక్షల కోట్ల పెట్టుబడులు వచ్చాయని చెప్పారు. కేసీఆర్ పాలనలో రాష్ట్రం అప్పుల కుప్పగా మారిందని విమర్శించారు.సీఎం నేతృత్వంలో సమన్వయంతో జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో భారీ మెజార్టీ విజయాన్ని నిలిపామని గుర్తుచేశారు. పీసీసీగా ఇచ్చిన బాధ్యతను సమర్థంగా నిర్వర్తిస్తున్నానని స్పష్టం చేశారు. పార్టీ బలపడాలంటే స్థానిక నేతలతో కలిసి పనిచేయాలని, డీసీసీలు పార్టీ నిర్మాణంపై దృష్టి పెట్టాలని సూచించారు. ఓటు చోరీపై చర్యలు కొంత ఆలస్యమైనా, ఇకపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు విస్తృతంగా వివరించాలని సూచించారు. త్వరలోనే మరో విడత ఇందిరమ్మ ఇళ్ల మంజూరు ఉంటుందని తెలిపారు. మహిళల, పేదల కేంద్రంగా ప్రజాపాలన సాగుతుందని అన్నారు. "కేసీఆర్ శకం ముగిసింది పార్టీలో వాటాల పంచాయతీతో కుటుంబంలోనే విభేదాలు తలెత్తాయి" అని విమర్శించారు. సోషల్ మీడియాలో అసత్య ప్రచారాలు చేస్తున్నారని ఆవ్యహారాన్ని ఖండించారు. వారం పది రోజుల్లో కార్పొరేషన్‌తో పాటు పెండింగ్‌లో ఉన్న పదవుల భర్తీ జరుగుతుందని వెల్లడించారు. పార్టీకి అవసరమైన వర్కింగ్ ప్రెసిడెంట్ల నియామకం త్వరలోనే ఉంటుందని తెలిపారు.సమావేశంలో టీపీసీసీ నాయకులు, వర్కింగ్ ప్రెసిడెంట్లు, డీసీసీ ప్రతినిధులు పాల్గొన్నారు.

# తెలంగాణ రైజింగ్ 2047 విజన్ డాక్యుమెంట్ ...

- వార్ రూమ్‌ను సందర్శించి, సూచనలు ఇచ్చిన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క
- ప్రజా భవన్‌లో ఏర్పాటుచేసిన తెలంగాణ రైజింగ్ 2047 విజన్ డాక్యుమెంట్




తెలంగాణ బ్యూరో ప్రతినిధి : ప్రజా భవన్ లో ఏర్పాటుచేసిన తెలంగాణ రైజింగ్ 2047 విజన్ డాక్యుమెంట్ వార్ రూమ్ ను మంగళవారం డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు సందర్శించారు. విజన్ డాక్యుమెంట్ రూపకల్పన తోపాటు ఈనెల 8, 9న భారత్ ఫ్యూచర్ సిటీలో ఏర్పాటు చేస్తున్న గ్లోబల్ సమ్మిట్ విజయవంతానికి ఏర్పాటు చేసిన కమిటీలు, వాటి పనితీరు, ప్రగతి తదితర అంశాలను డిప్యూటీ సీఎం కూలంకుషంగా చర్చించారు. గ్లోబల్ సమ్మిట్ విజయవంతానికి ఏర్పాటుచేసిన ఇన్విటేషన్, హాస్పిటాలిటీ, వేదిక, లాజిస్టిక్స్, ట్రాన్స్ పోర్ట్, ప్రోగ్రాం, కల్చరల్ ఈవెంట్స్, కమ్యూనికేషన్, డిజిటల్ మీడియా కమ్యూనికేషన్ కమిటీల అధ్యక్షులు, టీం సభ్యులతో ప్రత్యేకంగా భేటీ అయి డిప్యూటీ సీఎం సమీక్షించారు. అధికారులతో సమీక్ష నిర్వహించిన అనంతరం ప్రతి విభాగంలో పనిచేస్తున్న బృంద సభ్యుల తో డిప్యూటీ సీఎం ప్రత్యేకంగా వారి వద్దకు వెళ్లి మాట్లాడి పనులు జరుగుతున్న తీరును, వసతి సౌకర్యాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పనుల్లో వేగం పెంచడంతోపాటు నాణ్యత, స్పష్టత ఉండేలా జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క గత కొద్దిరోజులుగా వార్ రూమ్ లో విజన్ డాక్యుమెంట్ రూపకల్పన పై సమావేశాలు నిర్వహిస్తున్నారు. కాగా సోమవారం సాయంత్రం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వార్ రూమ్ ను సందర్శించారు. రేపటి నుంచి మంత్రులు సైతం వార్ రూమ్ ను సందర్శించి జరుగుతున్న పనులను పర్యవేక్షించనున్నారు. డిప్యూటీ సీఎం సమీక్ష సమావేశంలో సీనియర్ అధికారులు సవ్యసాచి ఘోష్, సంజయ్ కుమార్, సందీప్ కుమార్ సుల్తానియా, అజిత్ రెడ్డి, ప్రభుత్వ మీడియా సలహాదారు శ్రీరామ్ కర్రీ తదితరులు పాల్గొన్నారు.

# డాక్యుమెంట్ -2047లో మహిళా సాధికారత, ఆర్థిక అభివృద్ధికి పెద్ద పీట

- 95 శాతం మంది మహిళలకు ఉపాధి కల్పనే లక్షంగా విజన్ డాక్యుమెంట్ -2047
- మహిళల ఉపాధి, ఉద్యోగ అవకాశాలను విస్తృతంగా పెంచేందుకు సమగ్రమైన వ్యూహం
- డాక్యుమెంట్ రూపకల్పనలో అధికారులకు పలు కీలక సూచనలు చేసిన మంత్రి సీతక్క



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : తెలంగాణ విజన్ డాక్యుమెంట్-2047 రూపకల్పనలో భాగంగా మహిళల సాధికారత, ఆర్థిక అభివృద్ధి, సంరక్షణ పోషకాహారం అంశాలపై చేపట్టాల్సిన కీలక చర్యలపై మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి డా. దనసరి అనసూయ సీతక్క మంగళవారం ఉదయం ప్రజాభవన్‌లో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో మహిళా శిశు సంక్షేమ శాఖ కార్యదర్శి అనిత రామచంద్రన్, డైరెక్టర్ శృతి ఓజ, సెర్ప్ సీఈఓ దివ్య దేవరాజన్ పాల్గొన్నారు.సమావేశంలో మహిళల సంక్షేమం, ఆర్థిక అభివృద్ధి, ఉపాధి అవకాశాల విస్తరణకు సంబంధించి విభిన్న అంశాలపై మంత్రి సీతక్క పలు కీలక సూచనలు చేశారు.ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ.. తెలంగాణ మహిళా శ్రామిక శక్తి భాగస్వామ్య రేటు 52.7 శాతంగా ఉందని..దాన్ని 2047 నాటికి 95 శాతానికి చేరేలా విజన్ డాక్యుమెంట్ రూపకల్పన చేయాలని సూచించారు. మహిళల ఉపాధి-ఉద్యోగ అవకాశాలను విస్తృతంగా పెంచేందుకు సమగ్రమైన వ్యూహం ఉండాలని ఆమె స్పష్టం చేశారు. మహిళల సంరక్షణ, పోషకాహారం ప్రధాన లక్ష్యాలుగా ఉండాలని మంత్రి పేర్కొన్నారు. కోటి మంది మహిళలకు కోటీశ్వరులను చేసే లక్ష్యంతో విభిన్న వ్యాపారాల్లో మహిళలను ప్రోత్సహించేలా విజన్ 2047 డాక్యుమెంట్ ఉండేలా చూడాలన్నారు. ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు మహిళా సంఘాల ద్వారా యూనిఫాంలు కుట్టించడాన్ని ప్రభుత్వం విజయవంతంగా అమలు చేస్తోందని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా ప్రతి ఏడాది మహిళా సంఘాలకు రూ. 30 కోట్లు పైగా ఆదాయం లభిస్తోందని చెప్పారు.ప్రైవేట్ రంగంలో కూడా మహిళా సంఘాల నైపుణ్యాన్ని వినియోగిస్తూ, ముఖ్యంగా ప్రైవేట్ స్కూళ్లు, హాస్టళ్లలో విద్యార్థుల యూనిఫామ్ తయారీ పనులు మహిళా సంఘాలకే అప్పగించేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను మంత్రి ఆదేశించారు.అలాగే 2047 విజన్ ప్రకారం అన్ని మహిళలకు యూనివర్సల్ చైల్డ్ కేర్, యూనివర్సల్ ఫైనాన్షియల్ ఇంక్లూజన్ అందించే విధంగా ప్రణాళికలు రూపొందించాలని ఆమె పేర్కొన్నారు. అయితే విజన్ 2047లో మహిళా సాధికారతకు సంబంధించిన కీలక అంశాలు... ప్రజా ప్రభుత్వం అమలు చేయనున్న ప్రధాన చర్యలు కింది విధంగా ఉన్నాయి.

విజన్ 2047 – మహిళతోనే తెలంగాణ ప్రగతి

తెలంగాణ ప్రభుత్వం 2047 నాటికి రాష్ట్ర అభివృద్ధిలో మహిళల పాత్రను మరింత బలోపేతం చేయాలని లక్ష్యంగా పెట్టుకుంది. అందుకోసం 'కోటి మంది మహిళలను కోటీశ్వర్లు' చేసే కార్యక్రమాన్ని కీలకంగా తీసుకుని, ప్రతి మహిళకు ఆర్థిక భద్రత, డిజిటల్ జ్ఞానం, వ్యాపార అవకాశాలు, గ్లోబల్ మార్కెట్ చేరుకోవడానికి సహాయం చేసే చర్యలు ప్రారంభించింది.

### తెలంగాణ రాజ్‌భవన్

# 'లోక్‌భవన్'గా మార్పు

సైన్‌బోర్డులు, అధికారిక వెబ్‌సైట్లు, లెటర్‌హెడ్‌లలో తక్షణమే అమలు




తెలంగాణ బ్యూరో ప్రతినిధి : కేంద్ర ప్రభుత్వం దేశంలోని అన్ని రాష్ట్రాల, కేంద్ర పాలిత ప్రాంతాల్లోని గవర్నర్ల అధికారిక నివాసాల పేర్లను ఇటీవల మార్చిన సంగతి తెలిసిందే. ఇదివరకు గవర్నర్ల అధికారిక నివాసాల పేర్లు 'రాజ్ భవన్' గా ఉండగా.. వాటిని 'లోక్ భవన్' గా మార్చింది. ఈక్రమంలో తెలంగాణ రాజ్‌భవన్ పేరు మారుస్తూ రాష్ట్ర ప్రభుత్వం మంగళవారం నాడు నోటిఫికేషన్ జారీ చేసింది. తెలంగాణ గవర్నర్ అధికారిక నివాసం 'రాజ్‌భవన్, ' ఇకపై 'లోక్‌భవన్, తెలంగాణ' అని పిలవనున్నారు. వికసిత్ భారత్ వైపు ముందుకు సాగుతున్న సమయంలో.. మనదేశ ప్రజాస్వామ్య విలువల బలాన్ని, చైతన్యాన్ని పునరుద్ధాటించడానికి ఈ నిర్ణయం తీసుకున్నారు. సైన్‌బోర్డులు, అధికారిక వెబ్‌సైట్లు, లెటర్‌హెడ్‌లలో తక్షణమే ఈ మార్పు అమల్లోకి వస్తున్నట్టు రాష్ట్ర ప్రిన్సిపల్ సెక్రెటరీ పేరుతో ఉత్తర్వులు జారీ అయ్యాయి. అయితే గవర్నర్ నివాసం ముందున్న బోర్డులో కూడా మార్పు చేయాల్సి ఉంది.

# పవన్ కల్యాణ్‌కి మంత్రి కోమటిరెడ్డి వార్నింగ్

క్షమాపణలు చెప్పకపోతే తెలంగాణలో సినిమాలు ఆడవు.!



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి జనసేన అధినేత పవన్ కల్యాణ్ 'నర దిష్టి' వ్యాఖ్యలపై తెలంగాణలో రాజకీయ దుమారం చెలరేగుతోంది. ఈ వ్యాఖ్యలపై తెలంగాణ ప్రతిపక్ష నేతలతో పాటు కాంగ్రెస్ మంత్రులు మూకుమ్మడిగా దాడికి దిగారు. తాజాగా తెలంగాణ సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి కూడా పవన్ కళ్యాణ్‌కి వార్నింగ్ ఇచ్చాడు. 'నర దిష్టి' అంశంలో పవన్ కల్యాణ్ అవగాహన లేకుండా మాట్లాడుతున్నారని తెలంగాణ ప్రజలను అవమానిస్తే ఊరుకోమని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి తీవ్రంగా స్పందించారు. పవన్ కల్యాణ్ తెలంగాణ ప్రజలను అవమానించే విధంగా చేసిన 'నర దిష్టి' వ్యాఖ్యలకు వెంటనే క్షమాపణలు చెప్పాలి. ఆయన వెంటనే క్షమాపణలు చెప్తే, తెలంగాణలో ఆయన సినిమాలు కనీసం ఒకటి రెండు రోజులైన ఆడే అవకాశం ఉంటుంది. లేదంటే, సినిమాటోగ్రఫీ మంత్రిగా చెబుతున్నాను, తెలంగాణలో ఆయన సినిమాలు ఆడనివ్వం అంటూ కోమటిరెడ్డి వార్నింగ్ ఇచ్చాడు. కాగా ఇందుకు సంబంధించిన వీడియో ప్రస్తుతం వైరల్‌గా మారింది.

అసలు ఏం జరిగిందంటే.. ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి, జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ఇటీవల గోదావరి జిల్లాల పర్యటనలో మాట్లాడుతూ.. గోదావరి జిల్లాల పచ్చదనం వల్లే రాష్ట్రం విడిపోయింది అని, తెలంగాణ నాయకుల దిష్టి తాకడం వల్లే గోదావరి జిల్లాల్లో కొబ్బరి చెట్లు ఎండిపోతున్నాయి అని వ్యాఖ్యలు చేశాడు. అయితే ఈ వ్యాఖ్యలపై తీవ్ర స్థాయిలో విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఇప్పటికే దీనిపై మాజీ మంత్రి జగదీష్ రెడ్డి కౌంటర్ ఇవ్వగా తాజాగా కాంగ్రెస్ నేతలు స్పందిస్తున్నారు.

# పవన్ కళ్యాణ్ తెలంగాణపై చేసిన వ్యాఖ్యలు బాధ్యతారహితం

- వెంటనే క్షమాపణలు చెప్పాలని డిమాండ్
- మంత్రి పొన్నం ప్రభాకర్



తెలంగాణ బ్యూరో ప్రతినిధిఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ తెలంగాణపై చేసిన వ్యాఖ్యలు రెండు రాష్ట్రాల మధ్య అనవసర ఉద్రిక్తతలను రేకెత్తించేలా ఉన్నాయని రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తీవ్రంగా విమర్శించారు. తెలంగాణ ప్రజలను అవమానించే రీతిలో చేసిన వ్యాఖ్యలపై వెంటనే క్షమాపణలు చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రెండు రాష్ట్రాలు అన్నదమ్ముల్లా ఉండాలని ప్రజలు కోరుకుంటున్నారని గుర్తుచేశారు.'తెలంగాణ తుఫాన్‌లో మునిగిపోయిన సమయంలో కూడా మేము ప్రకృతి వైపరీత్యం అని మాత్రమే భావించాం. ఆంధ్రప్రదేశ్‌ను ఎక్కడా తప్పుపట్టలేదు" అన్నారు. కాని కోనసీమలో కొబ్బరి చెట్లు ఎండిపోవడాన్ని "తెలంగాణ దిష్టి తగిలింది" అని చెప్పడం ఉప ముఖ్యమంత్రి స్థాయికి తగదని పన్నం ప్రభాకర్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. 'ఇలాంటి మాటలు మాట్లాడే పవన్ కళ్యాణ్ గారు వివేకవంతుడా అవివేకవంతుడా?" అని ప్రశ్నించారు. మిత్రపక్షం బాధ్యత వహిస్తున్న తెలంగాణ బీజేపీ నాయకత్వం పవన్ కళ్యాణ్ వ్యాఖ్యలపై స్పందించాలని డిమాండ్ చేశారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి కూడా ఈ విషయంలో స్పందించాల్సిన అవసరం ఉందన్నారు. "బీజేపీతో పొత్తు ఉంది కాబట్టి రెండు రాష్ట్రాల మధ్య వైషమ్యాలు రేకెత్తించేలా మాటలు మాట్లాడడం దురదృష్టకరం" అని వ్యాఖ్యానించారు. "ఆంధ్రప్రదేశ్‌లో తుఫాను వచ్చినప్పుడు మా హుస్నాబాద్ మునిగింది. మేము ఎక్కడా ఆంధ్ర ప్రజలను తప్పుపట్టలేదు. అది ప్రకృతి వైపరీత్యం అని భావించాం" అని ఉదాహరించారు. ఒకరితో ఒకరు సహకరించుకోవాల్సిన ఉందన్నారు

# రాష్ట్రంలో మరో నాలుగు ఎయిర్ పోర్టులు, ఒక డ్రై పోర్టు ఏర్పాటు

● ఆ దిశగా ముందుకు వెళ్తున్నామన్న సీఎం రేవంత్ రెడ్డి ● ఇంటింటికీ ఇందిరమ్మ చీరలు పంపిణీ చేపడుతాం

● దేశం కోసం సర్వం త్యాగం చేసిన ఘనత గాంధీ కుటుంబానిదే ● టీపీసీసీ కార్యవర్గ సమావేశంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి






తెలంగాణ బ్యూరో ప్రతినిధి : తెలంగాణలో మరో నాలుగు విమానాశ్రయాలు, ఒక డ్రై పోర్టు ఏర్పాటు చేసుకోబోతున్నామని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. కేంద్రంతో కొట్లాడి హైదరాబాద్ బెంగుళూరు గ్రీన్ ఫీల్డ్ హైవేతో పాటు బుల్లెట్ ట్రైన్ మంజూరు చేయించుకున్నామని, ఇందుకోసం కేంద్రంతో సంప్రదింపులు జరుపుతామన్నారు. రాష్ట్రంలో పనులు చేయడమే కాదు రాజకీయాల్లో చేసింది చెప్పుకోవాలని సీఎం రేవంత్ రెడ్డి ఈ మేరకు కాంగ్రెస్ ప్రముఖులు, కార్యకర్తలకు పిలుపు నిచ్చారు. మనం చేస్తున్న పనులు, అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించండన్నారు. దేశం కోసం సర్వం త్యాగం చేసిన ఘనత గాంధీ కుటుంబానిదేనని ఆ విధంగా ప్రాణాలు కూడా గాంధీ కుటుంబం
అర్పించిందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. సొంత ఆస్తులతో నేషనల్ హెరాల్డ్ పత్రిక ప్రారంభించి దేశ స్వాతంత్ర్యంలో గాంధీ కుటుంబం కీలకపాత్ర పోషించిందన్నారు. మంగళవారం టీపీసీసీ కార్యవర్గ సమావేశంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ నేషనల్ హెరాల్డ్ ఉద్యోగుల కుటుంబాలను ఆదుకునేందుకు ఆర్థికంగా నిలబడేందుకు సోనియా గాంధీ, రాహుల్ గాంధీ కృషి చేశారన్నారు. తిరిగి పత్రికను పునరుద్ధరించడానికి బోర్డ్ ఆఫ్ డైరెక్టర్లు అవసరమైందన్నారు. అందుకే మల్లికార్జున ఖర్గే లాంటి కాంగ్రెస్ ముఖ్య నాయకులను బోర్డు డైరెక్టర్లుగా నియమించి పత్రికను పునరుద్ధరించిందన్నారు. ఇందులో ఏ ఒక్క రూపాయి ప్రభుత్వానికి సంబంధం లేదన్నారు. నెహ్రూ వారసత్వంగా వచ్చిన ఆస్తులతో పత్రికను నడిపారని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. దీన్ని మనీ ల్యాండరింగ్ కేసు పెట్టి సోనియా గాంధీ, రాహుల్ గాంధీ లను వేధిస్తున్నారని , ఓట్ చోరీ కార్యక్రమాన్ని రాహుల్ గాంధీ దేశవ్యాప్తంగా తీసుకెళ్లారని తెలిపారు. ఆవిషయాన్ని దృష్టి మరల్చేందుకు మళ్లీ కేసుల పేరుతో హడావుడి చేస్తున్నారన్నారు. సోనియా గాంధీ, రాహుల్ గాంధీ పై పెట్టిన అక్రమ కేసులను తీవ్రంగా ఖండిస్తూ తీర్మానం చేస్తున్నామన్నారు. సోనియా గాంధీ, రాహుల్ గాంధీకి అండగా నిలబడతామని, అవసరమైతే ఎందాకైనా పోరాడతామని సందేశాన్ని ప్రధాని నరేంద్ర మోదీకి ఇవ్వదలచుకున్నామన్నారు. రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వంలో ప్రజలకు అనేక సంక్షేమ పథకాలు అందిస్తున్నామని, మనం చేపట్టిన సంక్షేమ కార్యక్రమాలను ఇంటింటికీ తీసుకెళ్లాలన్నారు.

ఇంటింటికీ ఇందిరమ్మ చీరలు పంపిణీ

ఇందిరమ్మ చీరల పంపిణీతో మహిళలు సంతోషం వ్యక్తం చేస్తున్నారని , కోటి మందికి కోటి చీరలను ఆడబిడ్డలకు సారెగా అందిస్తున్నామన్నారు. ప్రతీ ఆడబిడ్డకు చీర చేరేలా చూడాల్సిన బాధ్యత పిసిసీ జిల్లా అధ్యక్షులదే నన్నారు. గ్రామలవారీగా సమన్వయం చేసుకుంటూ పంపిణీ పూర్తి చేయాలని, డిసెంబర్ లోగా గ్రామీణ ప్రాంతాల్లో 65 లక్షల చీరల పంపిణీ పూర్తయ్యేలా చూడాలన్నారు. మార్చి నెలలో పట్టణ ప్రాంతాల్లో మహిళలకు 35 లక్షల చీరలను పంపిణీ చేయాలని తెలిపారు. ప్రజా ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమం, పరిపాలనపై గ్రామ గ్రామాన చర్చ పెట్టండన్నారు. సంక్షోభంలో మనకు రాష్ట్రాన్ని అప్పగిస్తే సంక్షోభం నుంచి సంక్షేమం వైపు రాష్ట్రాన్ని ముందుకు నడిపిస్తున్నామన్నారు. 2034 నాటికి రాష్ట్రాన్ని 1 ట్రిలియన్ డాలర్ల ఎకానమీగా, 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల ఎకానమీగా తీర్చి దిద్దాలని లక్ష్యంగా పెట్టుకున్నామని, ఈ నెల 7 న ఉస్మానియా యూనివర్సిటీలో ఆర్ట్స్ కాలేజీ ముందు సభ పెట్టి యూనివర్సిటీ అభివృద్ధికి నిధులు మంజూరు చేస్తామన్నారు. ఉస్మానియా యూనివర్సిటీని అంతర్జాతీయ ప్రమాణాలతో అత్యుత్తమ యూనివర్సిటీగా తీర్చి దిద్దుతామన్నారు. 8,9 న తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ నిర్వహించుకుంటున్నామని, తెలంగాణ రైజింగ్ 2047 విజన్ డాక్యుమెంట్ ఆవిష్కరించుకోనున్నట్లు తెలిపారు. కోర్ అర్బన్ లో సమస్యలను దృష్టిలో పెట్టుకుని కోర్ చేయాలని నిర్ణయించుకున్నామన్నారు. కోర్ అర్బన్ రీజియన్ లోపల ఉన్న కాలుష్య కారక పరిశ్రమలను ఔటర్ బయటకు తరలిస్తామని, రీజనల్ రింగ్ లోపల ఉన్న పెరీ అర్బన్ రీజియన్ ఎకానమీ ప్రాంతంలో పరిశ్రమలకు ఏర్పాటు చేసుకోబోతున్నామని తెలిపారు. రీజనల్ రింగ్ రోడ్ బయట రూరల్ అగ్రికల్చరల్ రీజియన్ ఎకానమీ ప్రాంతంలో వ్యవసాయ ఉత్పత్తులను అభివృద్ధి చేసుకోబోతున్నామని తెలిపారు.

రాహుల్ గాంధీని ప్రధాని చేద్దాం

మాజీ ప్రధాని రాహుల్ గాంధీని తిరిగి ప్రధానిగా చేయాల్సిన బాధ్యత మనందరిపై ఉందని కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలకు సీఎం రేవంత్ రెడ్డి పిలుపు నిచ్చారు. కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు అనేది గొప్ప బాధ్యత అని, నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే ఊరుకునేది లేదని హెచ్చరించారు. రాజకీయాల్లో కాళ్లలో కట్టెలు పెట్టడం సహజం.. అది పెద్ద సమస్యగా భావించొద్దన్నారు. అందరినీ సమన్వయం చేసుకుంటూ ముందుకు వెళ్దామని సీఎం రేవంత్ రెడ్డి పిలుపు నిచ్చారు.

## రైసింగ్ గ్లోబల్ సమ్మిట్‌కు బాధ్యతలు

● అన్ని రాష్ట్రాల సీఎంలను ఆహ్వానించాలని మంత్రులకు సీఎం ఆదేశం ● రాష్ట్రాల వారీగా బాధ్యతల అప్పగింత



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : డిసెంబర్ 8, 9 తేదీల్లో హైదరాబాద్ లో నిర్వహించే తెలంగాణ రైసింగ్ గ్లోబల్ సమ్మిట్ కు అన్ని రాష్ట్రాల సీఎం లను ప్రత్యేకంగా ఆహ్వానించాలని ముఖ్య మంత్రి ఎ. రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. స్వయంగా మన రాష్ట్ర మంత్రులు వెళ్లి వారిని ప్రత్యేకంగా కలిసి ఈ సదస్సుకు ఆహ్వానించాలన్నారు. ఎవరెవరు ఏ ఏ రాష్ట్రాలకు వెళ్లాలో సీఎం రేవంత్ రెడ్డి ఈ సందర్భంగా తన నిర్ణయం వెల్లడించారు. రేపు 4 వ తేదీన మంత్రులు ఆయా రాష్ట్రాలకు వెళ్లి గ్లోబల్ సమ్మిట్ ఆహ్వాన లేఖలు అందిస్తారన్నారు. ఈ సందర్భంగా మంత్రుల వివరాలను వెల్లడిస్తూ ఒడిస్సా కు వాకిటి శ్రీహరి , జమ్మూ కాశ్మీర్ గుజరాత్ ఉత్తమ్ కుమార్ రెడ్డి , పంజాబ్ హర్యానా దామోదర్ రాజనర్సింహ , ఆంధ్రప్రదేశ్ కోమటిరెడ్డి వెంకటరెడ్డి, కర్ణాటక తమిళనాడు దుద్దిళ్ల శ్రీధర్ బాబు , ఉత్తర ప్రదేశ్ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి , రాజస్థాన్ పొన్నం ప్రభాకర్ , చత్తీస్ గడ్ కొండ సురేఖ , వెస్ట్ బెంగాల్ సీతక్క , మధ్యప్రదేశ్ తుమ్మల నాగేశ్వరరావు , అస్సాం జూపల్లి కృష్ణా రావు, బీహార్ వివేక్ వెంకటస్వామి , హిమాచల్ ప్రదేశ్ అడ్లూరు లక్ష్మణ్ కుమార్, మొహమ్మద్ అజారుద్దీన్ మహారాష్ట్ర కు వెళ్లాలని, ఢిల్లీ సీఎం, కేంద్ర మంత్రులు, గవర్నర్లకు మన రాష్ట్ర ఎంపీ లు ఆహ్వానం అందిస్తారని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. కాగా ఈ సందర్భంగా తెలంగాణ రైసింగ్ గ్లోబల్ సమ్మిట్ ను మన రాష్ట్రంలో నిర్వహిస్తున్నందుకు ఫిషరీస్ కమిషన్ ఛైర్మన్ మెట్టు సాయి కుమార్ ప్రభృతులు సీఎం రేవంత్ రెడ్డిని కలిసి అభినందనలు తెలిపారు.

## మహేశ్వరంలో రూ.8వేల కోట్లతో డ్రోన్లకు ప్రత్యేక డిఫెన్స్ ఫెసిలిటీ

● పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు ● ఈ ఫెసిలిటీతో భారీ స్థాయిలో ఉద్యోగాలకు అవకాశాలు రానున్నాయి

● గ్లోబల్ సమ్మిట్ ద్వారా మరిన్ని పెట్టుబడులకు ఛాన్స్



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : దేశంలోనే మొట్టమొదటిసారిగా తెలంగాణలో డ్రోన్లకు ప్రత్యేక డిఫెన్స్ ఫెసిలిటినీ జేఎస్‌డబ్ల్యూ కంపెనీ ఏర్పాటు చేయడం రాష్ట్రానికి గర్వకారణమని ఐటీ, పరిశ్రమలశాఖ మంత్రి శ్రీధర్‌బాబు అన్నారు. రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండల కేంద్రంలో జెఎస్‌డబ్ల్యూ డ్రోన్ కంపెనీ ఏర్పాటుకు పార్థ జిందాల్ భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన శ్రీధర్‌బాబు మాట్లాడుతూ..రూ.8వేల కోట్ల అంచనా వ్యయంతో దావోస్ వరల్డ్ ఎకనామిక్ ఫోరంలో కుదిరిన ఒప్పందం ప్రకారం ఈ ప్రాజెక్టు చేపట్టినట్లు వెల్లడించారు. ఈ ఫెసిలిటీతో మహేశ్వరంలో భారీ స్థాయిలో ఉద్యోగ అవకాశాలు రానున్నాయని తెలిపారు. అనేక రాష్ట్రాలు ఆహ్వానించినప్పటికీ జేఎస్‌డబ్ల్యూ సంస్థ తెలంగాణను ఎంచుకోవడం రాష్ట్ర పారిశ్రామిక విధానం బలాన్ని చాటుతుందని తెలిపారు. ఈ నెల 8, 9 తేదీల్లో జరగబోయే గ్లోబల్ సమ్మిట్ ద్వారా మరిన్ని పెట్టుబడులు రాబోతున్నాయని, రాష్ట్ర అభివృద్ధిని మరింత వేగవంతం చేసేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని మంత్రి వివరించారు.

ఫ్యూచర్ సిటీ లో "తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ ఏర్పాట్లను పరిశీలించిన మంత్రి శ్రీధర్ బాబు

ఫ్యూచర్ సిటీ లో "తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ ఏర్పాట్లను మంత్రి శ్రీధర్ బాబు సమీక్షించారు. గ్లోబల్ సమ్మిట్ వేదిక వద్ద సీఎస్, ఇతర విభాగాల ఉన్నతాధికారులతో ఈ సందర్భంగా శ్రీధర్ బాబు ప్రత్యేక సమీక్ష సమావేశం నిర్వహించి అధికారులకు దిశా నిర్దేశం చేశారు. సమ్మిట్ ప్రాంగణంలో ఏర్పాట్లను స్వయంగా పరిశీలించి అధికారులకు సలహాలు, సూచనలు చేసిన మంత్రి శ్రీధర్ బాబు . అయిదో తేదీ లోపు పనులన్నీ పూర్తి చేసి ఆరో తేదీన డ్రై రన్ కండక్ట్ చేయాలని అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. ప్రపంచం దృష్టిని ఆకర్షించేలా... తెలంగాణ బ్రాండ్ మరింత విశ్వవ్యాప్తం అయ్యేలా ఏర్పాట్లు చేయాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఏ ఒక్క చిన్న పొరపాటు జరగకుండా అన్ని విభాగాల అధికారులు సమన్వయంతో పని చేయాలని ఆదేశాలు ఇచ్చారు. విభాగాల వారీగా అప్పగించిన బాధ్యతలు, వాటి పురోగతిపై సమీక్ష చేశారు. ఇతర దేశాలు, రాష్ట్రాల నుంచి వచ్చే డెలిగేట్స్ మన అతిథులు, వారికి ఎలాంటి ఇబ్బంది రాకుండా చూసుకోవాలని ఆదేశాలు జారీ చేశారు. పార్కింగ్, లాజిస్టిక్స్, హాస్పిటాలిటీ, శానిటేషన్ పై ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులకు సూచించారు.

## జూబ్లిహిల్స్ ఎన్నికల్లో బీజేపీ చెప్పిందే నిజమవుతోంది

● సీఎం వ్యాఖ్యలే నిదర్శనం ● తలెత్తుకుని తిరగలేని పరిస్థితి సృష్టిస్తున్నారు ● విడిపోయి అవమానాన్ని దిగమింగుకుంటారా? ఏకమై సత్తా చాటుతారా?

● హిందూ సమాజం ఆలోచించాలి ● సీఎం వ్యాఖ్యలను ఖండించిన కేంద్ర మంత్రి బండి సంజయ్



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హిందువులను, హిందూ దేవుళ్లను కించపరుస్తూ చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నా. కాంగ్రెస్ ముమ్మాటికీ మజ్లిస్ పార్టీకి కొమ్ముకాసే పార్టీ. ముస్లిం అంటేనే కాంగ్రెస్, కాంగ్రెస్ అంటేనే ముస్లిం పార్టీ అని రేవంత్ రెడ్డి చెప్పడమే ఇందుకు నిదర్శనం. కాంగ్రెస్ నరనరాల్లో హిందూ ద్వేషం నింపుకుంది. బీఆర్ఎస్ సైతం గతంలో పలుమార్లు హిందూ దేవుళ్లను, హిందూ సంస్కృతిని కించపర్చింది. ఆనాడు సీఎంగా ఉంటూ కేసీఆర్ హిందుగాళ్లు...బొందుగాళ్లు అంటూ హిందువులను అవ హేళన చేశారు. ఈ విషయాన్ని ముందే పసిగట్టి మొన్నటి జూబ్లిహిల్స్ ఉప ఎన్నికల్లో పొరపాటున కాంగ్రెస్ లేదా బీఆర్ఎస్ గెలిస్తే హిందువులు తలెత్తుకుని బయట తిరగలేని ప్రమాదం ఏర్పడుతుందని హెచ్చరించాం. సీఎం వ్యాఖ్యలను చూశాక ఇదే నిజమని తేలిపోయింది. హిందువులపట్ల, హిందూ దేవుళ్ల పట్ల కాంగ్రెస్ పార్టీకి ఉన్న ద్వేషం బట్టబయలైంది. హిందూ సమాజం ఇకనైనా ఆలోచించుకోవాలి. ఓట్ల కోసం చీలిపోయి విడివిడిగా ఉంటూ అవహేళనను, అవమానాన్ని దిగమింగుకుంటూ ఉంటారో....లేక ఏకమై హిందువుల సత్తాను చాటుతారో తేల్చుకోవాలి. బీజేపీ ఏనాడూ ఇతర మతాలను కించపర్చలేదు. కించపర్చే ఉద్దేశమూ బీజేపీకి లేదు. అన్ని మతాలను గౌరవించే పార్టీ భారతీయ జనతా పార్టీ. ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఆధ్వర్యంలో "సబ్ కా సాథ్, సబ్ కా వికాస్, సబ్ కా విశ్వాస్" దిశగా పనిచేస్తోంది. ప్రజలు వాస్తవాలు గమనించాలని కోరారు.

## తిరుమలలో ఘనంగా చక్రతీర్థ ముక్కోటి



తిరుమల, 2025 డిసెంబర్ 02: తిరుమలలో చక్రతీర్థ ముక్కోటి మంగళవారం ఘనంగా జరిగింది. ప్రతి ఏడాదీ కార్తీక మాసంలో చక్రతీర్థ ముక్కోటి నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది. శ్రీవారి ఆలయ అర్చకులు, పరిచారకులు, భక్తులు ఉదయం మంగళవాయిద్యాల నడుమ ఆలయం నుండి ఊరేగింపుగా చక్రతీర్థానికి చేరుకున్నారు. అక్కడ శ్రీ చక్రత్తాళ్వారుకు, నరసింహస్వామివారికి, ఆంజనేయస్వామివారికి అభిషేకం, పుష్పాలంకారం చేపట్టి హారతి ఇచ్చారు. హారతి అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. స్కంద పురాణం ప్రకారం పద్మనాభ మహర్షి అనే యోగి చక్రతీర్థంలో 12 సంవత్సరాలు తపస్సు చేశాడు. అందుకు సంతసించి శంఖు, చక్ర, గధా భూషితుడైన శ్రీ మహావిష్ణువు ఆతనికి ప్రత్యక్షమై కల్పాంతం వరకు తనకు పూజలు చేయాలని చెప్పి అంతర్ధానమయ్యాడు. పద్మనాభ మహర్షి స్వామి ఆజ్ఞానుసారం చక్రతీర్థంలో తపస్సు చేశాడు. అయితే ఒకనాడు ఓ రాక్షసుడు అతనిని భక్షించడానికి రాగా మహర్షి తిరిగి స్వామివారిని ప్రార్థించాడు. అప్పుడు స్వామి తన చక్రాయుధాన్ని పంపించి ఆ రాక్షసుని సంహరించాడు. అటు తరువాత ఆ మహర్షి శ్రీ సుదర్శన చక్రాన్ని ఆ ప్రాంతంలోనే ఉండి భక్తులకు రక్షణ కల్పించాల్సిందిగా స్వామివారిని కోరాడు. భక్తవల్లభుడైన స్వామివారు తన సుదర్శన చక్రాన్ని ఆ ప్రాంతంలోనే ఉండేలా ఆజ్ఞాపించడంతో ఈ తీర్థం చక్రతీర్థంగా ప్రసిద్ధిగాంచింది.వరాహ పురాణ నేపథ్యంలో తిరుమలలోని శేషగిరులలో వెలసివున్న 66 కోట్ల తీర్థాలలో అత్యంత ముఖ్యమైనవిగా చెప్పబడే సప్త తీర్థాలలో చక్రతీర్థం ప్రముఖ తీర్థంగా భాసిల్లుతోంది.ఈ కార్యక్రమంలో ఆలయ అధికారులు, అర్చకులు, భక్తులు పాల్గొన్నారు.

## శ్రీవారి సేవ 'ట్రెయిన్ ద ట్రైనీస్' శిక్షణా కార్యక్రమం ప్రారంభం

● శ్రీవారి సేవకులు హిందూ ధర్మానికి బ్రాండ్ అంబాసిడర్లు

● టీటీడీ అదనపు ఈవో సి.హెచ్.వెంకయ్య చౌదరి



తిరుమల, 02 డిసెంబర్ 2025: రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు శ్రీవారి సేవను మరింత బలోపేతం చేయడంలో భాగంగా వారిలోని నైపుణ్యాలను అభివృద్ధి చేయడమే 'ట్రెయిన్ ద ట్రైనీస్' శిక్షణా కార్యక్రమం వెనుక ఉన్న ప్రధాన ఉద్దేశమని టీటీడీ అదనపు ఈవో సి.హెచ్. వెంకయ్య చౌదరి అన్నారు.మంగళవారం తిరుమలలోని సేవా సదన్-2లో గ్రూప్ సూపర్వైజర్ల (మాస్టర్ ట్రైనర్లు)లకు నిర్వహించిన తొలి బ్యాచ్ 'ట్రెయిన్ ద ట్రైనీస్' శిక్షణా కార్యక్రమానికి ఆయన విచ్చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీవారి సేవకులు హిందూ ధర్మానికి బ్రాండ్ అంబాసిడర్లు అని చెప్పారు. దేశవిదేశాల నుండి తిరుమలకు విచ్చేస్తున్న భక్తులకు సేవ చేయడంలో శ్రీవారి సేవకుల పాత్ర అత్యంత కీలకమైనది తెలిపారు.ఈ శిక్షణా కార్యక్రమం ద్వారా తమ తమ ప్రాంతాల్లోని శ్రీవారి సేవకులకు గ్రూప్ సూపర్వైజర్లు శిక్షణ ఇచ్చేందుకు ఆంధ్ర ప్రదేశ్ ప్లానింగ్ డిపార్ట్మెంట్, ఐఐఎంఅహ్మదాబాద్ నిపుణులు శిక్షణ మాడ్యూల్‌లను రూపొందించినట్లు చెప్పారు.ఈ శిక్షణలో వ్యక్తిత్వ వికాసం, నైపుణ్యాల పెంపు, కమ్యూనికేషన్, భక్తులతో నడవడిక, నాయకత్వ లక్షణాలు, టీటీడీ చరిత్ర, శ్రీవారి సేవ ప్రాముఖ్యత, పురాణాల పరిజ్ఞానం తదితర అంశాలు ఉంటాయన్నారు. దీనికోసం ఆయా అంశాల్లో నిష్ణాతుల ద్వారా శిక్షణ ఇచ్చేందుకు ఏర్పాట్లు చేశామని చెప్పారు.ఈ శిక్షణ పొందిన గ్రూప్ సూపర్వైజర్లు తమ ప్రాంతాల్లో శ్రీవారి సేవకు నమోదు చేసుకున్న శ్రీవారి సేవకులకు సేవకు రాకమునుపే శిక్షణ అందించి వారిని భక్తులకు ఉన్నతమైన సేవలు అందించే విధంగా తీర్చిదిద్దడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యమని ఆయన తెలిపారు.ఈ శిక్షణ తరగతుల సారాన్ని గ్రహించి, ఇతర సేవకులను కూడా సమర్థవంతంగా తీర్చిదిద్దాలని గ్రూప్ సూపర్వైజర్లలకు సూచించారు.ఈ కార్యక్రమంలో పండితులు డా. మేడసాని మోహన్, డా. దామోదర్ నాయుడు, డా. శ్రీనివాస్, టీటీడీ చీఫ్ వీఆర్వో డాక్టర్ టి.రవి, పీఆర్వో కుమారి నీలిమ, సేవా సదన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## డిసెంబర్ నెలలో స్థానిక ఆలయాలలో విశేష ఉత్సవాలు

తిరుమల, : డిసెంబరు 29 నుండి జనవరి 02 వరకు తెప్పోత్సవాలుడిసెంబర్ లో అమరావతి, వేంకటపాలెం శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయంలో విశేష ఉత్సవాలు డిసెంబర్ 16 నుండి జనవరి 15వ తేదీ వరకు ధనుర్మాసం సందర్భంగా వైఖానస ఆగమ సాంప్రదాయం ప్రకారం ఉత్సవర్లకు ప్రత్యేక పూజలుప్రతి రోజు ఉదయం 05 గం.ల నుండి 06.30 గం.ల వరకు తిరుప్పావై సేవ, స్వామి వారికి ప్రత్యేక అర్చన, నివేదన డిసెంబర్ 30న వైకుంఠ ఏకాదశి, వైకుంఠ ద్వార దర్శనం డిసెంబర్ 31న వైకుంఠ ద్వాదశి, తిరు మాడ వీధి ఉత్సవం, తిరుచ్చి వాహనంపై ఊరేగింపుదేవుని కడప లక్ష్మీవేంకటేశ్వర స్వామి ఆలయం డిసెంబర్ 08న పునర్వసు నక్షత్రం సందర్భంగా తిరుమంజనం, శ్రీదేవి, భూదేవి సమేత శ్రీలక్ష్మీ వేంకటేశ్వర స్వామి వారికి గ్రామోత్సవం డిసెంబర్ 12న పుబ్బ నక్షత్రం సందర్భంగా ఆండాళ్ అమ్మవారికి స్నపనం, గ్రామోత్సవం డిసెంబర్ 13న ఉత్తర నక్షత్రం సందర్భంగా శ్రీ పద్మావతి అమ్మవారికి స్నపనం, ప్రాకారోత్సవం డిసెంబర్ 16న ధనర్మాసం ఆరంభం డిసెంబర్ 19 - 29వ తేదీ వరకు అద్యయనోత్సవాలు, పగళుపత్తు ఉత్సవండిసెంబర్ 23న శ్రవణా నక్షత్రం సందర్భంగా స్నపనం. కళ్యాణోత్సవం, సాయంత్రం గ్రామోత్సవం డిసెంబర్ 30 నుండి జనవరి 08 వరకు రాపత్తు ఉత్సవములు డిసెంబర్ 30న వైకుంఠ ఏకాదశి సందర్భంగా స్వామి వారికి ఉత్తర ద్వార దర్శనం, స్వామి వారు గరుడ వాహనంపై ఊరేగింపుడిసెంబర్ లో ఒంటిమిట్ట శ్రీ కోదండరామ స్వామి ఆలయంలో విశేష ఉత్సవాలు డిసెంబర్ 04న పౌర్ణమి సందర్భంగా ఉ. 9.30 గం.లకు శ్రీ సీతారాముల కల్యాణం డిసెంబర్ 19 నుండి జనవరి 08 వరకు అధ్యయనోత్సవాలు.

## రేవంత్ రెడ్డి వ్యాఖ్యలు సరికాదు

● సీఎం రేవంత్ రెడ్డి క్షమాపణ చెప్పాలి ● హిందువుల దేవతలను అవహేళన చేస్తారా? ● కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : హిందువులకు సంబంధించిన దేవతలను అవహేళన చేస్తూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అహంకారపూరితంగా మాట్లాడిన మాటలను చాలా తీవ్రంగా ఖండిస్తున్నామని , ఈ విషయంలో ఆయన క్షమాపణ చెప్పాలని కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఒక హిందువుగా ఉంటూ, హిందువుల మీద, దేవీదేవతల మీద రేవంత్ రెడ్డి ఇలాంటి వ్యాఖ్యలు చేయడం శోచనీయం అన్నారు. ఇటీవలే జరిగిన జూబ్లీహిల్స్ ఉపఎన్నికల ప్రచారంలో కూడా ఓట్ల కోసం దిగజారి కాంగ్రెస్ అంటే ముస్లింలు ముస్లింలు అంటే కాంగ్రెస్ అంటూ రేవంత్ రెడ్డి మాట్లాడారని, బహుశా, ఎంఐఎం పార్టీతో సహవాస దోషం వల్లే రేవంత్ రెడ్డి హిందువుల మీద, దేవీదేవతల మీద బరితెగించి మాట్లాడుతున్నట్లున్నారని విమర్శించారు. తెలంగాణలో కూడా హిందువులంతా ఏకం కావాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. హిందువుల శక్తి ఏంటో రేవంత్ రెడ్డి కి, యావత్ కాంగ్రెస్ పార్టీకి తెలియజేయవలసిన సమయం ఆసన్నమైందన్నారు. ఏ ఓట్లతో అధికార పీఠమెక్కి ఇష్టమొచ్చినట్లు మాట్లాడుతున్నారో, ఆ ఓట్లతోనే రేవంత్ రెడ్డి కి, కాంగ్రెస్ పార్టీకి పట్టిన మైకాన్ని, అహంకారాన్ని వదిలించాలని , అధికార పీఠం నుంచి దించేయాలని అందుకు తెలంగాణలోని హిందువులంతా సిద్ధం కావాలని కిషన్ రెడ్డి పిలుపు నిచ్చారు.

## ప్రమాదంతోఎల్పీజీకి సంబంధం లేదు

ఇండియన్ ఆయిల్ సీజీఎం వీ. వెట్రిసెల్వకుమార్ వెల్లడి

తెలంగాణ బ్యూరో ప్రతినిధి : ఇటీవల తిరుపతి జిల్లా వేలంపాడు గ్రామంలో జరిగిన ప్రమాదంతో ఎల్పీజీకి ఎలాంటి సంబంధం లేదని ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ చీఫ్ జనరల్ మేనేజర్ వీ. వెట్రిసెల్వకుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. ఆ ప్రమాదం ఎల్పీజీ ట్యాంకర్ ట్రక్ పేలుడు వల్ల జరగలేదన్నారు. అధికారుల నుంచి అందిన సమాచారం ప్రకారం ఆ ప్రమాదం ఒక పరిశ్రమ ప్రాంగణంలో ఒక ప్రైవేట్ ఆపరేటర్ నైట్రోజన్‌తో వెసల్ ట్యాంక్‌కు ప్రెజర్ టెస్టింగ్ నిర్వహిస్తుండగా జరిగిందన్నారు. అందువల్ల ఆ ఘటనతో ఎల్పీజీకి ఎటువంటి సంబంధం లేదని ఆ ప్రకటనలో సీజీఎం వీ వెట్రిసెల్వకుమార్ తెలిపారు.

## కొనసాగుతున్న వాయుగుండం - నెల్లూరు, తిరుపతిలో భారీ వర్షాలు!

అమకరావతి : నైరుతి-పశ్చిమ బంగాళాఖాతం ఆనుకొని వాయుగుండం కొనసాగుతోంది. ఉత్తర తమిళనాడు, పుదుచ్చేరి, దక్షిణ ఆంధ్రప్రదేశ్ తీరం వద్ద వాయుగుండం కదలుతున్నట్లు వాతావరణశాఖ అధికారులు తెలిపారు. గడిచిన 6 గంటల్లో గంటకు 3 కిలోమీటర్ల వేగంతో వాయుగుండం కదిలినట్లు వెల్లడించారు. తీరం నుంచి 25 కిలోమీటర్ల దూరంలో వాయుగుండం కేంద్రీకృతం అయ్యింది. ఉత్తర తమిళనాడు-పుదుచ్చేరి తీరాల వైపు నెమ్మదిగా వాయుగుండం కదులుతోంది. మరో 12 గంటల్లో బలమైన అల్పపీడన ప్రాంతంగా బలహీనపడే అవకాశం ఉంది. తేలికపాటి నుంచి ఓ మోస్తరు వర్షాలు కురవనున్నాయి. గంటకు 45-55 కి.మీ. మేర ఈదురుగాలులు వీచే అవకాశం ఉంది.

'నైరుతి - పశ్చిమ మధ్య బంగాళాఖాతం ఆనుకుని ఉన్న ఉత్తర తమిళనాడు, పుదుచ్చేరి, దక్షిణ ఆంధ్రప్రదేశ్ తీరం వద్ద వాయుగుండం ఉంది. గత 6 గంటల్లో గంటకు 3 కి.మీ వేగంతో వాయుగుండం దక్షిణ-నైరుతికి కదిలింది. వాయుగుండం యొక్క కేంద్రం తీరానికి 25 కి.మీ. దూరంలో ఉన్నది. ఇది ఉత్తర తమిళనాడు-పుదుచ్చేరి తీరాల వైపు నెమ్మదిగా కదులుతూ బలహీనపడుతోంది. రాబోయే 12 గంటల్లో తీవ్రత తగ్గే అవకాశం ఉంది. ఇది 12 గంటల్లో సుస్పష్ట అల్పపీడన ప్రాంతంగా బలహీనపడే అవకాశం ఉంది.

ఈ ప్రభావంతో రేపు చాలా చోట్ల, కోస్తాంధ్రలో తేలికపాటి నుండి మోస్తరు వర్షాలు లేదా ఉరుములతో కూడిన జల్లులు పడే అవకాశం ఉంది. ఈరోజు కోస్తాంధ్రలో గంటకు 45-55 కి.మీ గరిష్టముగా 65 కి.మీ వేగంతో ఈదురు గాలులు వీచే అవకాశముందని విశాఖ వాతావరణశాఖ అధికారి పేర్కొన్నారు. మత్స్యకారులు వేటకు వెళ్లరాదని హెచ్చరించారు. దక్షిణ కోస్తాలో పోర్టో 3 నెంబర్, ఉత్తర కోస్తాలో పోర్టో 1 నెంబర్, కాకినాడలో 2 వ నెంబర్ హెచ్చరిక జారీ చేశారు.

వివిధ ప్రాంతాలకు రాకపోకలకు అంతరాయం: దిత్వా తుపాను ప్రభావంతో నాలుగు రోజులుగా కురుస్తున్న వర్షాలతో పలు ప్రాంతాల్లో వాగులు పొంగి ప్రవహిస్తున్నాయి. వెంకటగిరి నియోజకవర్గంలోని చెరువులు నిండిపోవడం వల్ల కలుజులు పొంగడంతో కైవల్యా నది ప్రవాహం పెరిగింది. బాలాయపల్లి మండలం నిండలి వద్ద కాజ్‌వే పై రాత్రి నుంచి వరద పొంగి ప్రవహిస్తోంది. దీంతో వెంకటగిరి - గూడూరు రహదారి నుంచి నిండలి, దగ్గవోలు, డక్కిలి మీదుగా వాహనాల రాకపోకలు సాగడం లేదు. డక్కిలి మండలం పాతనాలపాడు వద్ద ఏటిపై కాజ్‌వే పొంగడంతో పరిసర కాలనీలకు సోమవారం నుంచి రాకపోకలు నిలిచిపోయాయి.



వందల ఎకరాలు నేలమట్టం: తుపాను ప్రభావంతో బాపట్ల జిల్లా రేపల్లె తీర ప్రాంతాల్లో రాత్రి నుంచి చలిగాలులతో కూడిన మోస్తరు వర్షం కురుస్తోంది. గాలుల ప్రభావానికి కోతకు సిద్ధంగా ఉన్న వందల ఎకరాల వరిపంట నేల వాలింది. గాలుల ప్రభావం పెరిగితే చేతికి వచ్చిన పంట పూర్తిగా నేలమట్టం అవుతుందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వేల రూపాయలు ఖర్చు పెట్టి చివరి దశకు చేరుకున్న పంట చేతికందేలా లేదని వాపోతున్నారు. అయితే కొందరు రైతులు వర్షప్రభావానికి భయపడి ధాన్యాన్ని ముందస్తుగానే యంత్రాలతో కోయించేశారు. మరోవైపు వర్షాల ప్రభావంతో నిజాంపట్నం హార్బర్ వద్ద మూడో నంబర్ ప్రమాద సూచిక కొనసాగుతోంది. సముద్రంలో వేటకు వెళ్లే బోట్లు అన్ని జెట్టికే పరిమితం అయ్యాయి. 'దిత్వా' ప్రభావంతో నెల్లూరులో విస్తారంగా వర్షాలు: 'దిత్వా' తుపాను ప్రభావంతో పలు ప్రాంతాల్లో వర్షాలు కురుస్తున్నాయి. ముఖ్యంగా నెల్లూరు జిల్లాపై 'దిత్వా' ప్రభావం ఎక్కువగానే కనిపిస్తోంది. విస్తారంగా కురిసిన వర్షాలకు నగరంలోని లోతట్టు కాలనీలు జలమయం అయ్యాయి. తల్పగిరి, ఆర్టీసీ కాలనీల్లో పెద్ద ఎత్తున వరద నీరు వచ్చి చేరింది. దీంతో రాకపోకలు సాగించేందుకు స్థానికులు ఇబ్బందులు పడుతున్నారు.

# వైభవ దిశగా క్రీడాస్ఫూర్తి!

తెలంగాణ గడ్డపై ఫుట్‌బాల్ క్రీడాభిమానుల చిరకాల స్వప్నం సాకారం కానుంది. క్రీడా ప్రపంచంలో 'గొప్ప ఆటగాడు'గా అపారమైన కీర్తిని పొందిన, కోట్ల మంది అభిమానుల హృదయాల్లో కొలువైన ఫుట్‌బాల్ దిగ్గజం లియోనెల్ మెస్సీ త్వరలోనే హైదరాబాద్ నగరంలో అడుగుపెట్టనున్నారు. ఈ పర్యటన ఖరారైన నాటి నుంచి హైదరాబాద్ నగరమంతా పండుగ వాతావరణం నెలకొంది. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి స్వయంగా చొరవ తీసుకుని, ప్రతిష్టాత్మకమైన గొప్ప ఆటగాడి భారతదేశ యాత్ర 2025'లో భాగంగా మెస్సీని ఆహ్వానించడం రాష్ట్ర క్రీడా చరిత్రలో ఒక స్వర్ణాక్షర ఘట్టం. కేవలం పర్యటనకే పరిమితం కాకుండా, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో జరగనున్న స్నేహపూర్వక క్రీడా పోటీ ఈ కార్యక్రమానికి మరింత ప్రాధాన్యతను తీసుకొచ్చింది. ఈ క్రీడా పోటీ, మెస్సీ రాక ద్వారా తెలంగాణ కీర్తిని, గౌరవాన్ని ప్రపంచానికి చాటిచెప్పడానికి ఒక ముఖ్యమైన వేదిక కానుంది. డిసెంబర్ 13న ఉప్పల్ క్రీడా మైదానం వేదికగా జరగనున్న ఈ స్నేహపూర్వక ప్రదర్శన మ్యాచ్‌లో, ఒకవైపు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బృందం మరియు మరోవైపు మెస్సీ బృందం తలపడనున్నాయి. ముఖ్యమంత్రి తొమ్మిదవ నంబర్ జెర్సీని ధరించి బరిలోకి దిగుతుండగా, మెస్సీ తన ప్రసిద్ధ పదవ నంబర్ జెర్సీతో మైదానంలో అడుగుపెట్టనున్నారు. ఈ చారిత్రక మ్యాచ్‌కి హాజరయ్యేందుకు లక్షలాది మంది అభిమానులు ఇప్పటికే ఉత్సాహంగా ఎదురుచూస్తున్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కేవలం రాజకీయ నాయకుడిగానే కాకుండా, క్రీడాభిమానిగా ఈ మ్యాచ్‌లో పాల్గొనడం, రాష్ట్రంలో క్రీడలకు ఆయన ఇస్తున్న ప్రాధాన్యతను తెలియజేస్తుంది. ఈ ప్రదర్శన మ్యాచ్‌ను ఏర్పాటు చేయడం వెనుక ముఖ్యమంత్రి యొక్క ప్రధాన ఉద్దేశ్యం రాష్ట్రంలోని యువ ప్రతిభను ప్రోత్సహించడం. ముఖ్యమంత్రి జట్టులో ప్రభుత్వ పాఠశాలల నుంచి ఎంపిక చేసిన క్రీడాకారులకు మెస్సీతో కలిసి ఆడే అద్భుత అవకాశం లభించడం నిజంగా చిన్నారులకు ఒక జీవితకాల బహుమతి. ప్రపంచ స్థాయి ఆటగాడితో నేరుగా సంభాషించడం, అతని ఆటను దగ్గరగా చూడటం యువతలో ప్రేరణను, సానుకూల దృక్పథాన్ని పెంచుతుంది. ఈ సంఘటన రాష్ట్రంలోని ఫుట్‌బాల్ క్రీడకు ఒక పునరుత్తేజాన్ని ఇస్తుంది, తద్వారా స్థానిక క్రీడాకారులకు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణించేందుకు మార్గాన్ని సుగమం చేస్తుంది. ఈ మహోన్నత పర్యటన ద్వారా తెలంగాణ కీర్తి మరింత ఇనుమడిస్తుంది. ప్రపంచ క్రీడా పటంలో హైదరాబాద్ నగరం క్రీడా రాజధానిగా తన స్థానాన్ని మరింత పదిలం చేసుకునే అవకాశం ఉంది. అంతర్జాతీయ స్థాయిలో అత్యంత ప్రజాదరణ పొందిన ఒక క్రీడాకారుడు మన నగరాన్ని సందర్శించడం ద్వారా, నగరానికి ప్రపంచవ్యాప్తంగా లభించే గుర్తింపు అపారం. ఇది రాష్ట్రంలోని పర్యాటక రంగానికి, వాణిజ్య రంగానికి కొత్త ఊపునిస్తుంది. మెస్సీ పర్యటన సందర్భంగా జరిగే యువ క్రీడా శిబిరాలు, క్రీడా సదస్సులు వంటి అనుబంధ కార్యక్రమాలు ఫుట్‌బాల్ క్రీడపై స్థానికుల్లో మరింత ఆసక్తిని పెంచుతాయి. అంతేకాకుండా, ఈ కార్యక్రమం ద్వారా తెలంగాణ ప్రభుత్వం తన క్రీడా విధానం యొక్క దార్శనికతను మరియు క్రీడల అభివృద్ధికి చేస్తున్న కృషిని ప్రపంచానికి తెలియజేయగలుగుతుంది. ఈ చారిత్రక సంఘటన యువత భవిష్యత్తుపై, రాష్ట్ర గౌరవంపై సానుకూల ప్రభావం చూపి, ప్రపంచ క్రీడా వేదికపై తెలంగాణకు మరింత గొప్ప స్థానాన్ని కల్పిస్తుంది అనడంలో సందేహం లేదు.

హైదరాబాద్ నగరానికి, తెలంగాణ ప్రాంతానికి 1960లు, 1970ల కాలం ఫుట్‌బాల్ క్రీడలో ఒక స్వర్ణయుగంగా చెప్పవచ్చు. అప్పట్లో భారతదేశ జాతీయ ఫుట్‌బాల్ జట్టులో హైదరాబాద్ క్రీడాకారులదే సింహభాగం. తులసీదాస్ బలరామ్, డీఎంకే అఫ్జల్, మొహమ్మద్ హబీబ్, సయ్యద్ నయీముద్దీన్, యూసుఫ్ ఖాన్, ఎస్.కె. అజీజుద్దీన్, ఎస్.ఎ. లతీఫ్, ఎస్-ఎస్ హకీమ్ వంటి హైదరాబాదీ క్రీడాకారులు జాతీయ జట్టుకు ప్రాతినిధ్యం వహించి, దేశానికి గౌరవాన్ని, కీర్తిని తీసుకువచ్చారు. 1962 ఆసియా క్రీడలలో బంగారు పతకం సాధించిన జట్టులో ఈ ప్రాంత ఆటగాళ్ల పాత్ర కీలకం. అయితే, 1970ల చివరికి మరియు 1980ల ప్రారంభానికి, తెలంగాణ ఫుట్‌బాల్ యొక్క వైభవం నెమ్మదిగా క్షీణించడం ప్రారంభమైంది. దీనికి ప్రధానంగా అనేక కారణాలు ఉన్నాయి. క్రీడా నిర్మాణ సదుపాయాలపై సరైన పెట్టుబడులు లేకపోవడం, ప్రాంతీయ క్రీడా పోటీలు క్రమంగా తగ్గడం, ప్రభుత్వ ప్రోత్సాహం కొరవడడం వంటివి ముఖ్యమైన అంశాలు. అంతేకాకుండా, యువతలో క్రికెట్ క్రీడపై ఆసక్తి పెరగడం మరియు ఫుట్‌బాల్ విద్యాలయాలు మరియు శిక్షణ కేంద్రాలు తగ్గుముఖం పట్టడం కూడా ఫుట్‌బాల్ క్రీడాభివృద్ధికి అడ్డంకులుగా మారాయి. క్రీడాకారులకు ఉద్యోగ అవకాశాలు, ఆర్థిక భద్రత లేకపోవడంతో, తల్లిదండ్రులు కూడా తమ పిల్లలను ఫుట్‌బాల్ వైపు ప్రోత్సహించడం మానేశారు. దీని ఫలితంగా, జాతీయ స్థాయిలో తెలంగాణ క్రీడాకారుల ప్రాతినిధ్యం క్రమంగా తగ్గిపోయింది.

ఇలాంటి సమయంలో, ప్రపంచ ఫుట్‌బాల్ దిగ్గజం లియోనెల్ మెస్సీ హైదరాబాద్ పర్యటన ఖరారు కావడం తెలంగాణ ఫుట్‌బాల్‌కు ఒక శుభ పరిణామం. ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి చొరవతో జరుగుతున్న ఈ పర్యటన, కేవలం ఒక క్రీడా కార్యక్రమంగా కాకుండా, తెలంగాణ క్రీడా పునరుద్ధరణగా చూడాలి. డిసెంబర్ 13న ఉప్పల్ క్రీడా మైదానం వేదికగా ముఖ్యమంత్రి బృందం మరియు మెస్సీ బృందం మధ్య జరగనున్న స్నేహపూర్వక క్రీడా పోటీ మరియు మెస్సీ వంటి గొప్ప క్రీడాకారుడిని ప్రత్యక్షంగా చూడటం, ముఖ్యమంత్రి ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో యువ ప్రతిభ పాల్గొనడం వల్ల, వేలాది మంది యువతలో ఫుట్‌బాల్ పట్ల ఆసక్తి మరియు ప్రేరణ పెరుగుతాయి. ఈ పర్యటన ద్వారా హైదరాబాద్ నగరం మరియు తెలంగాణ రాష్ట్రం ప్రపంచ దృష్టిని ఆకర్షిస్తాయి. ఇది రాష్ట్రానికి అంతర్జాతీయ క్రీడా కేంద్రంగా గుర్తింపు లభించడానికి తొలి మెట్టు అవుతుంది. ముఖ్యమంత్రి స్వయంగా ఈ కార్యక్రమంలో పాల్గొనడం, ఫుట్‌బాల్ అభివృద్ధికి ప్రభుత్వ నిబద్ధతను తెలియజేస్తుంది. ఇది రాబోయే రోజుల్లో మెరుగైన క్రీడా విధానాలు, విద్యాలయాల స్థాపన మరియు నిర్మాణ సదుపాయాల అభివృద్ధికి దారి తీయవచ్చు. మెస్సీ పర్యటన, గతంలో మరుగున పడిన ఫుట్‌బాల్ కీర్తిని గుర్తుచేస్తూ, రాష్ట్రంలోని యువతకు గొప్ప క్రీడా భవిష్యత్తును నిర్మించడానికి నూతన మార్గాన్ని చూపిస్తుంది. ఈ చారిత్రక సంఘటన తెలంగాణ గౌరవాన్ని, కీర్తిని పెంపొందించడంలో కీలక పాత్ర వహిస్తుంది అనడంలో సందేహం లేదు.

ప్రపంచ ఫుట్‌బాల్ ఐకాన్ లియోనెల్ మెస్సీ హైదరాబాద్ పర్యటన కేవలం క్రీడాభిమానానికి సంబంధించిన అంశం మాత్రమే కాదు, ఇది తెలంగాణ రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు మరియు సామాజికాభివృద్ధికి ఒక బలమైన ఉత్తేజాన్ని ఇవ్వనుంది. ఈ చారిత్రక కార్యక్రమం జరుగుతున్న సమయంలో, నగరంలో పర్యాటక రంగం ఊపందుకుంటుంది. దేశంలోని వివిధ ప్రాంతాల నుంచే కాకుండా, విదేశాల నుంచి కూడా అభిమానులు హైదరాబాద్‌కు తరలివస్తారు, తద్వారా హోటల్ పరిశ్రమ, రవాణా రంగం మరియు స్థానిక వ్యాపారాలకు గణనీయమైన లాభాలు చేకూరతాయి. ఈ పర్యటన ద్వారా లభించే ప్రపంచ మీడియా కవరేజ్, తెలంగాణను పెట్టుబడులకు అనుకూలమైన మరియు చైతన్యవంతమైన ప్రాంతంగా ప్రపంచ వేదికపై నిలబెడుతుంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఆశించిన విధంగా, 'అభివృద్ధి' మరియు 'ప్రగతి' యొక్క చిహ్నంగా తెలంగాణను స్థాపించడానికి ఇది ఒక అద్భుతమైన అవకాశం.

ఈ మెస్సీ స్నేహపూర్వక క్రీడా పోటీ విజయవంతంగా నిర్వహించడం ద్వారా, రాష్ట్ర ప్రభుత్వం క్రీడా మౌలిక సదుపాయాల అభివృద్ధిపై మరింత దృష్టి పెట్టడానికి అవకాశం ఉంది. హైదరాబాద్, అంతర్జాతీయ స్థాయి క్రీడా కార్యక్రమాలను నిర్వహించడానికి సిద్ధంగా ఉందని ప్రపంచానికి తెలియజేయడం, భవిష్యత్తులో మరిన్ని అంతర్జాతీయ క్రీడా పోటీలను ఆకర్షించడానికి దారి తీస్తుంది. ఈ కార్యక్రమం రాష్ట్రంలోని యువత మరియు చిన్న క్రీడాకారులకు ఒక సామాజిక మార్పుకు ప్రేరణగా నిలుస్తుంది. ఫుట్‌బాల్ అంటే ఉన్న ఆసక్తిని తిరిగి తీసుకురావడం ద్వారా, గత స్వర్ణయుగం నాటి కీర్తిని తిరిగి సాధించడానికి, మరియు ప్రభుత్వ పాఠశాలల్లో క్రీడలను ప్రోత్సహించడానికి ఇది దోహదపడుతుంది. రాష్ట్రంలోని యువ ప్రతిభను గుర్తించి, వారికి ప్రపంచ స్థాయి శిక్షణ మరియు సదుపాయాలు కల్పించడానికి ప్రభుత్వం మరింత నిధులు కేటాయించే అవకాశం ఉంది. ఈ విధంగా, మెస్సీ పర్యటన తెలంగాణకు ఒక తాత్కాలిక ఉత్సవం మాత్రమే కాకుండా, దీర్ఘకాలిక క్రీడాభివృద్ధికి మరియు సామాజిక పురోగతికి ఒక ముఖ్యమైన మలుపుగా నిలుస్తుంది.

మెస్సీ పర్యటన ద్వారా తెలంగాణ ఫుట్‌బాల్‌కు లభించిన ఈ కొత్త ఉత్తేజం, గత వైభవాన్ని తిరిగి సాధించడానికి ఒక చారిత్రక అవకాశంగా నిలుస్తుంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో ఈ కార్యక్రమం విజయవంతం కావడం, 'హైదరాబాద్ అభివృద్ధి 2047 సదస్సు' లక్ష్యాలకు అనుగుణంగా తెలంగాణను క్రీడా రంగంలో మరియు ప్రపంచ స్థాయిలో అగ్రగామిగా నిలపడానికి బలమైన వేదికను నిర్మిస్తుంది. ఈ పర్యటన యువతలో ఆత్మవిశ్వాసాన్ని, క్రీడల పట్ల నిబద్ధతను పెంచుతుంది, తద్వారా రాష్ట్రంలో ఫుట్‌బాల్ క్రీడకు ఒక పునరుజ్జీవనాన్ని ఇస్తుంది. ఆర్థికంగా, సామాజికంగా మరియు క్రీడా నిర్మాణ సదుపాయాల పరంగా ఈ పర్యటన చూపే సానుకూల ప్రభావం, రాబోయే తరాలకు తెలంగాణను కేవలం సాంకేతిక కేంద్రంగానే కాకుండా, అద్భుత క్రీడా కేంద్రంగా తీర్చిదిద్దుతుందని, తద్వారా రాష్ట్ర గౌరవాన్ని ప్రపంచానికి చాటిచెప్పడంలో కీలక పాత్ర పోషిస్తుందని నిస్సందేహంగా చెప్పవచ్చు.



# భారత మేధస్సు అమెరికా సంపద!

- అగ్రరాజ్యం విజయానికి కీలకమైన చోదకశక్తిగా భారతీయులు
- ఏఐ, క్వాంటమ్ కంప్యూటింగ్ లవైపే భవిష్యత్ టెక్నాలజీ
- క్రియేటర్ ఎకానమీ (సృష్టికర్తల ఆర్థిక వ్యవస్థ) రంగంలో విప్లవాత్మక మార్పులు
- ప్రతిభావంతులను తిరిగి దేశానికి రప్పించాలనే ఆకాంక్ష
- సురక్షితమైన నగరాలు, నాణ్యమైన విద్య, అత్యుత్తమ వైద్య సదుపాయాలు లక్ష్యం


తేజస్వి
హైదరాబాద్


**(నిన్నటి సంచిక తరువాయి)**

ఈ నాయకులు తమ వృత్తి నైపుణ్యంతో పాటు, భారతీయ సంస్కృతి మరియు విలువలను కూడా ప్రపంచానికి పరిచయం చేస్తున్నారు. ప్రపంచంలో అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థలలో భారత్ ఒకటిగా ఉన్నందున, ఈ గ్లోబల్ అనుభవాన్ని ఉపయోగించుకొని దేశీయంగా కూడా ఉత్తమ ప్రమాణాలను నెలకొల్పాల్సిన బాధ్యత ఇప్పుడు మనపై ఉంది.



ప్రతిభావంతులను తిరిగి దేశానికి రప్పించాలనే ఆకాంక్ష ఉన్నప్పటికీ, రివర్స్ బ్రెయిన్ డ్రెన్ ప్రక్రియలో కొన్ని ముఖ్యమైన సవాళ్లు ఉన్నాయి. మొదటిది, పరిశోధనలో వనరుల కొరత. అమెరికా లేదా ఐరోపా దేశాలతో పోలిస్తే, భారతదేశంలో పరిశోధన మరియు అభివృద్ధి (ఆర్ అండ్ డీ) కోసం కేటాయిస్తున్న నిధులు చాలా తక్కువగా ఉన్నాయి. అత్యాధునిక ప్రయోగశాలలు, మరియు పరిశోధనా పరికరాల కొరత మేధావులను వెనక్కి రప్పించడంలో ప్రధాన అడ్డంకిగా నిలుస్తుంది. రెండవది, అధిక స్థాయి జీవనం ఆకాంక్ష. విదేశాల్లో అలవాటైన మెరుగైన జీవన ప్రమాణాలు (ఉదాహరణకు, మెరుగైన పౌర సేవలు, కాలుష్య రహిత వాతావరణం, మెరుగైన మౌలిక వసతులు), ఇక్కడ లేకపోవడం వల్ల చాలా మంది తిరిగి రావడానికి వెనుకాడుతున్నారు. మూడవది, నిర్వహణా సమస్యలు (బ్యూరోక్రసీ). దేశీయంగా స్టార్టప్‌లు లేదా పరిశోధనలను ప్రారంభించే క్రమంలో ఎదురయ్యే నిర్వహణా సంక్లిష్టతలు, అనుమతులు ఆలస్యం కావడం వంటి సమస్యలు, విదేశాల నుంచి వచ్చే వారికి నిరాశ కలిగిస్తున్నాయి.



దేశీయ ప్రతిభను ప్రోత్సహించాలి:
అమెరికా వంటి అగ్రరాజ్యాలు మన భారతీయ మేధస్సును అపారంగా ఉపయోగించుకుంటున్న తరుణంలో, ఈ అద్భుతమైన ప్రతిభ మన దేశాభివృద్ధికి ఉపయోగపడేలా చర్యలు తీసుకోవడం అత్యంత ఆవశ్యకం. విదేశాలకు తరలిపోతున్న మన తెలివైన యువతను ఆపడానికి, అలాగే విదేశాలకు వెళ్లిన మేధావులను తిరిగి దేశానికి రప్పించడానికి (రివర్స్ బ్రెయిన్ డ్రెన్) భారత ప్రభుత్వం మరియు సంస్థలు ముఖ్యమైన మార్పులు చేయాలి.

1)పరిశోధన - అభివృద్ధికి ప్రోత్సాహం
దేశంలో కొత్త ఆవిష్కరణలు (ఇన్నోవేషన్స్) మరియు పరిశోధనల (రీసెర్చ్) కోసం విస్తృతమైన అవకాశాలను కల్పించడం అత్యంత కీలకం. ఉన్నత విద్య మరియు శాస్త్రీయ పరిశోధనల రంగాలలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పెట్టుబడులను గణనీయంగా పెంచాలి. ప్రపంచంలోని అగ్రశ్రేణి ప్రయోగశాలలు, పరిశోధనా కేంద్రాలకు సమానంగా మన దేశంలో కూడా అత్యాధునిక మౌలిక సదుపాయాలను (ఇన్‌ఫ్రాస్ట్రక్చర్) ఏర్పాటు చేయాలి. ప్రైవేటు సంస్థలు కూడా పరిశోధనలకు ఎక్కువ నిధులు కేటాయించేలా ప్రత్యేక ప్రోత్సాహకాలు మరియు పన్ను రాయితీలు అందించడం అవసరం. యువ శాస్త్రవేత్తలు మరియు పరిశోధకులకు ప్రభుత్వ మరియు ప్రైవేటు సంస్థల నుంచి పూర్తి స్వేచ్ఛ మరియు మద్దతు లభించాలి.



2) స్టార్టప్స్,పారిశ్రామిక వేత్తలకు చేయూత
సుందర్ పిచాయ్, సత్య నాదెళ్ల వంటి వారు తమ గొప్ప ఆలోచనలను మన దేశంలోనే వాస్తవం చేసుకునేందుకు వీలుగా, స్టార్టప్స్ వ్యవస్థను మరింత బలోపేతం చేయాలి. కొత్తగా వ్యాపారం ప్రారంభించే వారికి ఆర్థిక పరమైన, మరియు చట్టపరమైన అడ్డంకులను తగ్గించాలి. పెట్టుబడులు పెట్టే వారికి (వెంచర్ క్యాపిటలిస్టులు) మరియు స్టార్టప్‌లకు మధ్య సరళమైన వంతెనను నిర్మించాలి. వైఫల్యం ఏర్పడినా మళ్లీ ప్రారంభించడానికి ప్రోత్సాహాన్ని అందించే సానుకూల వాతావరణాన్ని కల్పించాలి. ప్రభుత్వ పరంగా స్టార్టప్‌లకు సరళమైన రుణాలు, పన్ను మినహాయింపులు మరియు సలహాలు అందించడం ద్వారా వారిని బలంగా నిలబెట్టవచ్చు.

3) ఉన్నత జీవన ప్రమాణాలు -ఉద్యోగ అవకాశాల మెరుగుదల
తెలివైన నిపుణులు విదేశాల నుంచి తిరిగి వచ్చి స్థిరపడాలంటే, కేవలం అధిక వేతనం మాత్రమే కాకుండా, మెరుగైన జీవన ప్రమాణాలు (క్వాలిటీ ఆఫ్ లైఫ్) కూడా ముఖ్యం. పరిశుభ్రమైన వాతావరణం, సురక్షితమైన నగరాలు, నాణ్యమైన విద్య, అత్యుత్తమ వైద్య సదుపాయాలు వంటి మౌలిక అవసరాలను అగ్రరాజ్యాల స్థాయిలో మెరుగుపరచాలి. అలాగే, విదేశాల్లో సంపాదించిన అనుభవం, నైపుణ్యానికి తగిన ఉన్నత ఉద్యోగ అవకాశాలు మరియు నాయకత్వ స్థానాలు దేశీయంగా కల్పించాలి. ప్రభుత్వ మరియు ప్రైవేటు సంస్థల్లో నిర్ణయాత్మక బాధ్యతలు వారికి అప్పగించడం ద్వారా, వారి విలువైన అనుభవాన్ని దేశాభివృద్ధికి ఉపయోగించుకోవచ్చు.





4) విద్యా వ్యవస్థలో మార్పులు, నైపుణ్యాల పెంపు
దేశీయంగా ఉన్నత స్థాయి ప్రతిభను సృష్టించడానికి విద్యా వ్యవస్థలో కూడా తగిన మార్పులు తీసుకురావాలి. కేవలం సిద్ధాంత జ్ఞానానికి మాత్రమే పరిమితం కాకుండా, విద్యార్థులలో సమస్య పరిష్కార సామర్థ్యం, సృజనాత్మకత, మరియు సాంకేతిక నైపుణ్యాలు (టెక్నికల్ స్కిల్స్) పెంచే విద్యకు ప్రాధాన్యత ఇవ్వాలి. విద్య, పరిశ్రమల మధ్య సత్సంబంధాలను పెంపొందించడం ద్వారా, విద్యార్థులు చదువు పూర్తయిన వెంటనే ఉద్యోగానికి లేదా కొత్త ఆవిష్కరణలకు సిద్ధంగా ఉండేలా చూడవచ్చు. విదేశాలలో పనిచేస్తున్న మన మేధావులను ఎప్పటికప్పుడు దేశీయ విశ్వవిద్యాలయాలకు, పరిశోధనా సంస్థలకు సందర్శక ఫ్యాకల్టీగా ఆహ్వానించి వారి అనుభవాన్ని మన యువతకు పంచాలి. ఈ చర్యలన్నీ కలగలిపి, భారతీయ ప్రతిభను దేశాభివృద్ధికి శక్తిమంతమైన వనరుగా మారుస్తాయి.

ట్రంప్, ఎలాన్ మస్క్‌ల వ్యాఖ్యలు అమెరికాకు భారతీయ ప్రతిభ ఎంత విలువైనదో మరోసారి స్పష్టం చేశాయి. సత్య నాదెళ్ల, సుందర్ పిచాయ్, శాంతను నారాయణ్ వంటి ఎందరో భారతీయ సంతతి నాయకులు ప్రపంచ దిగ్గజ సంస్థలకు నేతృత్వం వహిస్తూ, తమ నైపుణ్యం మరియు దూరదృష్టితో అమెరికన్ ఆవిష్కరణల వ్యవస్థకు బలం చేకూర్చారు. ఈ విజయం మన దేశం యొక్క విద్య, ప్రతిభకు నిదర్శనం.

అయితే, ఈ మేధస్సు విదేశాలకు తరలిపోకుండా (బ్రెయిన్ డ్రెన్), మన దేశాభివృద్ధికి ఉపయోగపడేలా చేయడం భారతదేశం ముందున్న అతి పెద్ద సవాలు. పరిశోధన మరియు అభివృద్ధి (ఆర్ అండ్ డీ)లో పెట్టుబడులు పెంచడం, స్టార్టప్‌లకు సరళమైన మద్దతు ఇవ్వడం, మెరుగైన జీవన ప్రమాణాలను కల్పించడం ద్వారానే విదేశాలకు వెళ్లిన మేధావులను తిరిగి రప్పించడం (రివర్స్ బ్రెయిన్ డ్రెన్) సాధ్యమవుతుంది. ఈ ప్రక్రియలో ఉన్న అడ్డంకులను తొలగించి, యువతలో ఆత్మవిశ్వాసం నింపి, భారత్‌లోనే గొప్ప అవకాశాలు ఉన్నాయనే నమ్మకాన్ని కల్పించినప్పుడే, ప్రపంచానికి ప్రతిభను అందించే కేంద్రంగా భారత్ నిలుస్తుంది. భవిష్యత్తులో మన ప్రతిభ కేవలం అమెరికాకే కాకుండా, మన దేశాభివృద్ధికి కూడా శక్తిమంతమైన వనరుగా మారుతుందని ఆశిద్దాం.

# ప్రత్యేక అవసరాల అనాథల పట్ల సవతి తల్లి వైఖరి






బి.వి.ఎస్. కుమార్,
9100919444


ఆంధ్రప్రదేశ్ అంతటా దాదాపు 1,500 బాలల సంరక్షణ సంస్థలు (సిసిఐలు) పనిచేస్తున్నాయి. 2021లో సవరించబడిన జువెనైల్ జస్టిస్ (కేర్ అండ్ ప్రొటెక్షన్ ఆఫ్ చిల్డ్రన్) చట్టం, 2015 ప్రకారం, అన్ని సిసిఐలు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంచే నమోదు చేయబడి లైసెన్స్ పొందాలి. ఈ చట్టబద్ధమైన అవసరం అనాథలు, సెమీ-అనాథలు, ప్రత్యేక అవసరాలు గల పిల్లలు మరియు సంరక్షణ మరియు రక్షణ అవసరమైన అన్ని ఇతర వర్గాల పిల్లల హక్కుల భద్రత, భద్రత మరియు రక్షణను నిర్ధారిస్తుంది.

జువెనైల్ జస్టిస్ చట్టం, 1989 నవంబర్ 20న ఆమోదించబడిన ఐక్యరాజ్యసమితి బాలల హక్కుల సమావేశం (యుఎన్‌సిఆర్‌సి)లో మూలాలు కలిగి ఉంది. భారతదేశం 1992 నవంబర్ 12న ఈ ఒప్పందంపై సంతకం చేసి ఒక నెల తర్వాత దానిని ఆమోదించింది, తద్వారా 18 సంవత్సరాల కంటే తక్కువ వయస్సు ఉన్న ప్రతి బాలుడి హక్కులను కాపాడటానికి దాని నిబద్ధతను ధృవీకరిస్తుంది.

యుఎన్‌సిఆర్‌సి ప్రకారం, ప్రతి బిడ్డకు వివక్షత లేకుండా ఆహారం, దుస్తులు, ఆశ్రయం, అభివృద్ధి మరియు రక్షణ హక్కు ఉంది మరియు ప్రభుత్వాలు ఈ హక్కులను నిర్ధారించడానికి అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలి. ముఖ్యంగా, వైకల్యం ఉన్న ప్రతి బిడ్డ సమాజంలో సాధ్యమైనంత ఉత్తమ జీవితాన్ని ఆస్వాదించాలని మరియు ప్రభుత్వాలు వారి పెరుగుదల, స్వాతంత్ర్యం మరియు సమాజ జీవితంలో పాల్గొనడానికి ఉన్న అన్ని అడ్డంకులను తొలగించాలని కన్వెన్షన్ నొక్కి చెబుతుంది.

నమోదు కాని సంస్థల సంఖ్య ఆందోళనకరమైన సంఖ్య
ఈ స్పష్టమైన మార్గదర్శకాలు ఉన్నప్పటికీ, ఆంధ్రప్రదేశ్‌లోని దాదాపు 50% సిసిఐలు జెజె చట్టం కింద నమోదు కాలేదు మరియు తత్ఫలితంగా ప్రభుత్వ పర్యవేక్షణ నుండి తప్పించుకోవడం దురదృష్టకరం. ఆశ్చర్యకరంగా, అటువంటి అనేక సంస్థలు విషాదం జరిగినప్పుడు మాత్రమే ప్రజల దృష్టికి వస్తాయి.

లైసెన్స్ పొందిన గృహాలు జెజె చట్టం కింద నియమించబడిన బాలల సంక్షేమ కమిటీలు (సిడబ్ల్యుసిలు) సూచించిన పిల్లలను స్వీకరిస్తాయి, అంటే వీధి పిల్లలు, వదిలివేయబడిన పిల్లలు, పారిపోయిన పిల్లలు మరియు ప్రత్యేక అవసరాలు గల పిల్లలు, నమోదు చేయని సంస్థలలో పిల్లలు నిర్లక్ష్యం చేయబడి, రక్షణ లేకుండా ఉంటారు.

రాష్ట్రంలోని చాలా సిసిఐలు ఎన్.జి.ఓ.లు, ఛారిటబుల్ ట్రస్టులు లేదా స్వచ్ఛంద సంస్థలచే నిర్వహించబడుతున్నాయి, కొద్ది సంఖ్యలో మాత్రమే ప్రభుత్వం నేరుగా నిర్వహిస్తుంది. ఈ సంస్థలలో సుమారు 10,000 మంది పిల్లలు నివసిస్తున్నారని అంచనా. చాలా వరకు గృహాలు రాష్ట్ర లేదా కేంద్ర ప్రభుత్వం నుండి ఎటువంటి గ్రాంట్-ఇన్-ఎయిడ్ లేకుండా పనిచేస్తాయి, ఇవి పూర్తిగా ఎన్నారైలు, స్థానిక దాతలు మరియు అప్పుడప్పుడు దాతల సద్భావనపై ఆధారపడి ఉంటాయి. భోజనాన్ని స్పాన్సర్ చేయడం లేదా ప్రత్యేక సందర్భాలలో వస్తువులను అందించడం వంటి అప్పుడప్పుడు మద్దతు తరచుగా సరిపోదు, గృహ నిర్వాహకులను దీర్ఘకాలిక ఆర్థిక ఇబ్బందుల్లోకి నెట్టివేస్తుంది.

ప్రత్యేక అవసరాల గృహాలు: అత్యంత ప్రభావితమైనవి
వైకల్యాలున్న పిల్లలు లేదా ప్రత్యేక అవసరాలు ఉన్న పిల్లలు అత్యంత నిర్లక్ష్యం చేయబడిన విభాగం. వారి కోసం చాలా తక్కువ ప్రత్యేక గృహాలు ఉన్నాయి మరియు దాదాపు అన్నీ ఎన్.జి.ఓ.లు మరియు ట్రస్టులచే నిర్వహించబడతాయి. కొద్దిమందికి ప్రభుత్వ మద్దతు లభిస్తుండగా, చాలా మంది ప్రజా దాతృత్వంపై మాత్రమే ఆధారపడతారు. ఈ గృహాలను నిర్వహించడం ఒక కఠినమైన సవాలుగా మారింది, ప్రత్యేకించి వారికి ప్రత్యేక సిబ్బంది, వైద్య సంరక్షణ, చికిత్సలు మరియు స్థిరమైన పర్యవేక్షణ అవసరం కాబట్టి.

ఈ పిల్లలు తరచుగా బలహీనమైన రోగనిరోధక శక్తితో బాధపడుతున్నారు, దీని వలన వారు తరచుగా అనారోగ్యాలకు గురవుతారు. తత్ఫలితంగా, అటువంటి గృహాలను నిర్వహించడానికి అయ్యే ఖర్చు గణనీయంగా ఎక్కువగా ఉంటుంది. కోవిడ్-19 లాక్‌డౌన్ సమయంలో విరాళాలు ఆగిపోయినప్పుడు, సందర్శకులు అదృశ్యమైనప్పుడు, కానీ పిల్లలను కుటుంబాలకు పంపలేకపోయారు లేదా హోమ్‌లను మూసివేయలేకపోయారు, ఎందుకంటే చాలా మంది పిల్లలు అనాథలు లేదా వదిలివేయబడ్డారు.

ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల తిరస్కరణ: తీవ్రమైన అన్యాయం
వారి కష్టాలను మరింత పెంచుతూ, ఎన్.జి.ఓ. నిర్వహించే హోమ్‌లలో నివసిస్తున్న వికలాంగులైన అనాథ పిల్లలకు ప్రభుత్వం ఎన్టీఆర్ భరోసా పెన్షన్‌లను విస్తరించడం లేదు. జి.ఓ. ఏం.యస్. నం. 43 తేదీ 13.06.2024 ప్రకారం, ప్రభుత్వం వికలాంగులకు నెలవారీ రూ. 6,000 పెన్షన్‌ను ప్రవేశపెట్టింది, ఇది వారి తల్లిదండ్రులు లేదా సంరక్షకుల ద్వారా వారి ఆహారం, చికిత్స మరియు సంరక్షణకు మద్దతు ఇవ్వడానికి ఉద్దేశించబడింది. అయితే, చైల్డ్ కేర్ సంస్థలలోని అనాథ వికలాంగ పిల్లలకు వారి తరపున దరఖాస్తు చేసుకోవడానికి తల్లిదండ్రులు లేదా సంరక్షకులు లేనందున వారికి ఈ ప్రయోజనం నిరాకరించబడింది. ఈ పరిపాలనా అంతరం సమాజంలో అత్యంత దుర్బలమైన పిల్లలపై తీవ్రమైన వివక్షకు దారితీసింది. అటువంటి అనాథ పిల్లలందరికీ సంబంధిత హోమ్‌లు లేదా నోడల్ విభాగాల ద్వారా ఎన్టీఆర్ భరోసా పెన్షన్‌లను మంజూరు చేయడానికి ప్రభుత్వం వెంటనే వీలు కల్పించాలి. ఈ పెన్షన్లు వారి సంరక్షణ మరియు శ్రేయస్సు కోసం నమ్మకమైన ఆర్థిక జీవనాధారాన్ని అందిస్తాయి.

ఆరోగ్య బీమా కవరేజ్‌లో వివక్షత
మరో స్పష్టమైన అసమానత ఆందోళన ఏమిటంటే ఆరోగ్య బీమా. 08.10.2025 తేదీ జి.ఓ. ఆర్.టి.నం. 685 ప్రకారం, ఎన్.జి.ఓ. హోమ్స్‌లో నివసించే అనాథలకు ప్రభుత్వం సంవత్సరానికి రూ. 2.50 లక్షల అమృత ఆరోగ్య పథకం కవరేజీని విస్తరించింది. అయితే, ఇది రూ. 5.00 లక్షల కంటే తక్కువ వార్షిక ఆదాయం ఉన్న సాధారణ పౌరులకు అందించే సంవత్సరానికి రూ. 25.00 లక్షల ఆరోగ్య బీమా కవరేజీ కంటే చాలా తక్కువ.

ఈ అసమానత తీవ్రంగా అన్యాయం. ప్రత్యేక అవసరాలు గల అనాథ పిల్లలకు మరింత ఇంటెన్సివ్ వైద్య సహాయం, తరచుగా ఆసుపత్రిలో చేరడం మరియు నిరంతర చికిత్సలు అవసరం - అందించిన కవరేజీ కంటే చాలా ఎక్కువ. ప్రభుత్వం వారికి పూర్తి రూ. 25.00 లక్షల ఆరోగ్య బీమా కవరేజీని విస్తరించడం అత్యవసరం.

# దివ్యాంగుల ముఖాల్లో నవ్వుల పువ్వులు చూడలేమా !

ఒక వ్యక్తి దీర్ఘ-కాలం పాటు శారీరక, మానసిక, మేధో లేదా స్పర్శ బలహీనతలు కలిగి సమాజంలో తమ సామర్థ్యాలను పూర్తిగా వినియోగించుకోవడంలో విఫలం కావడాన్ని "దివ్యాంగులు, అంగవైకల్యం కల వారు లేదా వికలాంగులు" వర్గంగా చూస్తారు.

ప్రపంచవ్యాప్తంగా 16 శాతం జనాభా వికలాంగులుగా జీవితాలను భారంగా గడుపుతున్నారు. ప్రపంచవ్యాప్తంగా 80 శాతం దివ్యాంగులు అభివృద్ధి చెందిన దేశాల్లోనే ఉన్నారని, వీరిలో 46 శాతం వయోవృద్ధులు ఉన్నట్లు తెలుస్తున్నది. ప్రతి ఐదుగురితో ఒక్క మహిళ, ప్రతి 10 మందిలో ఒక పిల్లాడు అంగవైకల్య వలయంలో చిక్కుకుంటున్నారు. దివ్యాంగుల్లో సగం మందికి వైద్య సదుపాయాలు అందడం లేదని, 70 శాతం మందికి వీల్‌చైర్ అవసరం ఉందని, 90 శాతం మందికి వినికిడి పరికరాలు అందవలసి ఉందని తేలింది. పౌర సమాజంలో దివ్యాంగులు నిరాదరణ, వివక్ష, చిన్న చూపు, చీదరింపు, అగౌరవం లాంటివని ఎదుర్కొంటున్నారు. వీరికి అందవలసిన గుర్తింపు, గౌరవం, మానవ హక్కులు, ఉద్యోగ ఉపాధులు , నాయకత్వ అవకాశాలు అందడం లేదు.

సమ్మిళిత సుస్థిర భవితకు దివ్యాంగులకు నాయకత్వ బాధ్యతలు:
దివ్యాంగుల సమస్యలను అధ్యయనం చేసిన ఐరాస-డబ్ల్యూహెచ్ఓ ప్రతి ఏట 03 డిసెంబర్‌న ప్రపంచ దేశాలు "అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం" జరుపుకోవడం ఆనవాయితీగా మారింది.

అంతర్జాత దినం - 2025 ఇతివృత్తంగా "దివ్యాంగుల ఉన్నతికి సమ్మిళిత సామాజికాభివృద్ధి" అనబడే అంశాన్ని తీసుకున్నారు. సామాన్య జనానికి సమానంగా దివ్యాంగులకు వైద్య ఆరోగ్య సంరక్షణ చర్యలు వేగం పుంజుకోవాలని, ఈ దిశగా ఐరాస పలు సూచనలు, సలహా సహాయాలను అందించడానికి ముందుకు రావడం హర్షదాయకం. వికలాంగులను గౌరవించడం, విద్య అందించడం, సాధికారతను శక్తివంతం చేయడం, మానవ హక్కులను పరిరక్షించడం, దివ్యాంగ విజేతలను సన్మానించడం లాంటివి ఈ వేదికపై చర్చించడం కొనసాగుతున్నది. ప్రపంచ దివ్యాంగుల్లో 56 శాతం మహిళలు, 44 శాతం పురుషులు ఉన్నారు. దివ్యాంగుల్లో 69 శాతం వరకు గ్రామీణ జనాభా మాత్రమే ఉండడం గమనించారు.

దివ్యాంగుల్లో విజేతలు :
భారత్‌లో దాదాపు 8 శాతం జనాభా వికాంగులుగా నమోదు అయ్యారు. దివ్యాంగుల్లో 21 రకాల వైకల్యాలు కనిపిస్తాయి. వీటిలో ముఖ్యమైనవిగా దృష్టి దోషం (అంధత్వం, మంద దృష్టి), వినికిడి లోపం (చెవుడు, వినికిడి మందగించడం), మాట్లాడలేక పోవడం (మూగతనం, మాటల్లో స్పష్టత కొరవడడం), నడక లోపం(లిప్రసీ చికిత్స పొందిన వారు, సెరిబ్రల్ పాల్సీ, మరగుజ్జు లోపం, కండరాల లోపం, ఆసిడ్ దాడి బాధితులు), మానసిక వైకల్యం, బహు అంగవైకల్యం, రక్త రుగ్మతలు(హిమోఫిలియా, తలసేమియా, సికిల్ సెల్ రుగ్మత), నరాల బలహీనత (మల్టిపుల్ స్లిరోసిస్, పార్కిన్‌సన్ వ్యాధి), ఇతర వైకల్యాలు వస్తాయి. దివ్యాంగుల్లో 20 శాతం నడక లోపం, 18.9 శాతం వినికిడి లోపం, 18.8 శాతం దృష్టి దోషం, 5.6 శాతం మానసిక వైకల్యం కలిగిన వారు ఉన్నారు. వైకల్యాన్ని జయించి విజేతలుగా నిలిచిన భారతీయ ప్రముఖుల్లో శాస్త్రీయ నాట్యకారిణి సుధా చంద్రన్ (నడక లోపం), సంగీత దర్శకుడు రవీంద్ర జైన్ (దృష్టి దోషం), టీవీ నిర్వాహకులు రామకృష్ణన్ (నడక లోపం), బ్యాడ్మింటన్ ఆటగాడు గిరీష్ శర్మ (నడక లోపం), క్రికెటర్ ప్రీతి శ్రీనివాసన్ (నడక లోపం), డాక్టర్ సత్యేంద్ర జైన్ (నడక లోపం), టెన్నీస్ క్రీడాకారుడు ప్రభు (నడక లోపం), స్కైడైవర్ విశ్వనాథన్ (నడక లోపం) పర్వతారోహకురాలు అరుణ సిన్హా (నడక లోపం)లాంటి పెద్దలు ఉన్నారు.

వికలాంగులకు ఉచిత ప్రయాణ సదుపాయాలు, ఉత్తమ జీవనశైలి అందించడం, అన్ని రంగాల్లో ప్రాధాన్యం ఇవ్వడం, ఉచిత విద్య, సామాజిక భద్రత, డిజిటల్ వనరుల అందుబాటు, సమాచార కల్పన, ఉచిత వైద్యం, దివ్యాంగుల హక్కుల సంరక్షణ, ఉచిత న్యాయ సేవలు, ఉద్యోగాల్లో తగిన రిజర్వేషన్లు లాంటి చేయూతను ఇవ్వడం ప్రభుత్వ పౌర సమాజ సనీస బాధ్యత అని తెలుసు కోవాలి. దివ్యాంగుల్లో ఆనందాల వెలుగులు చూడాలి. వికలాంగుల సేవలు దేశాభివృద్ధికి తోడ్పడాలి. దివ్యాంగుల్లో దైవత్వాన్ని దర్శించాలి. మేం ఉన్నామనే భరోసాను ఇవ్వాలి. వికలాంగుల ఆత్మవిశ్వాసాన్ని ఇనుమడింపజేయాలి. వారి వారి సామర్థ్యాలను బట్టి తగు అవకాశాలను కల్పించాలి. దివ్యాంగుల ముఖాలపై నవ్వుల పువ్వులు వికసించే విధం మానవ సమాజం స్పందించాలి.


-ఆచార్య బుర్ర మధుసూదన్ రెడ్డి
9949700037

# బిజినెస్

## సెన్సెక్స్ నిఫ్టీ నష్టంతో ముగింపు, ఆర్థిక మోస్తరు ప్రభావం



డిసెంబర్ 2, 2025 న భారత స్టాక్ మార్కెట్లు లాభాల బుకింగ్ మరియు విదేశీ పెట్టుబడిదారుల అమ్మకాలు కారణంగా తగ్గిపోయాయి. సెన్సెక్స్ 503 పాయింట్ల నష్టంతో 85,138 వద్ద ముగిసింది, నిఫ్టీ 143 పాయింట్ల కింద 26,032 వద్ద నిలిచింది. మధ్యస్థాయి సూచికలు కూడా తగ్గుముఖం పట్టాయి, నిఫ్టీ మిడ్‌క్యాప్ 0.22% తగ్గగా, నిఫ్టీ స్మాల్‌క్యాప్ 0.55% తగ్గింది. ఆర్థిక సేవల రంగం అత్యధిక నష్టాన్ని ఎదుర్కొంది, కానీ ఫార్మా మరియు హెల్త్‌కేర్ రంగాలు మెల్లగా పెరిగాయి. ప్రధాన స్టాక్‌లలో ఐసిఐసిఐ బ్యాంక్, రిలయన్స్ ఇండస్ట్రీస్, యాక్సిస్ బ్యాంక్, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్, ఎల్ అండ్ టి, పవర్ గ్రిడ్ వంటి కంపెనీలు నష్టానికి కారణమయ్యాయి, మరోవైపు ఆసియన్ పెయింట్స్, భారతి ఎయిర్టెల్, మారుతి సుజుకీ వంటి కంపెనీలు లాభాలతో ముగిశాయి. నిఫ్టీ 26,050%-%26,000 పరిధిలో కొనసాగుతూ రోజంతా కొంత ఒత్తిడి లో ఉండింది, సరైన కొనుగోలు లేకపోవడం వల్ల సూచిక దిగువకు దగ్గరగా ముగిసింది. మార్కెట్‌లో ప్రస్తుత అమ్మకపు ఒత్తిడి మరియు రూపాయి విలువ చారిత్రక తక్కువ స్థాయికి చేరడం, పెట్టుబడిదారుల మానసికతను ప్రభావితం చేసింది. అయితే, భారతీయ మార్కెట్లు నిర్మాణాత్మకంగా బలమైనవిగా కొనసాగుతున్నాయి, జిడిపి వృద్ధి మరియు డిఐఐ పెట్టుబడులు ఎఫ్ఐఐ అమ్మకాలను శీఘ్రంగా నిగ్రహిస్తున్నాయి. మధ్యకాలం మరియు దీర్ఘకాల విధానం లాభదాయకంగా ఉంది, మంచి పెద్ద కంపెనీలలో దిగువ ధరల వద్ద కొనుగోలు చేయడం సూచించబడింది. ఆర్‌బిఐ డిసెంబర్ విధానంపై పెట్టుబడిదారులు కూడా సానుకూల ప్రతిక్రియల కోసం వేచి ఉన్నారు. విభాగాల పరంగా పరిశీలిస్తే, ఫైనాన్షియల్ సర్వీసెస్ రంగం 0.9% తగ్గుతూ ప్రధాన నష్టగ్రాహకంగా నిలిచింది, రసాయన, బ్యాంక్, మెటల్, కంస్యూమర్ డ్యూరబుల్స్, ఎఫ్ఎంసిజి, ఐటి, ఆటో, ఆయిల్ %& గ్యాస్ రంగాలు కూడా నష్టంలో ముగిశాయి. మరోవైపు ఫార్మా మరియు హెల్త్‌కేర్ రంగాలు కొంత మేర లాభంలో కొనసాగాయి. మార్కెట్‌లో మొత్తం 3,114 స్టాక్‌లలో 2,034 స్టాకులు నష్టంలో, 976 లాభంలో, 104 స్టాకులు స్థిరంగా ఉండగా, మార్కెట్ సారూప్యత ప్రతికూలంగా నిలిచింది. కొత్త పెట్టుబడుల అవకాశాల పరంగా, కొన్ని కంపెనీలు విశేష ప్రదర్శన కనబరిచాయి. ఉదాహరణకు సన్ ఫార్మా అడ్వాన్స్‌డ్ రీసెర్చ్ స్టాక్ 20% పైగా పెరిగింది, హిటాచీ ఎనర్జీ ఇండియా షేర్ ధర చారిత్రక గరిష్ఠ స్థాయికి చేరింది. ఇలాంటి ప్రదర్శనలు, బలమైన వ్యాపార అవగాహన మరియు ప్రాముఖ్యమైన పరిశ్రమ అవకాశాలు భారత స్టాక్ మార్కెట్‌లో ఉన్న తాత్కాలిక ఒత్తిడి మధ్య కూడా పెట్టుబడిదారుల విశ్వాసాన్ని ఉంచుతున్నాయి.

## అమృతసర్‌లో మారియట్ ద్వంద్ బ్రాండ్ హోటళ్ల ఘన ఆరంభం



మారియట్ బాన్‌వాయ్ పోర్ట్‌ఫోలియోలోని మారియట్ ఎగ్జిక్యూటివ్ అపార్ట్‌మెంట్స్ మరియు షెరాటన్ రాసిన ఫోర్ పాయింట్స్ హోటళ్లు అమృతసర్‌లో ద్వంద్-బ్రాండ్ రూపంలో ప్రారంభమై నగర ఆతిథ్య రంగానికి నూతన ఊపును తీసుకువచ్చాయి. నగర హృదయంలో ఉన్న ఈ సమగ్ర సముదాయం యాత్రికులకు వ్యాపార, వినోద, దీర్ఘకాలిక నివాస అవసరాలకు తగిన సౌకర్యాలను ఒకే అంతస్తులో అందిస్తుంది. ఎగ్జిక్యూటివ్ అపార్ట్‌మెంట్స్‌లో 59 విశాలమైన స్టూడియోలు, ఒక బెడ్‌రూమ్, రెండు బెడ్‌రూమ్ అపార్ట్‌మెంట్లు పూర్తి కిచెనెట్, లివింగ్, డైనింగ్ స్థలాలతో హోమ్-అవే-ఫ్రం-హోమ్ అనుభవాన్ని కల్పిస్తాయి. ఫోర్ పాయింట్స్ బై షెరాటన్‌లో 124 ఆధునిక గదులు, ఉత్తమ బ్రూలు స్థానిక క్రాఫ్ట్ బీర్ అనుభవం, అలాగే రెండు బ్రాండ్లకు ఉమ్మడిగా కిచెన్ 1574, టాన్ చి, ది ఒక్ బార్ వంటి రుచికరమైన రెస్టారెంట్లు, వెల్‌నెస్ సెంటర్, అవుట్‌డోర్ పూల్ మరియు 12,930 చదరపు అడుగుల ఈవెంట్ స్థలాలు అందుబాటులో ఉన్నాయి. గోల్డెన్ టెంపుల్, జలియన్‌వాలా బాగ్ వంటి ప్రధాన స్థలాలకు సమీపంగా ఉన్న ఈ హోటళ్లు అమృతసర్ యొక్క సంప్రదాయం, ఆతిథ్యాన్ని ఆధునిక సౌకర్యాలతో కలిపి వాణిజ్య, కుటుంబ, బిజినెస్ మరియు దీర్ఘకాలిక అతిథులకు గుర్తుండిపోయే అనుభవాన్ని అందించేందుకు రూపుదిద్దుకున్నాయి.

## ఎయు బ్యాంక్‌కి రణబీర్-రష్మిక కొత్త బ్రాండ్ అంబాసడర్లు



యూనివర్సల్ బ్యాంక్‌గా మారే ప్రయాణాన్ని వేగవంతం చేస్తూ, భారతదేశంలో అతిపెద్ద స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ అయిన ఎయు ఎస్.ఎఫ్.బి. రణబీర్ కపూర్ మరియు రష్మిక మందన్నాను తన బ్రాండ్ అంబాసిడర్లుగా నియమించింది. దేశవ్యాప్త గుర్తింపు ఉన్న ఈ ఇద్దరు నటుల ద్వారా నగర, మెట్రో మరియు 'బేవర్ భారత్' మార్కెట్లలో బ్యాంక్‌పై విశ్వాసం, ఆకర్షణ, ప్రాధాన్యత పెరుగుతుందని ఎయు భావిస్తోంది. రణబీర్ యొక్క బహుముఖ ప్రతిభ, విశ్వసనీయత నగర ప్రొఫెషనల్స్‌తో అనుసంధానాన్ని బలపరచగా, రష్మిక సహజత్వం, యువతతో ఉన్న అనుబంధం దక్షిణ సహా దేశవ్యాప్తంగా విస్తృత స్పందనను తీసుకువస్తుంది. ఈ భాగస్వామ్యం సేవింగ్స్, కరెంట్ అకౌంట్లు వంటి ప్రధాన ఉత్పత్తులపై కస్టమర్ నమ్మకాన్ని పెంచడమే కాకుండా, సమగ్ర 360-డిగ్రీ మీడియా ప్రచారం ద్వారా ఎయు బ్యాంక్ వేగంగా విస్తరిస్తున్న ఉనికి, సేవా నాణ్యత, కస్టమర్ కేంద్రంగా ఉన్న దృక్పథాన్ని ప్రతిబింబించనుంది. బ్యాంక్ సిఇఒ సంజయ్ అగర్వాల్ ఈ భాగస్వామ్యం తమ వృద్ధి దశను వేగవంతం చేస్తుందన్నారు. రణబీర్ మరియు రష్మిక ఇద్దరూ ఎయు బ్యాంక్ కస్టమర్-కేంద్రిత దృష్టికోణం, నమ్మకమైన సేవలను ప్రశంసిస్తూ ఈ ప్రయాణంలో భాగమవడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు.

## సంగం 2025లో భారతీయ జ్ఞాన పరంపరకు ఘన వందనం



ది క్రీక్ ప్లానెట్ స్కూల్ – వీసన్ క్యాంపస్‌లో "భారతీయ జ్ఞాన పరంపర – విజయవిజేతల పఠనము & దశాబ్దం పాటు ఉన్నతత" థీమ్‌తో జరిగిన సంగమ 2025 సాంస్కృతిక వేడుకలు పిపి నుండి 5వ తరగతి విద్యార్థుల ప్రతిభతో అద్భుతంగా సాగాయి. గార్డ్ ఆఫ్ హానర్‌తో ప్రారంభమైన ఈ వేడుకకు ముఖ్య అతిథిగా మాజీ ఎస్పీ మరియు సైబర్ ఫోరెన్సిక్స్ డైరెక్టర్ డా. రామమోహన్ హాజరై, జ్ఞానం, నైతికత, విలువలతో ఎదిగే విద్యార్థులే దేశ భవిష్యత్తుకు ఆధారం అని అన్నారు. దీపప్రజ్వలన, అహ్వాన నృత్యం అనంతరం చిన్నారుల 'జ్యూమ్స్ టు బ్లాసమ్స్', 'ఎడ్యూ స్క్రిప్ట్', 'జంగిల్ గ్రూవ్', 'ఫైవ్ ఎలిమెంట్స్', 'ఫ్రమ్ గురుకుల్ టు గూగుల్', 'రిథమ్ అండ్ రిథమ్స్' వంటి ఆకర్షణీయ నృత్యాలు, నాటికలు ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేశాయి. ప్రిన్సిపాల్ బి.దమారాణి వార్షిక నివేదిక 2024ను సమర్పించగా, అకడమిక్ హెడ్ డాక్టర్ జయశ్రీ నాయర్, డైరెక్టర్ బొల్లినేని సీనయ్య, వైస్ ఛైర్మన్ పందు రంగ రావు, అకడమిక్ అడ్వైజర్ ప్రతిమ సింహా తమ ప్రేరణాత్మక సందేశాలతో విద్య, విలువలు, భవిష్యత్ నైపుణ్యాలపై ముఖ్య ఆలోచనలు పంచుకున్నారు. పాఠశాల పదేళ్ల ప్రయాణం, విద్యార్థుల సమగ్ర అభివృద్ధి, భారతీయ సంస్కృతిసారాన్ని ప్రతిబింబించిన ఈ వేడుక అందరినీ ఆకట్టుకుంది.

## హైదరాబాద్‌లో 'ఇండియా డ్రీమ్' సంగీత యాత్ర ఘన ఆరంభం




ఉస్తాద్ జాకిర్ హుస్సేన్ ప్రతిష్ఠ, ప్రేరణకు అర్పణగా ఆర్ఎన్‌హెచ్ సమర్పిస్తున్న 'ఇండియా డ్రీమ్ – వన్ రూట్, ఇన్ఫినిట్ మెలడీస్' సంగీత ప్రయాణం, సితార్ మాంత్రికుడు నిలాద్రి కుమార్ సృష్టించిన వినూత్న సంగీత ప్రపంచంతో డిసెంబర్ 7, 2025న శిల్పకళా వేదికలో ప్రేక్షకులను మంత్ర ముగ్ధులను చేయడానికి సిద్ధమైంది. ముంబై ఎన్ఎంఎసిసిలో అద్భుత విజయంతో ప్రారంభమైన ఈ కాన్సర్ట్, భారతీయ సంగీత పరిణామాన్ని ప్రాచీన రాగాల నుండి ఆధునిక స్వరాల వరకు ఒకే వేదికపై ఆవిష్కరించే భావోద్వేగ ప్రయాణం. నిలాద్రి కుమార్ సితార్, విప్లవాత్మక జితార్ వాయిద్యాలతో పాటు సత్యజిత్ తల్వాల్కర్, ఆర్కో లో ఫెర్నాండెస్, సమ్మిత్ చట్టర్జీ, శిఖర్ నాద్ ఖురేషీ, ష్యామిత్ మజుందార్ వంటి దేశంలోని అగ్రగామి సంగీత విద్వాంసులు కలిసి ప్రత్యేక సంగీత అనుభూతిని పంచుకుంటారు. ఇందులో ప్రత్యేక ఆకర్షణగా, నిలాద్రి – జాకిర్ హుస్సేన్ అనుబంధానికి అంకితమైన నివాళి భాగం ఉంటుంది, భారతీయ సంగీత ప్రపంచంలో అపూర్వమైన ఈ ఇద్దరు కళాకారుల సమన్వయాన్ని స్మరించుకునే భావోద్వేగ క్షణాలు ప్రేక్షకులను అలరిస్తాయి. ఐదో తరానికి సంతతి సితార్ విద్వాంసుడు నిలాద్రి కుమార్ తన గురువైన కార్తిక్ కుమార్ నుండి పొందిన సంప్రదాయాన్ని ఆధునిక వినూత్నతతో మేళవిస్తూ, భారతీయ సంగీతానికి కొత్త దిశలను చూపించిన ప్రస్థానం ఈ కార్యక్రమానికి ప్రధానమైన ఆత్మ. "ఇండియా డ్రీమ్" సంగీత కథనం భారతీయత, వారసత్వం, పరిణామం, సృజనాత్మకతల సమ్మేళనంగా నిలిచే ఈ విశిష్ట వేడుకకు టికెట్లు బుక్‌మైషోలో అందుబాటులో ఉన్నాయి. ఈ ప్రదర్శనలోని ప్రతి విభాగం భారతదేశ కళాత్మక వారసత్వం యొక్క విభిన్న అధ్యాయాన్ని ఆవిష్కరిస్తుంది, వారసత్వం, ఆవిష్కరణ, భక్తి మరియు పునరుజ్జీవాన్ని జరుపుకుంటుంది. నిలాద్రి యొక్క అద్భుతమైన సితార్ మరియు సంచలనాత్మక జితార్ దాని ప్రధాన భాగంలో, ఈ కచేరీ భారతీయ సంగీతం యొక్క గతం మరియు భవిష్యత్తు శక్తివంతమైన సామరస్యంలో కలిసి జీవించే సోనిక్ ప్రపంచాన్ని సృష్టిస్తుంది. భారతదేశపు అత్యుత్తమ సంగీతకారుల అద్భుతమైన సమిష్టి మద్దతుతో, ఇంతకు ముందు చూడని విధంగా విస్తరిస్తున్న, బహుళ-స్థాయి సంగీత అనుభవాన్ని అల్లుతుంది.

## ఫ్యాన్లి ఎంటర్టైన్మెంట్ ప్రారంభం: అభిమానులకు నూతన అనుభవం




చెన్నైలో ఘనంగా నిర్వహించిన కార్యక్రమంలో ఫ్యాన్లి ఎంటర్టైన్మెంట్ లాంచ్ జరిగింది. ప్రముఖ భారతీయ నటుడు మరియు నిర్మాత శివకార్తికేయన్, పద్మ భూషణ్ పురస్కార గ్రహీత పుల్లెల గోపీచంద్, ప్రపంచ చెస్ చాంపియన్ గుకేష్ మరియు ఉబర్ సీనియర్ డైరెక్టర్ మనికందన్ థంగరత్నం పాల్గొని ఈ సరికొత్త ప్లాట్‌ఫామ్‌ను ప్రారంభించారు. ఫ్యాన్లి అనేది అభిమానులు మరియు తారలు నేరుగా, సురక్షిత, మరియు సానుకూల వాతావరణంలో సంబంధం పెట్టుకునే ఒక వినూత్న డిజిటల్ ప్లాట్‌ఫామ్. ఫ్యాన్లి ద్వారా అభిమానులు తమ తారల నుండి ప్రత్యేక కంటెంట్ పొందగలరు, వ్యక్తిగత అప్‌డేట్లు, మెర్చండైజ్, ప్రత్యేక కార్యక్రమాల్లో పాల్గొనవచ్చు. ఎఐ ఆధారిత 'సెంటిమీటర్' సాంకేతికత ద్వారా నెగటివిటీ తొలగించబడుతుంది మరియు సానుకూల ప్రవర్తనను ప్రోత్సహిస్తుంది. ఈ ప్లాట్‌ఫామ్ అభిమానులకు తారలతో నేరుగా సంబంధం కలిగించడంతో పాటు, వారిని ప్రేరేపించి, కలలు నెరవేర్చే అవకాశాలను కూడా అందిస్తుంది. సేవలతో పాటు, ఫ్యాన్లి దృఢమైన క్లౌడ్-నేటివ్ సాంకేతికతతో నిర్మించబడింది, తద్వారా భవిష్యత్తులో ఎంటర్టైన్మెంట్ ప్లాట్‌ఫామ్‌గా ఇది నిలిచేలా ఉంది. అభిమానులు మరియు తారలు ఒక క్యూబర్, సురక్షిత, మరియు రియల్‌టైమ్ కమ్యూనికేషన్ వేదికలో మమేకం అవుతారు. ఫ్యాన్లి భారతీయ వినూత్నతను, అభిమానుల ప్రేరణను, మరియు సానుకూల సోషల్ ఎంగేజ్మెంట్‌ను కొత్త స్థాయికి తీసుకెళ్తుంది. ఫ్యాన్లి ఎంటర్టైన్మెంట్ ప్రత్యేకతగా అభిమానుల మరియు తారల మధ్య నేరుగా, వ్యక్తిగతంగా సంబంధం ఏర్పరిచే అవకాశాన్ని ఇస్తుంది. తారలు ప్రత్యేక కంటెంట్, షౌటౌట్లు, మరియు ఫ్యాన్ క్లబ్ కార్యక్రమాల ద్వారా అభిమానులతో సమూలంగా పాల్గొంటారు. అభిమానులు ఈ ఇన్‌స్టాంట్ ఇంటరాక్షన్ ద్వారా తమ అభిమాన తారల నుండి ప్రేరణ పొందుతూ, సానుకూల ప్రవర్తనకు రివార్డ్ కూడా పొందుతారు. అలాగే, ఫ్యాన్లి సురక్షిత, క్యూట్, మరియు ఆధునిక ఎఐ-సహాయంతో వేదికను అందిస్తుంది, ఇక్కడ హానికరమైన లేదా నెగటివ్ కంటెంట్‌ను తొలగించి, ప్రొస్కెక్టివ్ ఫ్యాన్ ఎంగేజ్మెంట్‌ను ప్రోత్సహిస్తుంది. ఈ విధంగా, అభిమానులు తమ భావాలను సానుకూలంగా వ్యక్తీకరించవచ్చని, తారలతో నిజమైన మరియు ప్రభావవంతమైన సంబంధాలను నిర్మించవచ్చని ఫ్యాన్లి నిర్ధారిస్తుంది.

## హ్యుందై డిసెంబర్ డిలైట్ క్యాంపెయిన్ ప్రారంభం




హ్యుందై మోటార్ ఇండియా లిమిటెడ్ కొత్త 'డిసెంబర్ డిలైట్' క్యాంపెయిన్‌ను ప్రారంభించింది, ఇది సంవత్సరాంత ప్రత్యేక ఆఫర్లు మరియు వినియోగదారులకు ఆనందాన్ని పంచే లక్ష్యంతో రూపొందించబడింది. ఈ కార్యక్రమం ద్వారా హ్యుందై కార్ల కొనుగోలుపై రూ. 1,00,000 వరకు ప్రత్యేక బెనిఫిట్లు అందిస్తున్నట్లు ప్రకటించారు. క్యాంపెయిన్ వినియోగదారుల విశ్వాసానికి కృతజ్ఞతలు తెలుపుతూ, వారిని కొత్త సంవత్సరంలో హ్యుందై కారుతో ప్రయాణం ప్రారంభించడానికి ప్రేరేపిస్తుంది. క్యాంపెయిన్ యొక్క ముఖ్య ఆకర్షణగా ఒక సజీవ టీవీసీ రూపొందించబడింది, ఇందులో సంవత్సరాంత ఆఫర్ల ఉల్లాసం మరియు ప్రేమతో నిండిన క్షణాలను పంచుకునే ఆనందాన్ని చూపుతుంది. ఉత్సాహభరితమైన ఫ్యామిలీ వినియోగదారులకు ఆఫర్లు త్వరితగతిన లభిస్తున్నందున సానుకూల, ఉత్సాహభరిత అనుభూతిని అందిస్తున్నాయి. ప్రతి కొనుగోలు వినియోగదారుల కోసం ఒక ప్రత్యేకమైన, సంతృప్తికరమైన నిర్ణయమవుతుంది అని క్యాంపెయిన్ ద్వారా తెలియజేస్తున్నారు. క్యాంపెయిన్‌లో ప్రత్యేక సంవత్సరాంత లాభాల పరిధిలో ఆకర్షణీయ ఎక్స్ఛేంజ్ ఆఫర్లు, కార్పొరేట్ మరియు ప్రభుత్వ ఉద్యోగుల కోసం ప్రత్యేక ఆఫర్లు, మరియు వినియోగదారుల సౌకర్యాన్ని కేంద్రంగా ఉంచిన కొత్త కార్యక్రమాలు ఉన్నాయి. వీటిద్వారా వినియోగదారులు కొనుగోలు ప్రయాణంలో మరింత ఆనందాన్ని పొందుతారు, మరియు హ్యుందై బ్రాండ్ అనుభవాన్ని మరింత విలువైనదిగా మార్చే ప్రయత్నం జరుగుతోంది.

## అమేజాన్ నౌ విస్తరణ, రెండు కొత్త కేంద్రాలతో ప్రారంభం




అమేజాన్ నౌ తన అల్ట్రా-ఫాస్ట్ డెలివరీ సేవలను బలపరిచే ప్రయత్నంలో రోజుకు రెండు కొత్త మైక్రో-ఫుల్ ఫిల్మెంట్ కేంద్రాలను ప్రారంభించింది. బెంగళూరు, ఢిల్లీ మరియు ముంబైలలోని మరిన్ని కస్టమర్లు ఇప్పుడు తమ నిత్యావసరాలను కేవలం 10 నిమిషాల్లో పొందగలుగుతారు. ఈ కేంద్రాల ద్వారా కిరాణా, పర్సనల్ కేర్, ఎలక్ట్రానిక్స్, చిన్న ఉపకరణాలు, బేబీ ఉత్పత్తులు, పెట్ సప్లైస్ వంటి విస్తృతమైన ఉత్పత్తులను ఒకే చోట అందించడం సులభమవుతుంది. ఈ ఏడాది చివరికి అమేజాన్ నౌ 300 మైక్రో-ఫుల్ ఫిల్మెంట్ కేంద్రాలను పూర్తి చేయడం లక్ష్యంగా పెట్టుకుంది. కేంద్రాలు హైపర్ లోకల్ డిమాండ్ ఆధారంగా రూపొందించబడి, కస్టమర్ల సమీపంలో ఉత్పత్తులను ఉంచి భద్రతతో మరియు వేగవంతంగా డెలివరీ అందించగలవు. ఈ విధంగా, కేవలం నిమిషాల్లోనే ఆర్డర్ నుండి ఇంటి తలుపు వరకు నిరంతర అనుభవాన్ని వినియోగదారులకు అందిస్తోంది. సమీర్ కుమార్, కంట్రీ మేనేజర్, అమేజాన్ ఇండియా మాట్లాడుతూ, "అమేజాన్ నౌకి కస్టమర్ల నుండి వచ్చిన ప్రతిస్పందన బీజ చాలా ఉత్సాహపరిచింది. వేగవంతమైన మరియు విశ్వసనీయ డెలివరీ ద్వారా మరిన్ని వినియోగదారులకు తమ నిత్యావసరాలను సులభంగా అందించడం మా ప్రధాన లక్ష్యం. రాబోయే నెలల్లో ఇతర పట్టణాలకూ ఈ సర్వీస్ విస్తరించబడుతుంది" అన్నారు. అమేజాన్ వారి అత్యంత వేగవంతమైన డెలివరీ సేవల విక్రేతల నుండి రోజువారీ నిత్యావసర వస్తువుల విస్తృత ఎంపికను, కంపెనీ యొక్క భద్రత, నిజాయితీ మరియు విశ్వసనీయత యొక్క ఉన్నత ప్రమాణాలతో కలుపుతుంది. అమేజాన్ నౌ బెంగళూరు, ఢిల్లీ మరియు ముంబయిలలో మరిన్ని పొరుగు ప్రాంతాలకు విస్తరించడం కొనసాగిస్తోంది. రాబోయే నెలల్లో ఇతర పట్టణాలకు కూడా విస్తరించే ప్రణాళికలు చేసింది. మీ పిన్ కోడ్ లో ఈ సర్వీస్ ఉపలబ్ధం గురించి తనిఖీ చేయడానికి, Amazon.in యాప్ ను సందర్శించండి మరియు ఎగువ బ్యానర్ పై '10 నిమిషాలు' ఐకాన్ ను చూడండి.

## ఆడీ ఇండియా వినియోగదారులను ముందుగా ఉంచే విధానం




ఆడీ ఇండియా తన వినియోగదారుల అనుభవాన్ని సులభం, భరోసా మరియు ఆందోళన రహితంగా మార్చేందుకు కొత్త కార్యక్రమాలను ప్రారంభించింది. ఇందులో హోమ్ ఇచ్చిన వైబ్స్, పొడిగించిన వారంటీ, మరియు ఆడీ క్లబ్ వంటి కార్యక్రమాలు ఉన్నాయి. హోమ్ ఇచ్చిన తిరిగి కొనుగోలు ద్వారా కస్టమర్లకు వారి వాహన భవిష్యత్ విలువకు భరోసా ఇవ్వబడుతుంది, దీని ద్వారా లగ్జరీ కారు కొనుగోలులో ఆర్థిక భయాలను తొలగించడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో 3 సంవత్సరాల లేదా 45,000 కిమీ తర్వాత 60% ఎక్స్-షోరూమ్ ధర, 4 సంవత్సరాల లేదా 60,000 కిమీ తర్వాత 50% ధర గ్యారంటీ ఇవ్వబడుతుంది. పొడిగించిన వారంటీ కార్యక్రమం వాహనానికి 10 సంవత్సరాల దాకా అన్ని తయారీ లోపాలను కవర్ చేస్తుంది మరియు 2,00,000 కిమీ వరకు మైలేజ్ రక్షణను అందిస్తుంది. ఈ ప్రోగ్రాం కొత్త వాహనానికి డెలివరీ సమయంలో లేదా ప్రస్తుత వారంటీ ముగియడానికి ముందే ప్రారంభించవచ్చు. ఆడీ డ్రైవ్ ష్యూర్ కార్యక్రమం డ్రైవింగ్ నైపుణ్యాలు, భద్రత, సాంకేతిక అవగాహనను పెంపొందించే ప్రత్యేక శిక్షణ కార్యక్రమంగా ఉంటుంది. ఇది వినియోగదారులకు అన్ని రకాల రోడ్లలో భద్రంగా, నైపుణ్యంతో వాహనాన్ని నడిపేలా తయారు చేస్తుంది. ఈ మూడు కార్యక్రమాలు కలిసి వినియోగదారుల అనుభవాన్ని ఎల్లప్పుడూ సౌకర్యవంతం చేస్తూ, ఆడీ బ్రాండ్‌లో నమ్మకం, భద్రత, మరియు కస్టమర్ సంతృప్తికి కొత్త ప్రమాణాలను ఏర్పరిచాయి. ఈ విధంగా ఆడీ ఇండియా లగ్జరీ కార్ల రంగంలో వినియోగదారులను ముందుగా ఉంచుతూ, వారి ఆత్మవిశ్వాసాన్ని, భద్రతా చైతన్యాన్ని మరియు అనుభవాన్ని మరింత పెంచుతోంది.

## మహీంద్రా నవంబర్ 2025లో భారీ వాహన అమ్మకాలు



మహీంద్రా అండ్ మహీంద్రా లిమిటెడ్ ఈ సంవత్సరం నవంబర్‌లో మొత్తం 92,670 వాహనాలను అమ్మినట్లు ప్రకటించింది, ఇది గత ఏడాది కంటే 19% వృద్ధి. వినియోగదారుల వాహనాల విభాగంలో 56,336 యుటిలిటీ వాహనాలు అమ్మకానికి వెళ్లాయి, ఇది 22% వృద్ధితో మొత్తం 57,598 వాహనాలు, ఎగుమతులను కలుపుకుని. కమర్షియల్ వాహనాల స్థానిక అమ్మకాలు 24,843 గా నమోదయ్యాయి, 17% వృద్ధితో. కంపెనీ, ఎలక్ట్రిక్ ఆరిజిన్ ఎస్‌యూవీల ఒక సంవత్సరం పూర్తి కావడాన్ని జరుపుకుంటూ, భారత్‌లోని మొదటి అసలు ఎలక్ట్రిక్ ఆరిజిన్ 7-సీటర్ ఎస్‌యూవీ ఎక్స్ఈవి 9ఎస్ మరియు ఫార్ములా ఇ-థీమ్ స్పెషల్ ఎడిషన్ ఎస్‌యూవీ బిఇ 6 ను ప్రారంభించింది. ఈ విజయాలతో మహీంద్రా స్థానిక మరియు అంతర్జాతీయ మార్కెట్లో దృఢమైన వృద్ధి సాధించి, విభాగాలన్నింటిలో తమ నాయకత్వాన్ని కొనసాగిస్తోంది.

## హిందుస్థాన్ పవర్‌కు ఎస్.ఇ.సి.ఐ.పెద్ద ప్రాజెక్ట్‌లో కీలక విజయం

HINDUSTAN POWER

హిందుస్థాన్ పవర్ ఎస్.ఇ.సి.ఐ.నుండి 150 మెగావాట్ కాంట్రాక్టెడ్ సామర్థ్యంతో కూడిన సోలార్ మరియు బ్యాటరీ ఎనర్జీ స్టోరేజ్ ప్రాజెక్టును గెలుచుకోవడం ద్వారా భారత పునరుత్పాదక శక్తి రంగంలో మరో ముఖ్య మెట్టుపై నిలిచింది. ఈ ప్రాజెక్ట్‌లో సుమారు 300 మెగావాట్ల సోలార్ వ్యవస్థలు, 300 మెగావాట్ల బ్యాటరీ స్టోరేజ్ సిస్టమ్‌లను ఏర్పాటు చేయాల్సి ఉండగా, సంస్థ చైర్మన్ రతుల్ పురి, భవిష్యత్తు శక్తి మౌలిక వసతుల్లో కీలకంగా నిలిచే స్టోరేజ్-ఆధారిత పునరుత్పాదక ఆస్తుల నిర్మాణంపై కంపెనీ దృష్టిని స్పష్టం చేశారు. ఎస్ఈసిఐ%-%ఐఎస్‌టిఎస్%-%ఎక్స్ఎక్స్ టెండర్ కింద టారిఫ్-ఆధారిత పోటీ బిడ్డింగ్, %ఇ%-రివర్స్ ఆక్షన్ ప్రక్రియల ద్వారా దక్కిన ఈ ప్రాజెక్ట్, పీక్ అవర్స్‌లో పవర్ మేనేజ్మెంట్‌ను మెరుగుపరచటానికి, గ్రిడ్ స్థిరత్వాన్ని పెంచటానికి తోడ్పడనుంది. ఉప్రాంతంగా, ఉత్తర ప్రదేశ్‌లో 435 మెగావాట్లు, అస్సాంలో 100 మెగావాట్ల సోలార్ మరియు 100 మెగావాట్ల బ్యాటరీ స్టోరేజ్, బీహార్‌లో 120 మెగావాట్ల స్టోరేజ్, అలాగే ఎన్.జె.వి.ఎన్. కోసం 100 మెగావాట్ల సోలార్%-%200 మెగావాట్ల స్టోరేజ్ వంటి ప్రాజెక్టులతో దేశవ్యాప్తంగా తమ దీర్ఘకాలిక పోర్ట్‌ఫోలియోను బలోపేతం చేస్తూ, సస్టైనబిలిటీ, ఎనర్జీ సెక్యూరిటీ లక్ష్యాలకు హిందుస్థాన్ పవర్ మద్దతు అందిస్తోంది.

## సేల్స్‌ఫోర్స్ ఇండియా గ్రోత్, ఏజెంటిక్ ట్రాన్స్‌ఫర్మేషన్‌పై దృష్టి




సేల్స్‌ఫోర్స్ ఇండియా 2025 ఆర్థిక సంవత్సరంలో 47% వృద్ధితో ₹13,384.5 కోట్ల ఆదాయం నమోదు చేస్తూ భారత్‌లో తన స్థిరమైన అభివృద్ధిని కొనసాగిస్తోంది. దేశంలో 14,000+ ఉద్యోగులు, 3.9 మిలియన్ల ట్రెయిల్హెడ్ సభ్యులతో, సేల్స్‌ఫోర్స్ డిజిటల్ మరియు ఎఐ ఆధారిత పరిష్కారాల కోసం భారత సంస్థలకు విశ్వసనీయ భాగస్వామిగా నిలుస్తోంది. ఏజెంట్‌ఫోర్స్ 360 ప్లాట్‌ఫామ్ ద్వారా ఏజెంటిక్ ఎంటర్‌ప్రైజ్ మోడల్‌ను అవిష్కరించి, ఎఐ ఏజెంట్లు మరియు మానవులు కలిసి సాంకేతిక పరిష్కారాలను అందిస్తూ, వ్యాపారాలకు ROI సాధనలో సహాయపడుతోంది. ఎయిర్ ఇండియా, టాటా స్కై, టాటా కన్స్యూమర్ ప్రొడక్ట్స్, బంధన్ బ్యాంక్ వంటి ప్రముఖ సంస్థలు సేల్స్‌ఫోర్స్ సొల్యూషన్స్‌ను వినియోగించి వినియోగదారుల విజయాలను నడిపిస్తున్నాయి. 2025లో మాత్రమే 75,000 మంది విద్యార్థులు డిజిటల్, ఎఐ నైపుణ్యాలను పొందేలా సేల్స్‌ఫోర్స్ నైపుణ్య కార్యక్రమాలు నిర్వహించింది. సోషల్ ఇంపాక్ట్‌లో కూడా $10 మిలియన్ల విరాళాలు, 6,64,000+ స్వచ్ఛంద గంటల సేవలు, 800+ విద్య, నాన్‌ప్రాఫిట్ సంస్థలకు సాంకేతిక మద్దతు అందిస్తూ, సేల్స్‌ఫోర్స్ భారత వ్యాపార, సామాజిక వృద్ధికి సపోర్ట్ చేస్తుంది.

## టాటా ఆటోకంప్ ఐఎసి స్వీడన్‌ను కొనుగోలు చేసింది



టాటా ఆటోకంప్ సిస్టమ్స్ లిమిటెడ్ ఐఎసి స్వీడన్ ఆస్తులను విజయవంతంగా పొందింది, తద్వారా ఈ సంస్థ ఆర్టిఫెక్స్ సిస్టమ్స్ ఎబిగా మళ్లీ బ్రాండ్ చేయబడుతుంది. ఈ కొనుగోలు ద్వారా టాటా ఆటోకంప్ యొక్క యూరోప్‌లో స్థానం బలోపేతం అవుతుంది మరియు ప్యాసింజర్ మరియు వాణిజ్య వాహనాల ప్రధాన యూరోపియన్ ఓఈఎంలతో భాగస్వామ్యాలను మరింత పెంచుతుంది. ఈ వినిమయ రెండు సంస్థల ప్రత్యేక నైపుణ్యాలను కలిపి, ప్రీమియం ఆటోమోటివ్ అంతర్గత మరియు బయటి సిస్టమ్‌లో ఆధునిక ఉత్పత్తి, డిజైన్ పెయింటింగ్ మరియు అసెంబ్లీ సామర్థ్యాలను పెంచుతుంది. టాటా ఆటోకంప్ వైస్ చైర్మన్ అరవింద్ గోయెల్ మరియు ఎండీ & సీఈఓ మనోజ్ కోలేహాట్కర్ ప్రకారం, ఈ భాగస్వామ్యం గ్లోబల్ ఫుట్‌ప్రింట్ పెంపు, కస్టమర్లకు అధిక విలువ అందించడం, మరియు ఆర్టిఫెక్స్ బ్రాండ్‌ను స్టోరేజీయా, ఇంటీరియర్ సిస్టమ్స్ సహా ఒక సమగ్ర ఐడెంటిటీ కింద బలోపేతం చేయడంలో కీలకమని చెప్పారు. భారత మరియు స్వీడన్ దౌత్య అధికారులు కూడా ఈ వినిమయ ప్రాంతీయ ఆర్థిక వృద్ధికి, ఉద్యోగాలను రక్షించడానికి, మరియు యూరోపియన్ ఆటోమోటివ్ సిస్టమ్‌లో స్థిరత్వాన్ని కల్పించడంలో కీలకమని పేర్కొన్నారు.

## భారత్ ప్రారంభించింది 'సాగర్ బంధు' మిషన్



భారత్ 28 నవంబర్ 2025న సైక్లోన్ డిట్వా కారణంగా హింసగా మారిన శ్రీలంకకు సహాయం అందించడానికి 'సాగర్ బంధు' హ్యూమనిటేరియన్ ఆపరేషన్ ప్రారంభించింది. ఈ చర్యలో భారతీయ పౌరులను రక్షించడం మరియు శ్రీలంకలో రిలీఫ్ కార్యకలాపాలకు మద్దతు ఇవ్వడం ప్రధాన లక్ష్యం. ఈ మిషన్‌కి ఐఎన్ఎస్ ఉదయగిరి, ఐఎన్ఎస్ విక్రాంత్ వంటి నేవల్ షిప్స్, సి-130 జె మరియు ఐఎల్-76 విమానాలు ఉపయోగించబడ్డాయి, వాటిలో 4.5 టన్నుల డ్రై రేషన్స్, 2 టన్నుల ఫ్రెష్ రేషన్స్, తాట్లు, బ్లాంకెట్స్, హైజీన్ కిట్లు, రెడీ-టు-ఈట్ ఆహారాలు మరియు వైద్య సిబ్బంది ఉన్నారు. అంతేకాక, రెండు ఆర్బన్ సర్చ్ & రెస్క్యూ టీమ్స్ (80 ఎన్‌డిఆర్ఎఫ్ సభ్యులు) అక్కడి భూమి సహాయ చర్యలకు పంపబడ్డాయి. ఐఎన్ఎస్ విక్రాంత్ నుండి రెండు చెతక్ హెలికాప్టర్లు శ్రీలంకలోని గమ్యస్థల్లో సెర్చ్ & రెస్క్యూ ఆపరేషన్లు నిర్వహించాయి. 30 నవంబర్ నుండి భారత ఎయిర్ ఫోర్స్ సమన్వయంతో, శ్రీలంకలో ఆగిపోయిన భారతీయ పౌరులను తిరుగునంపడం, ఢిల్లీ వరకు రవాణా చేసి, సురక్షితంగా హోమా తీసుకువచ్చారు. ఈ ఆపరేషన్ సరిగా సమన్వయంతో, వేగవంతంగా, సహాయక చర్యలతో నడుస్తుంది.

## హిమాలయా బేబీకేర్: బేబీలతో గెలిచిన విశ్వాసం




హిమాలయా బేబీకేర్ తన "వైద్యులు సూచించినవి, తల్లులు విశ్వసించినవి మరియు శిశువులు ప్రేమించినవి" అనే కొత్త ప్రచారంతో భారతదేశంలో బేబీలందరినీ మోజుపెట్టే బ్రాండ్‌గా తన నాయకత్వాన్ని గుర్తు చేసింది. ఈ ప్రచారం ఒక అభ్యర్థకరమైన 'ఆల్ ఇండియా బ్లైట్ టాక్ సమ్మిట్' (కైన్ కన్వర్షన్స్)లో బేబీలు మాట్లాడుతూ తమ అభిమానులైన "మా" మరియు "డాక్టర్"ను చూపిస్తూ, మాతృ మరియు వైద్యుల నమ్మకాన్ని సూచిస్తుంది. ఎఐ సాంకేతికతతో సృష్టించబడిన మాట్లాడే బేబీలు కథనానికి ముద్దైన, హాస్యభరితమైన మలుపు ఇస్తాయి. హిమాలయా బేబీకేర్, సురక్షితమైన, సహజమైన మరియు పిల్లలకు అనుకూలమైన ఉత్పత్తుల ద్వారా మాతృ మరియు వైద్యుల నమ్మకాన్ని సంతృప్తి పరుస్తూ, బేబీల ప్రేమను సంపాదించడంలో తన స్థానాన్ని కొనసాగిస్తుంది. ప్రచారం ఆరు భారతీయ భాషల్లో (హిందీ, తెలుగు, తమిళ్, కన్నడ, మలయాళం, మరాఠీ, బెంగాలీ, ఇంగ్లీష్) నడుస్తోంది, అందరూ దీన్ని అనుభూతి పరుస్తారు.

## ఐఐఎం బంగళూరు ఎన్ఎస్ఆర్‌సిఇఎల్ 25 సంవత్సరాల విజయోత్సవం

ఐఐఎం బంగళూరు లోని ఎన్ఎస్ఆర్‌సిఇఎల్ 25వ వార్షికోత్సవాన్ని సమ్మిట్‌అప్ 2025 ద్వారా ఘనంగా జరుపుకుంది. ఈ కార్యక్రమంలో భారతదేశం నాటి 400 కంటే ఎక్కువ స్టార్టప్ వ్యవస్థ నాయకులు, ఫౌండర్లు, పెట్టుబడిదారులు, పాలసీ మేకర్లు మరియు పర్యావరణ వ్యవస్థ సహకారకులు పాల్గొన్నారు. గత 25 సంవత్సరాల్లో 3,178 కంటే ఎక్కువ వ్యాపారాలు ఇన్క్యుబేట్ చేయబడినవి, 35,792కు పైగా ఉద్యోగాలు సృష్టించబడ్డాయి మరియు 82 పట్టణాలలో వ్యాపారం విస్తరించబడింది. సమ్మిట్‌అప్ 2025లో సాంకేతికత, ఆర్థిక సేవలు, వాతావరణం, సామాజిక ప్రభావం మరియు మహిళా వ్యాపారాలపై ప్రత్యేక సదస్సులు నిర్వహించబడ్డాయి. కార్యక్రమంలో స్టార్టప్ ప్రారంభ దశలో మార్గదర్శనం చేసే 'స్టార్ట్ రైట్' పుస్తకం మరియు 120 సాంకేతిక ఆధారిత సామాజిక వ్యాపారాలపై 'ఇంపాక్ట్ ఇన్‌సైట్స్ %-% అసెస్మెంట్ నివేదిక'ను విడుదల చేయడం జరిగింది. భవిష్యత్తులో ఎన్ఎస్ఆర్‌సిఇఎల్ సృజనాత్మక కార్యక్రమాలు, ఎఐ ఆధారిత శిక్షణా మార్గాలు మరియు గ్లోబల్ సహకారాలను మరింతగా విస్తరించి, భారతీయ యువ వ్యవస్థాపకులకు ప్రభావవంతమైన స్టార్టప్‌లను సృష్టించడానికి కృషి చేస్తుంది.

## దంత మాంసాల వ్యాధిని నిర్లక్ష్యం చేస్తే దాగి ఉన్న ప్రమాదాలు




హౌస్ హెల్త్ నిపుణులు డాక్టర్ సోనియా దత్తా ప్రకారం, దంత మాంసాల వ్యాధి సాధారణంగా కనిపించే సమస్య అయినప్పటికీ అది నిర్లక్ష్యం చేస్తే పళ్ళ కోతతో పాటు డయాబెటిస్, హార్ట్ డిసీజ్, గర్భధారణలో సమస్యలు వంటి తీవ్రమైన ఆరోగ్య సమస్యలకు దారితీస్తుంది. ప్లాక్ పేరుకుపోవడం ప్రధాన కారణం కాగా, ఇది తగిన సమయంలో శుభ్రం చేయకపోతే టార్టర్‌గా మారి జింజివైటిస్, అనంతరం పీరియోడాంటైటిస్‌కు దారితీస్తుంది. పొగతాగడం, డయాబెటిస్, అత్యధికస్థాయి మౌలిక పరిశుభ్రత ప్రధాన ప్రమాద కారకాలు కాగా, ఆస్థిరమైన ప్రభావం కూడా కొందరిపై ఉంటుంది. దంత మాంసాలు ఎర్రబడటం, వాపు, రక్తస్రావం వంటి లక్షణాలు ప్రారంభ దశలో గమనించాల్సినవి. లవంగ, నీమ్ వంటి సహజ పదార్థాల యాంటీబాక్టీరియల్, యాంటీ-ఇన్ఫ్లమేటరీ గుణాలతో దంత మాంసాల ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో సహాయపడతాయని, ఇవి కలిగిన డాబర్ రెడ్ పేస్ట్ బాక్టీరియాను తగ్గించి దంత మాంసాల సంరక్షణకు తోడ్పడుతుంది. అయితే ఇవి సాధారణ మౌలిక పరిశుభ్రత అలవాట్లకు తోడ్పాటే కానీ వైద్య చికిత్సకు ప్రత్యామ్నాయం కాదు.




# భారత్‌తో సంబంధాలపై గర్విస్తున్నాం

● ఎస్ 400లపై పుతిన్, మోడి చర్చిస్తారు ● భారత్‌కురానున్న పుతిన్
●రెండు దేశాల సంబంధాలపై క్రెమ్లిన్ ప్రతినిధి కీలక వ్యాఖ్యలు



న్యూఢిల్లీ : రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ భారత పర్యటనకు సిద్ధమవుతుండగా, రెండు దేశాల సంబంధాలు మరోసారి ప్రాధాన్యం సంతరించుకున్నాయి. డిసెంబర్ 4, 5 తేదీల్లో జరిగే ఈ పర్యటన ముందు, క్రెమ్లిన్ ప్రతినిధి దిమిత్రి పెస్కోవ్ భారత్– రష్యా సంబంధాలపై కీలక వ్యాఖ్యలు చేశారు. భారత్ ఎదుగుదల సమయంలో రష్యా భుజాలపై వేసుకుని నిలిచిందని, ఇలాంటి చారిత్రక బంధంపై తాము గర్విస్తున్నామని ఆయన స్పష్టంగా తెలిపారు. పెస్కోవ్ చెప్పిన ప్రకారం, భారత్– రష్యా సంబంధాలు కేవలం ఒప్పందాలు, ప్రోటోకాల్స్ వరకే పరిమితం కావు. దశాబ్దాలుగా ఏర్పడిన పరస్పర నమ్మకం, అర్థం చేసుకునే భావం, అంతర్జాతీయ వ్యవహారాల్లో ఒకే విధమైన దృక్పథం సంబంధాలకు బలం చేకూర్చాయని పేర్కొన్నారు. రెండు దేశాలు పరస్పర ప్రయోజనాలను గౌరవించుకుంటూ ముందుకు సాగుతున్నాయని, ఈ నేపథ్యం ద్వైపాక్షిక సహకారాన్ని మరింత విస్తరించే వీలు ఇస్తోందని చెప్పారు.

**రక్షణ రంగంలో 'ప్రకాశవంతమైన భవిష్యత్తు'**

రక్షణ రంగంలో రెండు దేశాల మధ్య ఉన్న దీర్ఘకాలిక భాగస్వామ్యాన్ని పెస్కోవ్ ప్రత్యేకంగా ప్రస్తావించారు. బ్రహ్మోస్ క్షిపణి ప్రాజెక్టు రెండు దేశాల మధ్య ఉన్న ఉన్నత స్థాయి సాంకేతిక మార్పిడికి మంచి ఉదాహరణ అని గుర్తుచేశారు. కేవలం కొనుగోలు అమ్మకాలకే పరిమితం కాకుండా, హై టెక్నాలజీ మార్పిడి జరుగుతోందంటే అది భవిష్యత్తులో మరింత పెద్ద అవకాశాలకు దారితీస్తుందని చెప్పారు. పుతిన్ పర్యటనలో అదనపు –400 క్షిపణి వ్యవస్థల కొనుగోలు, అలాగే –57 ఐదో తరం స్టెల్త్ యుద్ధవిమానాల ప్రతిపాదన కూడా చర్చించే అవకాశం ఉందని వెల్లడించారు. ఇటీవల దుబాయ్ ఎయిర్‌షోలో రష్యా ప్రతినిధులు భారత్కు –57 రూపకల్పనలో భాగస్వామ్య అవకాశాలు, టెక్నాలజీ ట్రాన్స్ఫర్, డ్యూయల్ సీట్ వెర్షన్ అభివృద్ధి వంటి అంశాలు కూడా ఆఫర్ చేశారు.

**ఎనర్జీ రంగంలో కీలక భాగస్వామ్యం :** భారత్కు తక్కువ ధరల్లో ఇంధనాన్ని సరఫరా చేస్తున్న ప్రధాన దేశం రష్యానే అని పెస్కోవ్ గుర్తుచేశారు. పెట్రోలియం, సహజవాయువు సరఫరాలో పరస్పర ప్రయోజనాలు ఉన్నాయని, ఈ వాణిజ్యం రెండు దేశాలకూ లాభదాయకమని పేర్కొన్నారు. కుడంకులం అణు విద్యుత్ ప్రాజెక్ట్ను ప్రస్తావిస్తూ, చిన్న అణు రియాక్టర్ల రంగంలో కొత్త ఒప్పందాలు కుదిరే అవకాశముందని తెలిపారు.

**రూపాయి– రూబిల్ లావాదేవీల ప్రాముఖ్యం :** భారత్– రష్యా వాణిజ్యంలో ఎక్కువ శాతం జాతీయ కరెన్సీలలోనే జరుగుతోందని పెస్కోవ్ చెప్పారు. దీనివల్ల మూడో దేశాల ప్రభావం పడకుండా వాణిజ్య భద్రత పెరుగుతుందని అభిప్రాయపడ్డారు. ఇది రెండు దేశాల ఆర్థిక స్వావలంబనను బలపరుస్తోందని వ్యాఖ్యానించారు. భారత్ నుంచి రష్యాకు ఎగుమతులు తక్కువగా ఉన్నాయని అంగీకరిస్తూ, వాటిని పెంచే దిశగా ప్రత్యేక కార్యక్రమం చేపడుతున్నట్లు తెలిపారు. పుతిన్ పర్యటనలో రష్యా దిగుమతిదారుల ఫోరం ఏర్పాటు చేసి, భారత్ నుంచి కొనుగోళ్లు పెంచే మార్గాలపై చర్చించనున్నట్లు తెలిపారు. ఇది సరుకు మాత్రమే కాకుండా సేవల రంగానికీ విస్తరించే అవకాశం ఉందని సూచించారు.

**తీవ్రంగా ఖండించిన పెస్కోవ్:** ఇటీవల దిల్లీలో జరిగిన పేలుడు ఘటనను పెస్కోవ్ తీవ్రంగా ఖండించారు. భారత్ పలుమార్లు ఉగ్రవాదాన్ని ఎదుర్కొందని, రష్యా కూడా అదే బాధను అనుభవించిందని చెప్పారు. ఉగ్రవాదాన్ని ఎదుర్కోవాలంటే అంతర్జాతీయ సహకారం తప్పదని అన్నారు. భారత్తో కలిసి ఉగ్రవాదానికి వ్యతిరేకంగా రష్యా పోరాడుతుందని చెప్పారు.

**పుతిన్ పర్యటన ప్రత్యేకత ఏమిటి?**

రష్యా అధ్యక్షుడు పుతిన్, ప్రధాని నరేంద్ర మోదీ ఆహ్వానం మేరకు డిసెంబర్ 4, 5 తేదీల్లో భారత్కు రానున్నారు. 23వ భారత్ రష్యా వార్షిక సదస్సులో భాగంగా, ద్వైపాక్షిక సంబంధాల పురోగతిని సమీక్షించడంతో పాటు భవిష్యత్తు దిశను నిర్ణయించుకునే అవకాశం ఉండనుంది. పుతిన్ పర్యటనలో రష్యా దిగుమతిదారుల ఫోరం ఏర్పాటు చేసి, భారత్ నుంచి కొనుగోళ్లు పెంచే మార్గాలపై చర్చించనున్నట్లు తెలిపారు.

# ప్రజల సొమ్ముతో బాబ్రీ మసీదు

● నెహ్రూ కట్టాలను కున్నారు ● సర్దార్ వల్లాభాయ్ పటేల్ ఇది జరగకుండా అడ్డుకున్నారన్న రాజ్నాథ్ సింగ్

న్యూఢిల్లీ : భారత తొలి ప్రధానమంత్రి జవహర్ లాల్ నెహ్రూపై కీలక వ్యాఖ్యలు చేశారు రక్షణ మంత్రి రాజ్నాథ్ సింగ్. ప్రజల నిధులను ఉపయోగించి నెహ్రూ బాబ్రీ మసీదు నిర్మించాలని అనుకున్నారని ఆరోపించారు. అయితే, దీనిని సర్దార్ వల్లాభాయ్ పటేల్ ఇది జరగకుండా అడ్డుకున్నారని తెలిపారు. ఇంకా పటేల్ మరణానంతరం ఆయన స్మారకం కోసం ప్రజలు సేకరించిన నిధులను రోడ్లు, బావుల కోసం వినియోగించాలని నెహ్రూ సూచించినట్లు చెప్పారు. సర్దార్ వల్లాభాయ్ పటేల్ 150వ జయంతిని పురస్కరించుకుని గుజరాత్ వడోదరలో నిర్వహించిన ఐక్యతా ర్యాలీలో ఆయన ప్రసంగించారు."ప్రజల సొమ్ముతో అయోధ్యలో బాబ్రీ మసీదు నిర్మించాలని పండిత్ జవహర్ లాల్ నెహ్రూ అనుకున్నారు. ఈ ప్రతిపాదనను అడ్డుకున్న వ్యక్తి గుజరాతీ బిడ్డ సర్దార్ వల్లాభాయ్ పటేల్. ప్రజల నిధులతో మసీదు కట్టడానికి పటేల్ అసలే అంగీకరించలేదు. దీంతో గుజరాత్లోని సోమనాథ్ ఆలయ పునర్నిర్మాణాన్ని నెహ్రూ ప్రశ్నించారు. దీనిపై స్పందించిన పటేల్, అది పూర్తిగా విభిన్నమైన అంశమని చెప్పారు. ఇందుకోసం ట్రస్టును ఏర్పాటుచేసి ఒక్క రూపాయి కూడా ప్రభుత్వ సొమ్మును తీసుకోకుండా సోమనాథ్ ఆలయాన్ని పునర్నిర్మించారు. అచ్చం అలాగే అయోధ్యలోని రామమందిరాన్ని ప్రభుత్వ నిధుల లేకుండానే నిర్మించాం. ఆ ఆలయ నిర్మాణానికి అయిన ఖర్చు మొత్తం దేశ ప్రజల నుంచే సేకరించారు. ఇదీ అసలైన సెక్యూలరిజం."

రాజ్నాథ్ సింగ్, రక్షణ మంత్రి : వాస్తవానికి సర్దార్ పటేల్ దేశానికి తొలి ప్రధానమంత్రి కావాలని రాజ్నాథ్ సింగ్ అభిప్రాయపడ్డారు. కానీ ఆయన తన రాజకీయ కెరీర్లో ఎప్పుడూ హోదాల కోసం పాకులాడలేదని తెలిపారు. ప్రధానమంత్రి అయ్యేందుకు పటేల్కు వయసు అడ్డంకిగా మారిందన్న వాదనలను రాజ్నాథ్ సింగ్ తోసిపుచ్చారు. 80ఏళ్ల వయసులో మొరార్జీ దేశాయ్ దేశానికి ప్రధాని అయినప్పుడు, అంతకంటే తక్కువ వయసున్న పటేల్కు ఎందుకు అర్హత ఉందన్నారు. నెహ్రూతో ఆయనకు అనేక సైద్ధాంతిక విభేధాలు ఉన్నా, మహాత్మా గాంధీకి ఇచ్చిన మాట కోసం కలిసి పని చేశారని గుర్తు చేసుకున్నారు. గాంధీ సూచనల మేరకు పటేల్ విరమించుకుంటేనే 1946లో నెహ్రూ కాంగ్రెస్ అధ్యక్షుడిగా ఎన్నికయ్యారని చెప్పారు. పటేల్ ఖ్యాతిని చెరిపివేసేందుకు కొన్ని రాజకీయ శక్తులు ప్రయత్నించారని ఎవరి పేర్లు ప్రస్తావించకుండానే విమర్శించారు. కానీ, బీజేపీ అధికారంలో ఉన్నంతవరకు వారి ప్రయత్నాలు విజయవంతం కావని తెలిపారు."1946లో కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడిని ఎన్నుకోవాల్సి ఉంది. అందులో మెజారిటీ సభ్యులు వల్లాభాయ్ పటేల్ పేరును ప్రతిపాదించారు. కానీ గాంధీజి వచ్చి నెహ్రూను అధ్యక్షుడిగా చేయాలని, అందుకోసం పటేల్ను తప్పుకోవాలని సూచించారు. దీనికి అంగీకరించిన పటేల్ వెంటనే తన దరఖాస్తును విత్డ్రా చేసుకున్నారు. పటేల్ మరణానంతరం ఆయన స్మారకం కోసం పౌరులు నిధులు సేకరించారు. ఈ విషయం నెహ్రూకు తెలియగానే, పటేల్ రైతుల నేతని, అందుకోసం ఈ నిధులను గ్రామాల్లో బావులు, రోడ్లకు ఉపయోగించాలని చెప్పారు. వాస్తవానికి బావులు, రోడ్లను నిర్మించడం ప్రభుత్వ బాధ్యత. ఎలాగైనా పటేల్ ఖ్యాతిని అణగదొక్కాలని అప్పటి ప్రభుత్వం భావించింది. నెహ్రూజీ స్వయంగా ఆయనే భారతరత్న ఇచ్చుకున్నారు. కానీ సర్దార్ వల్లాభాయ్ పటేల్కు ఎందుకు భారతరత్న ఇచ్చి గౌరవించలేదు. ప్రధాని మోదీ మాత్రం స్టాట్యూ ఆఫ్ యూనిటీ నిర్మించి వల్లాభాయ్ పటేల్కు దక్కాల్సిన గౌరవాన్ని అందించారు." అని రాజ్నాథ్ సింగ్ అన్నారు.



# కాల్పుల విరమణ విజ్ఞప్తి పాకిస్థాన్ నుంచే వచ్చింది

● భారత నౌకాదళం దాడుల ముప్పును పాక్ గ్రహించింది ● అతి తక్కువ సమయంలో 30కి పైగా నౌకల సమీకరణ
● వైస్ అడ్మిరల్ కె స్వామినాథన్



న్యూఢిల్లీ : ఆపరేషన్ సిందూర్ సమయంలో నౌకాదళం దాడుల ముప్పును గ్రహించే పాకిస్థాన్, కాల్పుల విరమణకు విజ్ఞప్తి చేసినట్లు నౌకాదళం వైస్ అడ్మిరల్ కె.స్వామినాథన్ తెలిపారు. నౌకాదళం వార్షికోత్సవానికి ముందు మీడియాతో మాట్లాడిన వైస్ అడ్మిరల్ స్వామినాథన్ ఆపరేషన్ సిందూర్ సందర్భంగా అతితక్కువ సమయంలో 30కిపైగా నౌకలను, జలాంతర్గాములను సమీకరించినట్లు చెప్పారు. విక్రాంత్ క్యారియర్ బ్యాటిల్ గ్రూప్లో భాగంగా మక్రాన్ తీరంలో నౌకలను ముందు వరుసలో నిలిపినట్లు వెల్లడించారు.'ఏప్రిల్లో వరుసగా ఆయుధ పేలుళ్లు విజయవంతంగా నిర్వహించటం సహా భారత నౌకాదళం మోహరింపు వల్ల పాకిస్థాన్ నౌకాదళం తన తీరప్రాంతానికే పరిమితమైంది. భారత నౌకాదళం దాడుల ముప్పును గ్రహించి పాకిస్థాన్ కాల్పుల విరమణకు విజ్ఞప్తి చేయటానికి ఒక కారణం.' అని స్వామినాథన్ చెప్పారు. అంతకుముందు జరిగిన ఓ సమావేశంలో పాక్ ఆయుధ సంపత్తి గురించి స్వామినాథన్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఆపరేషన్ సిందూర్ అనంతరం ప్రపంచ నలుమూలల నుంచి పాక్ ఆయుధాలను సేకరించడం ఆదోళన కలిగించే విషయమని పేర్కొన్నారు. సైనిక సామర్థ్యాలను పెంచుకునే పనిలో దాయాది దేశం నిమగ్నమైందని వ్యాఖ్యానించారు. మరోవైపు చైనా నేవీ కూడా ఇప్పటికే ప్రపంచంలోనే అతిపెద్ద దళంగా మారిందని తెలిపారు. గతంలో ఎన్నడూ లేని విధంగా విస్తరిస్తోందన్నారు. అంతేకాకుండా చైనా నేవీ మూడో విమాన వాహన నౌక 'ఫుజియాన్'ను ప్రారంభించిందని పేర్కొన్నారు. ఇది కమ్యూనిస్ట్ దేశం ప్రపంచ వ్యూహాత్మక సిగ్నలింగ్లో భాగం అన్నారు. చైనా హిందూ మహాసముద్ర ప్రాంతంలో ఐదు నుంచి ఎనిమిది వాహన నౌకలను ఏర్పాటు చేసిందని, దీంతో మరింత దృఢంగా మారుతోందని పేర్కొన్నారు.

**ఆపరేషన్ సిందూర్ ఇంకా కొనసాగుతోంది!**

ఇదిలా ఉండగా ఆపరేషన్ సిందూర్ ఇంకా కొనసాగుతోందని నౌకాదళం చీఫ్ అడ్మిరల్ దినేష్ త్రిపాఠి తెలిపారు. ఆపరేషన్ సిందూర్ కేవలం సైనికపరంగానే కాకుండా పాకిస్థాన్కు ఆర్థికంగా కూడా నష్టం కలిగించినట్లు వివరించారు. ఈ ఆపరేషన్ కారణంగా నెలకొన్న ఉద్రిక్తతల నేపథ్యంలో గణనీయమైన సంఖ్యలో వాణిజ్య నౌకలు పాకిస్థాన్కు ప్రయాణించడానికి నిరాకరించాయన్నారు. ఈ సందర్భంగా నౌకాదళం చీఫ్ త్రిపాఠి దిల్లీలో జరిగిన మీడియా సమావేశంలో మాట్లాడారు. ఆపరేషన్ సిందూర్ సమయంలో నౌకాదళం దూకుడుగా వ్యవహరించటం వల్లే పాక్ నౌకాదళం తమ తీరప్రాంతానికి పరిమితమైనట్లు చెప్పారు. పాకిస్థాన్తో వైరం కారణంగా పశ్చిమ అరేబియా సముద్రంసహా అన్నిప్రాంతాల్లో ఉన్నతస్థాయి ఆపరేషన్లకు నౌకాదళం సన్నద్ధంగా ఉన్నట్లు ఆయన పేర్కొన్నారు.మరోవైపు ఎర్ర సముద్రంలో హౌతీలతో సహా, ప్రపంచ సముద్ర ముప్పులను ఎదుర్కోవడంతో భారత నావికా దళం చురుకుగా వ్యవహరిస్తోందన్నారు. అంతేకాకుండా సముద్ర మార్గాల ద్వారా తరలించే సరుకులను సురక్షితంగా వాటి గమ్యస్థానానికి చేర్చడానికి నేవీ 40 క్యాపిటల్ షిప్లను మోహరించిందని పేర్కొన్నారు. ఈ క్రమంలో దాదాపు 520 మంది ప్రాణాలను రక్షించిందని తెలిపారు. నవంబర్ 23 నుంచి దాదాపు 62 మంది సముద్రపు దొంగలను పట్టుకుందన్నారు. గత సంవత్సరం సముద్రంలో సాహసోపేతమైన ఆపరేషన్లకు గానూ తమ ఓడల్లో ఒకటి అంతర్జాతీయంగా ప్రశంసా పత్రాన్ని అందుకుందన్నారు.

# సవరణల తర్వాతే ట్రంప్ శాంతి ప్రణాళిక మెరుగ్గా ఉంది

న్యూఢిల్లీ : రష్యా– ఉక్రెయిన్ యుద్ధం ముగించేందుకు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రతిపాదించిన శాంతి ప్రణాళికపై కీవ్ అధ్యక్షుడు జెలెన్స్కీ కీలక వ్యాఖ్యలు చేశారు. సవరణలు చేసిన తర్వాత శాంతి ప్రణాళిక మెరుగ్గా ఉందని సానుకూలంగా స్పందించారు. అంతేకాకుండా దాదాపు నాలుగేళ్లగా కొనసాగుతున్న యుద్ధాన్ని ఎలా ముగించాలనే దానిపై చర్చలు జరుగుతున్నాయని పేర్కొన్నారు. సోమవారం ఫ్రాన్స్ అధ్యక్షుడు మేక్రాన్తో భేటీ సందర్భంగా ఈ మేరకు వ్యాఖ్యలు చేశారు.అమెరికా ప్రతిపాదించిన ప్రణాళికలో ఎక్కువ శాతం రష్యాకు అనుకూలంగా ఉన్నాయంటూ ఉక్రెయిన్ ఆందోళన వ్యక్తం చేసింది. కీవ్కు నాటో దేశాలు కూడా మద్దతుగా నిలిచాయి. దీంతో ఆ ప్రణాళికలో కొన్ని మార్పులను సూచించాయి. తాజాగా సవరణ అనంతరం శాంతి ప్రణాళిక మెరుగ్గా ఉందని జెలెనస్కీ తెలిపారు. యుద్ధం ముగింపునకు సంబంధించి చర్చలు కొనసాగుతున్నాయని చెప్పారు. ఈ చర్చల్లో ఉక్రెయిన్ సార్వభౌమత్వాన్ని కాపాడుకోవడంతో పాటు బలమైన భద్రతా హామీలను పొందడం తమ ప్రాధాన్యత అని పేర్కొన్నారు. చర్చలు నిర్మాణాత్మకంగా జరుగుతున్నాయని తెలిపారు. అయితే, ఇంకా పరిష్కారం కావాల్సిన కొన్ని కఠినమైన సమస్యలు ఉన్నాయని వివరించారు. ఇదిలా ఉండగా మంగళవారం పశ్చిమాసియలోని అమెరికా రాయబారి స్టీవ్విట్కాఫ్తో రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్తో భేటీ కానున్నట్లు క్రెమ్లిన్ ప్రతినిధి డిమిత్రి పెస్కోవ్ తెలిపారు. ఈ క్రమంలోనే శాంతి ప్రణాళికపై ఉక్రెయిన అధ్యక్షుడు చేసిన వ్యాఖ్యలు ప్రాధాన్యత సంతరించుకున్నాయి.ఇదిలా ఉండగా దొనెట్స్కోని కీలక ప్రాంతాన్ని తమ దళాలు స్వాధీనం చేసుకున్నాయని రష్యా అధ్యక్ష కార్యాలయం క్రెమ్లిన్ ప్రకటించింది. దీనిని ఉక్రెయిన అధ్యక్షుడు జెలెన్స్కీ తీవ్రంగా ఖండించారు. అక్కడున్న రష్యా దళాలను తమ సైన్యం తరిమికొట్టిందని వెల్లడించారు.ప్రస్తుతం యుద్ధం ముగింపు చర్చలను ప్రాథమిక దశలో ఉన్నట్లు ఫ్రాన్స్ అధ్యక్షుడు మేక్రాన్ పేర్కొన్నారు. కాల్పుల విరమణ సమయంలో ఉక్రెయిన్కు భద్రతా హామీ అవసరమని తెలిపారు. ఇదిలా ఉండగా శాంతి ప్రణాళికకు సంబంధించి ఆదివారం ఉక్రెయిన్– అమెరికా అధికారుల మధ్య కీలక సమావేశం జరిగింది. దీని తర్వాత జెలెన్స్కీ పారిస్ పర్యటనకు వెళ్లారు. చర్చలు సానుకూలంగా జరిగాయని వైట్హౌస్ కూడా ధ్రువీకరించింది.

### కీవ్ అధ్యక్షుడు జెలెన్ స్కీ కీలక వ్యాఖ్యలు

ట్రంప్ 28 సూత్రాల ప్రణాళికలో ఏముంది?

మూడేళ్లకు పైగా సాగుతున్న రష్యా–ఉక్రెయిన్ యుద్ధానికి శాశ్వత పరిష్కారం చూపించాలనే ఉద్దేశంతో ట్రంప్ ఈ 28 సూత్రాలను రూపొందించారు. వీటిలో



రష్యాకు అనుకూలంగా ఉన్న అంసాలు ఎక్కువగా ఉన్నాయనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. అందులో భాగంగా దొనెట్స్క్ సహా పలు కీలక ప్రాంతాలను కీవ్ వదులుకోవాల్సి ఉంటుంది. ఉక్రెయిన్ తన సైనిక శక్తిని తగ్గించుకోవాలి. భద్రతా ఏర్పాట్లు, భూభాగ హామీలపై పెద్ద మార్పులు చేయాలి అయితే యుద్ధంతో దెబ్బతిన్న ఉక్రెయిన్ మౌలిక వసతుల పునర్నిర్మాణానికి భారీ సహాయం అందించే అంశాలను కూడా ఈ ప్యాకేజీలో చేర్చారు.

## పార్లమెంట్‌కు కుక్కల్ని అనుమతించరా..?

రేణుకా చౌదరికి మద్దతుగా రాహుల్ గాంధీ



న్యూఢిల్లీ : పార్లమెంట్ సమావేశాల సమయంలో కాంగ్రెస్ రాజ్యసభ ఎంపీ రేణుకా చౌదరి "కుక్క"ను తీసుకురావడం వివాదాస్పదమైంది. ఈ వివాదంపై కాంగ్రెస్ ఎంపీ, లోక్సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ మాట్లాడారు. ఆయన రేణుకా చౌదరికి మద్దతు ఇచ్చారు. "పార్లమెంట్కు కుక్కల్ని అనుమతించరా.?" అని వ్యంగ్యంగా మాట్లాడారు. పార్లమెంట్ బయట మీడియాతో మాట్లాడుతూ.. " ఈ రోజు కుక్క ప్రధానాంశంగా నిలిచింది. ఆ చిన్న కుక్క ఏం చేసింది.? ఇక్కడికి కుక్కలకు అనుమతి లేదా?" అంటూనే, పార్లమెంటు భవనాన్ని చూపిస్తూ, "కానీ వారిని లోపలికి అనుమతించారు" అని అనుచిత వ్యాఖ్యలు చేశారు. పరోక్షంగా బీజేపీ, ఎన్డీయే నేతల గురించి రాహుల్ గాంధీ ఈ వ్యాఖ్యలు చేయడం వివాదాస్పదమయ్యాయి. పార్లమెంట్ శీతాకాల సమావేశాలు ప్రారంభమైన సోమవారం.

# కర్ణాటకలో బ్రేక్ ఫాస్ట్ రాజకీయాలు

### డీకే పిలుపు, సీఎం సిద్ధరామయ్య హాజరు



బెంగళూరు: కర్ణాటక అధికార కాంగ్రెస్లో రాజకీయం ఆసక్తికరంగా సాగుతున్నాయి. అధికార పంపిణీపై ట్విస్టుల మీద ట్విస్టులు కొనసాగుతున్నాయి. ఈ నేపథ్యంలో బ్రేక్ ఫాస్ట్ రాజకీయాలు ఊపందుకున్నాయి. డిప్యూటీ సీఎం డీకే శివకుమార్ తన ఇంటికి సీఎం సిద్ధరామయ్య బ్రేక్ ఫాస్టుకు పిలిచారు. ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రికి డీకే సురేష్ స్వాగతం పలికారు. ఇరువురు నేతల మధ్య పవర్ షేరింగ్ ఫార్ములాపై ముమ్మర చర్చలు జరిగినట్టు కర్ణాటక కాంగ్రెస్ పార్టీ వర్గాలు చెబుతున్నాయి. విభేదాలు లేకుండా నేతల మధ్య సమస్యకు ఫుల్ స్టాప్ పెట్టేందుకు కాంగ్రెస్ హైకమాండ్ ప్రయత్నాలు చేస్తోంది. ఈ క్రమంలో పార్టీ పెద్దల సలహా మేరకు బ్రేక్ ఫాస్ట్ రాజకీయాలు నడుస్తున్నాయి.డీకే పిలుపు.. సీఎం సిద్ధరామయ్య హాజరు నాటు కోడి పులుసు, ఇడ్లీ, ఉస్మా, దోశ, కాఫీ వంటి వాటితో సీఎం సిద్ధరామయ్యకు బ్రేక్ ఫాస్ట్ ఇచ్చారు డీకే. నాయకత్వం మార్పు విషయంలో ఐక్యంగా ఉన్నామని, అధిష్టానం ఏం చెబితే అది చేస్తామని సిద్ధరామయ్య, డీకేలు చెబుతున్నారు. పార్టీ అంతర్గత విషయాలపై ప్రధానంగా ఫోకస్ చేసినట్టు తెలుస్తోంది. మంత్రివర్గం పునర్వ్యవస్థీకరణ, కేంద్రం వద్ద పెండింగ్ అంశాలపై వీరిరువురు చర్చించినట్టు సమాచారం.డిసెంబర్ 14న ఢిల్లీలోని రామ్ లీలా మైదాన్ వేదికగా ఎస్ఐఆర్కు వ్యతిరేకంగా భారీ నిరసన కార్యక్రమానికి ఏఐసీసీ ప్లాన్ చేసినట్టు వార్తలు ఉన్నాయి. ఈ నేపథ్యంలో ఢిల్లీకి కర్ణాటక కాంగ్రెస్ నేతలు వెళ్లనున్నారు. డిసెంబర్ 8 నుంచి బెళగావిలోని సువర్ణ సౌధ భవనంలో అసెంబ్లీ శీతాకాల సమావేశాలు మొదలుకానున్నాయి. ఈ నేపథ్యంలో ప్రతిపక్షాలకు కుర్చీ మార్పిడి ఆయుధం కాకూడదని భావించినట్టు తెలుస్తోంది. అందుకోసమే బ్రేక్ ఫాస్ట్ రాజకీయాలు మొదలైనట్టు సమాచారం. తాము కలిసి పని చేస్తామని ఈ మేరకు ఎక్స్లో రాసుకొచ్చారు డిప్యూటీ సీఎం డీకే. కర్ణాటక ప్రజలకు ఇచ్చిన హామీలను నిలబెట్టు కోవడం కోసం, మరింత సమన్వయంతో కలిసి పని చేయడం కోసం ముఖ్యమంత్రిని బ్రేక్ఫాస్ట్కి ఆహ్వా నించానని రాసుకొచ్చారు. అధిష్టానం ఏం చెబితే అది చేస్తామని సిద్ధరామయ్య, డీకేలు చెబుతున్నారు. పార్టీ అంతర్గత విషయాలపై ప్రధానంగా ఫోకస్ చేసినట్టు తెలుస్తోంది. మంత్రివర్గం పునర్వ్యవస్థీకరణ, గత శనివారం వీరిద్దరూ సిద్ధరామయ్య ఇంట్లో సమావేశం అయ్యారు. ఈ నేపథ్యంలో ఢిల్లీకి కర్ణాటక కాంగ్రెస్ నేతలు వెళ్లనున్నారు. డిసెంబర్ 8 నుంచి బెళగావిలోని సువర్ణ సౌధ భవనంలో అసెంబ్లీ శీతాకాల సమావేశాలు మొదలుకానున్నాయి. ఈ నేపథ్యంలో ప్రతిపక్షాలకు కుర్చీ మార్పిడి ఆయుధం తమ మధ్య ఎలాంటి అభిప్రాయభేదాలు లేవని ప్రకటించారు.

## రాజ్ భవన్‌పేరు లోక్ భవన్‌గా మార్పు

● పీఎంవో పేరును సేవాతీర్థ్‌గా మార్చిన ప్రభుత్వం
● మోడీ సర్కార్ సంచల నిర్ణయం




న్యూఢిల్లీ : దేశ పాలనా వ్యవస్థలో కీలక మార్పులకు నాంది పలుకుతూ కేంద్రంలోని నరేంద్ర మోదీ సర్కార్ రెండు సంచలన నిర్ణయాలు తీసుకుంది. రాష్ట్రాల్లో గవర్నర్ల నివాసాలుగా ఉన్న రాజ్భవన్ల పేరును ఇకపై లోక్ భవన్ గా మారుస్తూ అధికారిక ఉత్తర్వులు జారీ చేసింది. అలాగే, అత్యంత కీలకమైన ప్రధానమంత్రి కార్యాలయం (పీఎంవో %–% ఆఫీస్ ఆఫ్ ప్రైమ్ మినిస్టర్) పేరును సేవాతీర్థ్ గా మార్పు చేస్తున్నట్టు ప్రకటించింది. ఈ మార్పులు తక్షణమే అమలులోకి వస్తాయని కేంద్ర ప్రభుత్వం స్పష్టం చేసింది.కేంద్రం తీసుకున్న ఈ నిర్ణయాలు పాలనా వ్యవస్థలో సామాన్య ప్రజల భాగస్వామ్యం, సేవా దృక్పథం మరింత పెంపొందించే లక్ష్యంతో తీసుకున్నట్లుగా ప్రభుత్వ వర్గాలు తెలియజేశాయి. రాజ్భవన్ పేరును లోక్ భవన్ గా మార్చడం ద్వారా, గవర్నర్ల నివాసాలు ప్రజలకు మరింత చేరువగా.. ప్రజాహిత కార్యక్రమాలకు కేంద్రంగా మారాలనే ఆశయంతో ఉన్నట్టు తెలుస్తోంది. రాజ్ (పాలన/అధికారం) అనే పదం కన్నా లోక్ (ప్రజలు) అనే పదం ప్రజాస్వామ్య స్ఫూర్తిని ప్రతిబింబిస్తుందని ప్రభుత్వ పెద్దలు భావిస్తున్నారు.మరోవైపు.. దేశంలోనే అత్యంత శక్తివంతమైన కేంద్రంగా ఉన్న పీఎంవో పేరును సేవాతీర్థ్ గా మార్చడం వెనుక ప్రధాన ఉద్దేశం, ప్రధానమంత్రి కార్యాలయం కేవలం పాలనా కేంద్రంగా కాకుండా.. దేశ ప్రజలకు సేవ చేసే పవిత్ర స్థలంగా నిలబడాలనే నిబద్ధతను చాటడమే. ఈ నిర్ణయాలపై భిన్నాభిప్రాయాలు వ్యక్తమవుతున్నప్పటికీ.. పాలనా సంస్కరణల్లో భాగంగా ఈ మార్పులు కీలకమని అధికార పక్షం వాదిస్తోంది. ఈ మార్పులు దేశవ్యాప్తంగా పాలనా పదజాలంలో ఒక కొత్త శకానికి దారితీయనున్నాయి.

## సహాయంలో కూడా దాయాది నీచం

●శ్రీలంకకు గడువు తీరిన సహాయ ప్యాకేజీలు
●దిత్వా తుఫాన్ కారణంగా దెబ్బతిన్న ద్వీప దేశం




న్యూఢిల్లీ : సహాయంలో కూడా దాయాది దేశం పాకిస్తాన్ నీచంగా ప్రవర్తించింది. గడువు తీరిన సహాయ సామాగ్రిని అందించి, తన బుద్ధి ఏంటో మరోసారి నిరూపించుకుంది. దిత్వా తుఫాను కారణంగా అల్లకల్లోలంగా మారిని శ్రీలంకు సాయం చేస్తున్నామని చెబుతూ పాకిస్తాన్ హైకమిషన్ సహాయ ప్యాకేజీలకు సంబంధించిన ఫోటోలను సోషల్ మీడియాలో షేర్ చేసింది. అయితే, వాటిపై ఎక్స్పైరీ డేట్ 10/2024గా ఉంది. దీంతో పాకిస్తాన్పై విమర్శలు వాన మొదలైంది. గడువు తీరిన ఆహారాన్ని అందించడంపై పాక్ వైఖరిని నెటిజన్లు ఏకిపారేస్తున్నారు. తుఫాన్ కారణంగా శ్రీలంకలోని చాలా ప్రాంతాలు దెబ్బతిన్నాయి. వరదలతో అల్లాడుతోంది. ఇలాంటి సమయంలో పాకిస్తాన్ అందించిన సాయం అందరిని ఆగ్రహానికి గురిచేస్తోంది. "పాకిస్తాన్ ఎల్లప్పుడూ శ్రీలంకతో నిలుస్తుంది" అని పాక్ హైకమిషన్ సహాయ సామాగ్రిని పంపిణీ చేస్తున్నట్లు ఎక్స్లో పోస్ట్ చేసింది. పాక్ అప్లోడ్ చేసిన ఫోటోల్లో వాటిపై 2024లోనే గడువు తీరినట్లు స్పష్టంగా కనిపిస్తోంది. అయితే, దీనిపై ఇప్పటి వరకు ఇస్లామాబాద్ నుంచి స్పష్టత లేదు. గతంలో కూడా పాకిస్తాన్ ఇలానే చేసింది. రెండేళ్ల క్రితం టర్కీ భూకంప బాధితులకు కోసం పంపిన సహాయ సామాగ్రి విషయంలో కూడా అభాసుపాలైంది. దీనికి ముందు టర్కీ, పాకిస్తాన్కు పంపిన సామాగ్రినే కొత్త లేబుల్స్ వేసి మళ్లీ టర్కీకే పంపించింది.మరోవైపు, భారత్ శ్రీలంకకు ఆపన్నహస్తాన్ని అందించింది. భారత్ ద్వీపదేశంలో భారీ మానవతా కార్యక్రమాన్ని చేపట్టింది. ఆపరేషన్ సాగర్ బంధు కింద నవంబర్ 28 నుంచి భారత్ వాయు, సముద్ర మార్గాల ద్వారా 53 టన్నుల సహాయ సామాగ్రిని పంపించింది. శ్రీలంకలో చిక్కుకున్న 2000 మంది భారతీయుల్ని కూడా స్వదేశానికి తీసుకువచ్చింది. భారత్ సొంత దేశ ప్రజల్నే కాకుండా జర్మనీ, స్లోవేనియా, యూకే, దక్షిణాఫ్రికా, పోలాండ్, బెలారస్, ఇరాన్, ఆస్ట్రేలియా, పాకిస్తాన్, బంగ్లాదేశ్ పౌరుల్ని కూడా రక్షించింది.

## ఇమ్రాన్‌ను మానసికంగా వేధిస్తున్నారు

● జైలులో కలిసి దాదాపు 20 నిమిషాలు మాట్లాడిన ఇమ్రాన్ సోదరి
● ఇమ్రాన్ ఖాన్ ఆరోగ్యంగానే ఉన్నట్లు వెల్లడి
● ఇటీవల ఇమ్రాన్ మృతి చెందినట్లు విస్తృతంగా ప్రచారం



ఇస్లామాబాద్ : జైల్లో ఉన్న పాకిస్థాన్ మాజీ ప్రధాని ఇమ్రాన్ ఖాన్ ఆరోగ్యంగా ఉన్నట్లు ఆయన సోదరి డాక్టర్ ఉజ్మా ఖానుమ్ వెల్లడించారు. కానీ, ఇమ్రాన్ ఖాన్ను మానసికంగా వేధిస్తున్నారని వివరించారు. ఇమ్రాన్ ఖాన్ను ఆయన కుటుంబసభ్యులు కలిసేందుకు ఎట్టకేలకు పాక్ ప్రభుత్వం అనుమతి ఇవ్వడంతో అడియాలా జైల్లో ఉన్న ఇమ్రాన్ను ఆయన సోదరి డాక్టర్ ఉజ్మా ఖానుమ్ కలిశారు. ఇమ్రాన్ను కలిసేందుకు అడియాలా జైలుకు ఆయన ముగ్గురు సోదరిమణులు చేరుకోగా, ఒకరికి మాత్రమే అధికారులు అనుమతి ఇచ్చారు. దాదాపు 20 నిమిషాలు పాటు ములాఖత్ అయిన తర్వాత బయటకొచ్చి మాట్లాడిన ఉజ్మా, ఇమ్రాన్ ఆరోగ్యంగానే ఉన్నట్లు వెల్లడించారు. రోజంతా సెల్లోనే బంధిస్తున్నారని, తక్కువ సమయం మాత్రమే బయటకు వచ్చేందుకు అనుమతి ఇస్తున్నట్లు ఆరోపించారు. మిగతా ఖైదీలు ఎవరితోనూ మాట్లానివ్వకుండా చేస్తున్నట్లు ఇమ్రాన్ తనతో చెప్పినట్లు ఉజ్మా వెల్లడించారు. తన దుస్థితికి పాక్ ఆర్మీ చీఫ్ ఆసిమ్ మునీర్ కారణమని ఇమ్రాన్ ఆరోపించినట్లు ఉజ్మా చెప్పారు.

రావల్పిండిలో సెక్షన్ 144 విధింపు : మరోవైపు ఇమ్రాన్ను చూసేందుకు ఆయన కుటుంబసభ్యులను అనుమతించ కపోవడం, ఆయన ఆరోగ్య పరిస్థితిపై ఎలాంటి సమాచారం ఇవ్వకపోవడంతో ఇమ్రాన్ పార్టీ తెహ్రీక్ ఏ ఇన్సాఫ్ కార్యకర్తలు దేశవ్యాప్తంగా ఆందోళనలు చేపట్టారు. మంగళవారం మాజీ ప్రధానికి అనుకూలంగా ఇస్లామాబాద్ హైకోర్టు, అడియాలా జైలు బయట నిరసనకు దిగారు. ఆందోళనకారులను అడ్డుకొనేందుకు ప్రభుత్వం రావల్పిండిలో సెక్షన్ 144 విధించింది. ప్రజా భద్రత దృష్ట్యా బుధవారం వరకు అన్ని ర్యాలీలు, బహిరంగ సభలు నిషేధిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. కొన్ని గ్రూపులు రావల్పిండిలో శాంతిభద్రతలకు భంగం కలిగించేందుకు ప్రయత్నాలు చేస్తున్నట్లు జిల్లా ఇంటెలిజెన్స్ కమిటీ (%ఐ×జ%) వివరించింది.

మానసికంగా హింసిస్తున్నారు: ఇమ్రాన్ ఖాన్ కుమారులు : ఈ పరిణామాల వేళ ఇమ్రానా?న్ కుమారులు ఖాసీం, సులేమాన్ స్పందించారు. తమ తండ్రి విషయంలో ఏదో జరగకూడనిది జరిగినట్లు అనుమానం వ్యక్తంచేశారు. ఆయన సురక్షితంగా ఉన్నారా, లేదా? ఆరోగ్యంగా ఉన్నారా, మరణించారా అనే విషయాలు వెల్లడించకుండా జైలు అధికారులు తమను మానసికంగా హింసిస్తున్నారన్నారు. కోర్టు ఉత్తర్వులు ఉన్నప్పటికీ.. తమ తండ్రిని చూసేందుకు అనుమతించట్లేదన్నారు.




# హిల్ట్ పాలసీ పచ్చి మోసం

● హిల్ట్ పాలసీపై ప్రభుత్వం తప్పుదోవ పట్టిస్తుంది ● బీజేఎల్పీ నాయకుడు ఏలేటి మహేశ్వర్ రెడ్డి



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి : హిల్ట్ పాలసీపై మంత్రి శ్రీధర్ బాబు 2025 డిసెంబరు 01న మాట్లాడిన అంశాలకు బి.జె.ఎల్.పి నేత మహేశ్వర్ రెడ్డి స్పందన - 2025 డిసెంబరు 02న విడుదల చేసిన హైదరాబాదులోని 22 పారిశ్రామిక వాడల్లో ఉన్న 9292 ఎకరాల భూమని మల్టీ యూజ్ జోన్లుగా కన్వర్షనుకు అనుమతిస్తూ ప్రభుత్వం తెచ్చిన హిల్ట్ పాలసీ లోపభూయిష్టంగా, రూ.లక్షా 29 వేల కోట్ల మేర ల్యాండ్ లూటీ స్కామ్ కు తావిచ్చేలా ఉందని బి.జె.ఎల్.పి నేతగా నేను గత కొద్దిరోజులుగా ఆరోపిస్తున్నాను. హిల్ట్ పాలసీలో ఉన్న లోపాలను నిరూపిస్తానని, లేదంటే ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేస్తానంటూ మంత్రులకు సవాల్ కూడా విసిరాను. భారీ స్థాయిలో అవినీతికి ఆస్కారమిచ్చేలా ఉన్న హిల్ట్ పాలసీని అమలుకాకుండా జోక్యం చేసుకోవాలంటూ బిజెపి ప్రతినిధి బృందం నిన్న గవర్నర్ కు కలిసి వినతి పత్రం ఇవ్వడంతో పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు గారు స్పందించారు. పారిశ్రామిక వాడల్లోని లీజు భూములకు కాకుండా సేల్ డీడ్ ఉన్న సొంత భూములకే మల్టీ యూజ్ జోన్ వర్తిస్తుందని, ఇందుకు సంబంధించిన మార్గదర్శకాలను ప్రభుత్వం జారీ చేస్తుందని మంత్రి ప్రకటించారు. కాలుష్యాన్ని నివారించేందుకే ఈ హిల్ట్ పాలసీ అంటూ మంత్రి మరోసారి సెలవిచ్చారు. మంత్రి శ్రీధర్ బాబు హిల్ట్ పాలసీపై మేం లేవనెత్తిన చాలా అంశాలకు సమాధానాలు చెప్పకుండా దాటవేయడం ముమ్మాటికీ బాధ్యతారాహిత్యమే. ప్రతిపక్షాలు, పర్యావరణ వేత్తలు లేవనెత్తిన సందేహాలను నివృత్తి చేయకుండా అధికారం ఉంది కదా అని, ప్రభుత్వం ఇష్టానుసారంగా పరిశ్రమల భూములను అడ్డికి పావుశేరు మాదిరిగా అగ్గువకే కన్వర్షన్ చేయడం ముమ్మాటికీ ల్యాండ్ లూటీకి పాలసీనే అని అన్నారు. ఈ 22 పారిశ్రామిక వాడల్లోని భూముల్లో రాష్ట్ర ప్రభుత్వం లీజుకు ఇచ్చినవి ఎన్ని ఎకరాలు, ఇండస్ట్రియలిస్టులు అప్పటి ఐఐసి ధరల ప్రకారం కొనుగోలు చేసినవి ఎన్ని ఎకరాలు, ఈ పరిశ్రమల్లో కాలుష్యకారకమైనవి ఎన్ని ఉన్నాయి. వాటి వల్ల ఎలాంటి దుష్పరిణామాలు సంభవిస్తున్నాయనే అంశంపై పర్యావరణ నిపుణుల నివేదిక ఏమైనా ప్రభుత్వం వద్ద ఉందా? ఎన్విరాన్ మెంటల్ స్టడీ ఏమైనా చేసారా? ఏ ప్రాతిపదికన ఈ పరిశ్రమలన్నీ కాలుష్య కారకాలని ప్రభుత్వం నిర్ధారించిందన్నారు..

లీస్ హెూల్డ్ లో ఉన్న పరిశ్రమలు ఎన్ని...?

కేస్ కేస్ కన్వర్షన్ అంటే అన్ని పరిశ్రమలు తరలించే యోచన..లేదా మరి తరలించని పరిశ్రమల పక్కన హౌసింగ్ కాలనీలు ఎలా నిర్మిస్తారు. తరలిపోయే పరిశ్రమలకు మరి స్థలాలు ఎక్కడ చూపించారు. ఇలా అన్ని రియల్ ఎస్టేట్ ల్యాండ్స్ కన్వర్షన్ చేస్తే మళ్ళీ వారు ఇండస్ట్రీ నిర్మిస్తారా అని ప్రశ్నించారు. మరి పరిశ్రమల భూములను రియల్ ఎస్టేట్ వ్యాపారానికి అనుమతివ్వడం సమంజసమేనా, కాలుష్య కారక భూముల్లో అపార్టుమెంట్ల నిర్మాణం జరిగితే, అక్కడ నివసించబోయే ప్రజల ఆరోగ్యాలు దెబ్బతినే ప్రమాదం లేదా? ఏవైనీ కంపెనీలు తాము ఓఆర్ఆర్ ఆవలకు తరలించలేమంటే వారికి మినహాయింపును ఇస్తారా... అలా ఇచ్చినట్టయితే కాలుష్యం పెరిగిపోదా అని ప్రశ్నించారు. ప్రభుత్వానికి ఆదాయ వనరులను పంచుకోవాలనే లక్ష్యంతో ఏర్పాటైన క్యాబినెట్ సబ్ కమిటీ సిఫారసులతోనే హిల్ట్ పాలసీ వచ్చిందని మంత్రులు చెప్పారు. ఏడాదిన్నర పాటు మంత్రివర్గ ఉప సంఘం కసరత్తు చేసి హిల్ట్ పాలసీని రూపొందించిన అంశాన్ని జీవో-27లో ఎందుకు పొందుపరచలేదు. 45 రోజుల్లో ఇండస్ట్రియల్ ల్యాండ్ కన్వర్షన్ ప్రక్రియ ముగియాలని టార్గెట్ పెట్టుకోవడం వెనకున్న ఉద్దేశమేంటి. హిల్ట్ పాలసీపై సమగ్ర చర్చ కోసం అసెంబ్లీని సమావేశ పరచాలన్న ప్రతిపక్షాల డిమాండును ప్రభుత్వం ఎందుకు పరిగణలోకి తీసుకోవడం లేదన్నారు..

ప్రభుత్వ పెద్దలకు సన్నిహితులైన కొందరుపారిశ్రామిక వాడల్లో భూములన్న ఇండస్ట్రియలిస్టులతో ముందుగానే వారి భూముల్లో నిర్మాణాల కోసం అగ్రిమెంట్లు కుదుర్చు కున్నారని, ఆ తర్వాతే గిల్టీ పాలసీని క్యాబినెటు ఆమోదించిందని, ఈ వ్యవహారం వెనక క్విడ్ ప్రో కో, ఇన్ సైడర్ ట్రేడింగ్ వంటి స్కాములున్నాయనే ఆరోపణలున్నాయి. అందుకే ఈ పాలసీపై లోతైన చర్చ కోసం తక్షణమే అసెంబ్లీని సమావేశ పరచడంపై శాసనసభా వ్యవహారాల మంత్రి అయిన శ్రీధర్ బాబు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ఒప్పించాలన్నారు.

## పార్లమెంట్‌లో
# బీసీ బిల్లు ప్రవేశపెట్టాలి

**బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్**



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: ప్రస్తుతం జరుగుతున్న పార్లమెంట్ లో బీసీ బిల్లు ప్రవేశపెట్టాలని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్ డిమాండ్ చేశారు. హరిత హెూటల్,హన్మకొండలో బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్మీ డియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ బీసీ రిజర్వేషన్లపై పార్లమెంటులో కాంగ్రెస్ ప్రైవేట్ బిల్లును ప్రవేశపెట్టాలని డిమాండ్ చేశారు. బిజెపికి బీసీలపై చిత్తశుద్ధి ఉంటే ప్రవేట్ బిల్లుకు మద్దతు ఇవ్వాలని కోరారు. బీసీ రిజర్వేషన్ల బిల్లును ఆమోదించే బాధ్యత బిజెపి కాంగ్రెస్ దే అని అన్నారు. అడిగే బాధ్యత రాహుల్ గాంధీ అయితే, చేయాల్సిన బాధ్యత మోడీ తీసుకోవాలన్నారు. ఈ శీతాకాల పార్లమెంట్ సమావేశాలలో బీసీ బిల్లు పై చర్చించకుంటే పార్లమెంటు సభ్యుల ఇండ్లను ముట్టడిస్తాం అని హెచ్చరించారు. అఖిలపక్షం తో సీఎం రేవంత్ రెడ్డి ప్రధాని మోదితో భేటీ కావాలన్నారు. రెండు సంవత్సరాల కాంగ్రెస్ పాలనలో మిత్రులందరికీ కూడా సీఎం రేవంత్ రెడ్డి 59 సార్లు ఢిల్లీకి వెళ్లారు, ఇక 60వ సారి బీసీల కోసం సిఎం ఢిల్లీకి వెళ్లాలన్నారు. గ్రామపంచాయతీ ఎన్నికలలో బీసీ రిజర్వేషన్ లు తగ్గించి బీసీలను మోసం చేసిన ఘనత కాంగ్రెస్, బిజెపిలదే అని అన్నారు. బీసీ రిజర్వేషన్ల సాధన కోసం ఈనెల 9న పార్లమెంటు ను ముట్టడిస్థా అని ప్రకటించారు. చలో ఢిల్లీ పోస్టర్ ఆవిష్కరణ లో బీసీ జేఏసీ రాష్ట్ర చైర్మన్ జాజుల శ్రీనివాస్ గౌడ్ వెల్లడించారు.

## 'ఫ్రాడ్ కా ఫుల్‌స్టాప్' ప్రచార కార్యక్రమాన్ని ప్రారంభించిన డీజీపీ




తెలంగాణ బ్యూరో ప్రతినిధి :మన అప్రమత్తతే సైబర్ నేరాల బారిన పడకుండా కాపాడుతుందని తెలంగాణ డీజీపీ శివధర్‌రెడ్డి అన్నారు. సైబర్ నేరాలపై అవగాహనకు రాష్ట్ర సైబర్ సెక్యూరిటీ బ్యూరో ఆధ్వర్యంలో చేపట్టిన ప్రచార కార్యక్రమాన్ని ప్రారంభించారు. 'ఫ్రాడ్ కా ఫుల్‌స్టాప్' పేరుతో రాష్ట్రవ్యాప్తంగా ఆరు వారాలపాటు ఈ ప్రచార కార్యక్రమం నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా డీజీపీ మాట్లాడుతూ.. పేద, ధనిక తేడా లేకుండా అందరూ సైబర్ నేరాలకు గురవుతున్నారని చెప్పారు. అత్యాశ వల్లే చాలా మంది నష్టపోతున్నారని తెలిపారు. సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

దేశవ్యాప్తంగా గతేడాది సైబర్ నేరాలు పెరిగితే.. తెలంగాణలో తగ్గాయని చెప్పారు.

# వరి సాగులో తెలంగాణ టాప్

● రికార్డుస్థాయి వరి పంట ఉత్పత్తి.. ● దేశ ప్రజల ఆకలి తీరుస్తున్న తెలంగాణ ● ఉత్పత్తిలో పంజాబ్ ను దాటేసిన వైనం ● తృణ, చిరుధాన్యాలు కలిపి 37.19 లక్షల టన్నుల ఉత్పత్తి



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : తెలంగాణ లో వరి పంట ఉత్పత్తిలో దేశంలోనే అగ్రస్థానంలో నిలిచింది . దాదాపు పంజాబ్ రాష్ట్రాన్ని కూడా దాటేసింది. 2024-25లో 183.57 లక్షల టన్నుల రికార్డు ఉత్పత్తిని సాధించింది. 2024-25 రబీలో 24.04 లక్షల హెక్టార్లలో వరి సాగైంది. మొత్తం ఆహారధాన్యాల ఉత్పత్తి 224 లక్షల టన్నులు. ఇతర పంటల దిగుబడులు కూడా గణనీయంగా పెరిగాయని ఆర్థిక, గణాంకాల శాఖ నివేదిక పేర్కొంది. తాజాగా సుస్థిర పాలన, రైతులకు లాభం చేకూర్చే విధానాలు, విస్తరణ ఫలితాలతో రాష్ట్రంలో వ్యవసాయం అగ్రస్థానంలో నిలుస్తోంది. గడిచిన రెండేండ్లలో తెలంగాణ దేశమందరి దృష్టిని ఆకర్షించేలా పంటల సాగులో కొత్త రికార్డులు నెలకొల్పింది. వరి సాగు విస్తీర్ణం, దిగుబడిలో పంజాబ్‌ను దాటేసింది. రాష్ట్ర స్థూల ఉత్పత్తి విలువలో వ్యవసాయం వాటా 6.7 శాతం పెరిగింది. ప్రస్తుత ధరల ప్రకారం వ్యవసాయ రంగం వాటా గత ఏడాది రూ.1,00,004 కోట్లు నమోదవగా.. 2024-25 అంచనాల ప్రకారం రూ. 1,06,708కు చేరిందని ప్రభుత్వ వర్గాలు వెల్లడించాయి.

ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహంతో రాష్ట్రంలో పంటల సాగు విస్తీర్ణం పెరిగింది. 2023-24 సీజన్ లో 209.62 లక్షల ఎకరాల్లో అన్ని పంటలు సాగు చేయగా.. 296.17 లక్షల మెట్రిక్ టన్నుల దిగుబడి వచ్చింది. 2024-25 సీజన్ లో సాగు విస్తీర్ణం ఏకంగా 220.77 లక్షలకు పెరిగింది. దిగుబడి 320.62 లక్షల మెట్రిక్ టన్నులకు చేరింది. తెలంగాణలో ప్రధాన పంటైన వరి 2023-24లో 118.11 లక్షల ఎకరాల్లో సాగు చేశారు. 2024-25లో అది 127.03 లక్షల ఎకరాలకు పెరిగింది. ధాన్యం దిగుబడి 260.88 లక్షల మెట్రిక్ టన్నుల నుంచి.. ఈ ఏడాది వానాకాలం, యాసంగిలో కలిపి 284.16 లక్షల మెట్రిక్ టన్నులకు పెరిగింది. ధాన్యం ఉత్పత్తిలో తెలంగాణ దేశంలో అగ్రగామిగా నిలిచింది.

పత్తి సాగు విస్తీర్ణం ఇంచుమించుగా రెండేండ్లు ఒకే తీరుగా ఉంది. 49 నిరుటితో పోలిస్తే ఈ ఏడాది పత్తి కప్పాల ఉత్పత్తి 3.89 లక్షల టన్నులు పెరిగింది. 26.35 లక్షల టన్నుల నుంచి 30.24 లక్షల టన్నులకు చేరింది. తొలి రెండేండ్లలోనే ప్రజా ప్రభుత్వం రైతుల సంక్షేమానికి అత్యధిక ప్రాధాన్యమిచ్చింది. తెలంగాణ రైతులను దేశానికే ఆదర్శంగా నిలబెట్టాలనే సంకల్పంతో రూ.లక్ష కోట్లకు పైగా ఖర్చు చేసింది. రూ.54280 కోట్లతో వివిధ పథకాలను అమలు చేసింది. దేశంలోనే వరి సాగు విస్తీర్ణంలో తెలంగాణ నెంబర్ వన్ స్థానాన్ని నిలబెట్టుకుంది. 66.77 లక్షల ఎకరాల్లో వరి సాగు చేయగా గతంలో ఎన్నడూ లేని విధంగా 153 లక్షల టన్నుల దిగుబడి వచ్చింది.

రికార్డు స్థాయి ఉత్పత్తి లక్ష్యంగానే...

2023-24 సంవత్సరంలో 168.75 లక్షల టన్నుల బియ్యాన్ని ఉత్పత్తి చేసిన తెలంగాణ, 2024-25లో 183.57 లక్షల టన్నుల ఉత్పత్తిని సాధించి ముందంజలో ఉంది. దేశంలోనే అత్యధికంగా బియ్యం పండిస్తున్న రాష్ట్రంగా తెలంగాణ నిలిచిందని అర్థ, గణాంకాల శాఖ పేర్కొంది. ఉత్తర్‌ప్రదేశ్, పశ్చిమ బెంగాల్, పంజాబ్ తర్వాతి స్థానాల్లో ఉన్నాయి. రాష్ట్రంలో సాధారణ సాగు విస్తీర్ణానికి మించి వరి సాగు చేయడం వల్ల దిగుబడులు భారీగా పెరిగాయి. గత రబీ సీజన్‌లో సాధారణ సాగు విస్తీర్ణం 16 లక్షల హెక్టార్లు కాగా.. 2024-25లో ఏకంగా 24.04 లక్షల హెక్టార్లలో వరి సాగు చేశారు. రాష్ట్రవ్యాప్తంగా రైతులు 29 లక్షల వ్యవసాయ బోర్లకు ఉచిత విద్యుత్ కనెక్షన్లు పొందడం, నిరంతర విద్యుత్ సరఫరా కారణంగా వరి సాగుకు మొగ్గు చూపారు. ఫలితంగా, 2025 మార్చి 20న తెలంగాణ చరిత్రలోనే అత్యధికంగా 17,162 మెగావాట్ల విద్యుత్ డిమాండ్ నమోదైందని విద్యుత్ పంపిణీ సంస్థలు తెలిపాయి. 2024-25 ఖరీఫ్ (వానాకాలం), రబీ (యాసంగి) సీజన్‌లలో కలిపి మొత్తం 275 లక్షల టన్నులకు పైగా ధాన్యం దిగుబడి వచ్చిందని, దీని నుంచి 183 లక్షల టన్నుల బియ్యం ఉత్పత్తయిందని నివేదిక తెలియజేసింది. ఆర్థిక, గణాంకాల శాఖ ఏటా రెండు సీజన్లలో సాగు, దిగుబడులపై క్షేత్రస్థాయి పంటకోత ప్రయోగాల ద్వారా అంచనాలు వేసి నాలుగుసార్లు నివేదికను పంపుతుంది. తాజాగా పంపిన మూడో ముందస్తు అంచనాల నివేదిక ప్రకారం, రాష్ట్రంలో 2024-25లో మొత్తం 224 లక్షల టన్నుల ఆహార ధాన్యాలు పండినట్లు కేంద్రం ప్రకటించింది. కేంద్రం బియ్యం, పప్పులు, తృణధాన్యాల దిగుబడులను మాత్రమే ఆహార ధాన్యాలుగా పరిగణిస్తుంది.

తృణ, చిరుధాన్యాలు కలిపి తెలంగాణలో 37.19 లక్షల టన్నులు, కందులు 1.99 లక్షల టన్నులు, శనగ 1.10 లక్షల టన్నులు, మినుములు 43,570 టన్నులు, పెసలు 24,170 టన్నులు, నూనెగింజలు 5.50 లక్షల టన్నులు పండాయని నివేదికలో వివరించింది.

#### సోనియా గాంధీ, రాహుల్ గాంధీపై ఎఫ్ఐఆర్ నమోదు చేయడం
## రాజకీయ ప్రతీకార చర్య : మంత్రి జూపల్లి



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : నేషనల్ హెరాల్డ్ కేసులో కాంగ్రెస్ పార్టీ అగ్ర నేతలు సోనియా గాంధీ, రాహుల్ గాంధీపై కొత్త ఎఫ్ఐఆర్‌ను నమోదు చేయడాన్ని పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు తీవ్రంగా ఖండించారు. రాజకీయ ప్రతీకార చర్యగా దీన్ని అభివర్ణించారు. ప్రజాస్వామ్యంలో భిన్న అభిప్రాయాలు వ్యక్తపరచడం నేరం కాదు. ప్రజల కోసం, దేశ భవిష్యత్తు కోసం పోరాడుతున్న నాయకులపై ఇలా కేసులు నమోదు చేయడం అంగీకారయోగ్యం కాదు అన్నారు. ఇది ప్రజాస్వామ్య విలువలను దెబ్బతీయడానికి చేసిన రాజకీయ ప్రయత్నం. కాంగ్రెస్ పార్టీ, నాయకుల పట్ల ప్రజల్లో ఉన్న అపారమైన విశ్వాసాన్ని దెబ్బతీయాలని చేసే నిష్ఫల ప్రయత్నమిది. న్యాయం తప్పకుండా గెలుస్తుంది," అని ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ఈ అన్యాయ చర్యలను తక్షణమే ఉపసంహరించుకోవాలని, దేశ ప్రజాస్వామ్య వ్యవస్థను గౌరవించాలని మంత్రి జూపల్లి కృష్ణారావు కోరారు.

## ప్రజల అవసరాలను తీరుస్తూనే సమస్యలు పరిష్కరించాలి




తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: మల్కాజ్ గిరి పార్లమెంట్ పరిధిలోని జవహర్ నగర్ డంప్ యార్డ్ ను బీజేపీ నాయకులతో కలిసి పార్లమెంట్ సభ్యులు ఈటెల రాజేందర్ పరిశీలించారు. ఒకనాడు జనాలు లేనప్పుడు డంపింగ్ యార్డ్ జవహర్ నగర్ లో ఏర్పాటు చేశారు. అప్పుడు 300 టన్నుల చెత్త వేస్తే ఇప్పుడు అది 10 వేల మెట్రిక్ టన్నులకు చేరుకుందన్నారు. దమ్మాయిగూడ జవహర్ నారపల్లి ఘట్కేసర్ వరకు ఉన్న ప్రజలు ఈ డంపింగ్ యార్డు వల్ల ఇబ్బంది పడుతున్నారు. జనావాసాల మధ్య డంపింగ్ యార్డ్ కొనసాగడం దుర్మార్గం అని అన్నారు. బీజేపీ కొట్లాడడంతో నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ ఆదేశాలు జారీచేస్తే.. అప్పటి ప్రభుత్వం 2017 లో నగరం నాలుగు మూలలా చెత్త డంపింగ్ యార్డులు ఏర్పాటు చేస్తామని అఫిడవిట్ దాఖలు చేసింది కానీ చేయలేదన్నారు. 2021, 22, 25 మూడుసార్లు గ్రీన్ ట్రిబ్యునల్ తీర్పు ఇచ్చిన కూడా ఈ ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరిస్తుందన్నారు. చెత్త లారీలు కప్పు లేకుండా తిరగడం వల్ల ప్రజలమీద ఆ చెత్త పడుతుందన్నారు. ఇక్కడ నివసించే లక్షల మంది ప్రజలు ఇళ్లలో, ఫ్యాక్టరీలో పని చేసి బ్రతికే కడు పేద ప్రజలు. వారు కష్టపడి సంపాదించే ప్రతి పైసా హాస్పిటల్ కోసం ఖర్చు పెట్టాల్సిన దుస్థితి నెలకొందన్నారు. వాసనతో శ్వాసకోశ వ్యాధులు, కలుషిత నీటితో అనేక జబ్బులు వస్తున్నాయి. చివరికి పిల్లలు కూడా పుట్టడం లేదని ఇక్కడి ప్రజలు వాపోతున్నారు. ఇవేమీ పట్టించుకోకుండా.. పేద ప్రజల రక్తం తాగుతుంది ఈ ప్రభుత్వం. ప్రజల జీవితాలతో చెలగాటమడుతుందన్నారు. ఎంపీ అయ్యాక ప్రభుత్వానికి మొర పెట్టుకున్న కూడా పట్టించుకోవడం లేదన్నారు. నగరం నాలుగు మూలలా డంపింగ్ యార్డులు స్ప్రెడ్ చేయమని కోరాం అయినా వినడం లేదన్నారు. గ్రామస్థులు ఆక్సిడెంట్స్ తో ప్రాణాలు పోగొట్టుకుంటున్నారు. ప్రజలు ఎవరైనా అడ్డుకుంటే డ్రైవర్లతో దాడులు చేయిస్తున్నారు. శంకర్ అనే యువకుడు మీద దాడి చేశారన్నారు. సమస్య పరిష్కారం చెయ్యకపోతే, గ్రీన్ ట్రిబ్యునల్ ఆదేశాలు అమలు చేయకపోతే చూస్తూ బీజేపీ ఊరుకోదు అని హెచ్చరించారు. గతంలో ఇక్కడ ఎంపీ గా పనిచేసిన రేవంత్ రెడ్డి ఇప్పుడు ముఖ్యమంత్రి అయ్యాడు, ఆయనకు ఇక్కడి ప్రజల బాధలు తెలుసు సమస్య పరిష్కరిస్తాం అనుకున్నాం అయినా పరిష్కారం కావడం లేదు. తీవ్రంగా హెచ్చరిక చేస్తున్నా. ఒకే దగ్గర చెత్త వేయవద్దు అని అన్నారు. ఇక్కడ ఉన్న గుండ్ల చెరువునుండి ఎదులాబాద్ చెరువు వరకు అన్ని చెరువులు కలుషితం అయ్యాయి. మూసీ కెమికల్ కంటే ఇది ప్రమాదకరం. భూగర్భ జలాలు కూడా విషపూరితం అయ్యాయన్నారు. ప్రభుత్వం స్పందించాలని డిమాండ్ చేస్తున్నానన్నారు. గ్రీన్ ట్రిబ్యునల్ తీర్పు పెడచెవిన పెడితే తాడో పేడో తేల్చుకుంటా. పార్లమెంట్ సమావేశాల తర్వాత ఇక్కడి ప్రజలతో ఉద్యమ కార్యక్రమం మొదలు పెడతాం అని ఎంపీ ఈటల రాజేందర్ ప్రకటించారు.

#### ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్‌ల కోసం
## గ్రేస్ క్యాన్సర్ ఫౌండేషన్ ఎంఓయు

**2025 నాటికి మరో 12.8 శాతం పెరుగుదల ఉండొచ్చంటున్న నిపుణులు**



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : క్యాన్సర్ అవగాహన, ప్రారంభ నిర్ధారణ, చికిత్స సహాయం, పునరావాసం మరియు పరిశోధన రంగాలలో అంకితభావంతో పనిచేస్తున్న గ్రేస్ క్యాన్సర్ ఫౌండేషన్ తన 12వ వార్షికోత్సవాన్ని రేపు గురువారం హైదరాబాద్‌లో నిర్వహించనుంది. గ్రేస్ క్యాన్సర్ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు డా. చిన్నబాబు సుంకవల్లి, సీనియర్ కన్సల్టెంట్ సర్జికల్ రోబోటిక్ ఆంకాలజిస్ట్, క్లినికల్ డైరెక్టర్ సర్జికల్ ఆంకాలజీ, యశోద హాస్పిటల్ పాల్గొననున్న ఈ కార్యక్రమంలో శాస్త్రీయ ఆవిష్కరణలు, సాంకేతికత ఆధారిత అవగాహన కార్యక్రమాలు, సమాజ కేంద్రిత ఆరోగ్య సేవల ద్వారా క్యాన్సర్ భారం తగ్గించేందుకు గ్లోబల్ మూవ్‌మెంట్‌గా అభివృద్ధి చేసినట్లు డా. చిన్నబాబు సుంకవల్లి పేర్కొన్నారు. . "డిసెంబర్ 4వ తేదీ వార్షికోత్సవ వేడుకల్లో మేఘాలయ మరియు త్రిపుర ప్రభుత్వాలతో రెండు అవగాహన ఒప్పందాలు కుదుర్చుకొని, ఫిబ్రవరి 2026 నుండి క్యాన్సర్ స్క్రీనింగ్ కార్యక్రమాలను ప్రారంభించనున్నాము." అలాగే ఆయన పేర్కొన్నారు: "క్యూర్, కేర్ %ఆ% కంపాషన్ అనే సిద్ధాంతంతో క్యాన్సర్ బాధను తగ్గించేందుకు ప్రారంభమైన మా ప్రయాణం, ఇప్పటి వరకు విద్య, ప్రారంభ నిర్ధారణ, సమయానుకూల చికిత్స, పునరావాసం, ఆధునిక పరిశోధనల మద్దతుతో క్యాన్సర్ నుండి స్వేచ్ఛ లక్ష్యంగా విస్తరించింది. గత 12 సంవత్సరాల్లో 130 దేశాల్లో 1.4 కోట్ల మందికి గ్రేస్ క్యాన్సర్ ఫౌండేషన్ సేవలు అందడం మా గ్లోబల్ ప్రభావాన్ని సూచిస్తోంది." అని డా. చిన్నబాబు సుంకవల్లి పేర్కొన్నారు. వార్షికోత్సవానికి ప్రధాన అతిథిగా తెలంగాణ ప్రభుత్వ హైదరాబాద్ కమిషనర్ ఎ. వి. రంగనాథ్ ఐపీఎస్ హాజరు కానున్నారు. ప్రత్యేక అతిథులుగా డా. శైలేంద్ర కుమార్ జోషి, (రిటైర్డ్) ఐఏఎస్ అధికారి , మాజీ తెలంగాణ ప్రధాన కార్యదర్శి, బ్రిటిష్ డిప్యూటీ హై కమిషనర్ గారెత్ విన్ ఓవెన్ హైదరాబాద్ పాల్గొననున్నారు. ఇండియాలో క్యాన్సర్ కేసులు ఆందోళనకరంగా పెరుగుతున్న నేపథ్యంలో2023లో 16 లక్షలకు పైగా కేసులు నమోదవగా, 2025 నాటికి మరో 12.8 శాతం పెరుగుదల ఉంటుందని అంచనా.

ఈ వ్యాధికి సంబంధించి ప్రారంభ నిర్ధారణనే కీలకం. అందుబాటులో ఉన్న సాంకేతిక ఆధారిత క్యాన్సర్ సంరక్షణలో జీసీఎఫ్ మోడల్ ముఖ్య పాత్ర పోషిస్తోంది. 2024లో మాత్రమే 61, వేల మందికి పైగా స్క్రీనింగ్ నిర్వహించి, వెయ్యికి పైగా ప్రారంభ నిర్ధారణలు చేసింది. కాగా ఈ ఏడాది 2025 లక్ష్యం ఉచిత మొబైల్ స్క్రీనింగ్ ద్వారా క్యాన్సర్, మధుమేహం, రక్తపోటు, హృదయ సంబంధిత సమస్యలు వంటి చికిత్స అవసరమైన నాన్ కమ్యూనికేబుల్ డిసీజెస్ కోసం లక్ష మందిని చేరుకోవడం లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపింది.

# తెలంగాణ ఉద్యమకారులకు భూ పంపిణీ చేయండి

● లేనిపక్షంలో డిసెంబర్ 9న జాగృతి తరపున భూ పోరాటాలు ప్రారంభిస్తాం ● తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ● తెలంగాణ అమరవీరుల స్మృతి ని పురస్కరించుకుని రక్తదానం చేసిన కవిత జాగృతి కార్యకర్తలు



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : డిసెంబర్ 9 నాడు తెలంగాణ ఉద్యమకారులకు భూములు ఇస్తున్నట్లు ప్రకటించకపోతే... తెలంగాణ జాగృతి తరపున భూపోరాటాలు ప్రారంభం చేస్తామని జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత అల్టిమేటం ఇచ్చారు. ఎక్కడ ప్రభుత్వ భూమి ఉంటే అక్కడకు ఉద్యమకారులను తీసుకెళ్లి వారికి ఆ భూమిని పంచుతామన్నారు. మా రక్తం, చెమట ధారబోసి తెలంగాణ తెచ్చామని, . అలాంటి వారందరికీ కూడా భూములు దక్కాల్సిన అవసరముందని కవిత అన్నారు. ఉద్యమకారుల కోసం చేసే భూపోరాటంలో భూమి ఎక్కడ ఉంటే అక్కడ జాగృతి జెండాలు కూడా పాతుతామన్నారు. డిసెంబర్ 9 నాడు ముఖ్యమంత్రి ఇందుకు సంబంధించి ప్రకటన చేయాలని, లేదంటే జాగృతి తరపున భూ పోరాటాలు ప్రారంభమవుతాయని హెచ్చరిస్తున్నామన్నారు.

తెలంగాణ అమరవీరుల స్మృతి ని పురస్కరించుకుని మంగళవారం ఈ మేరకు బంజారాహిల్స్ లోని తెలంగాణ జాగృతి కార్యాలయం లో ఆ పార్టీ అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత, ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు రక్తదానం చేశారు. ఈ రక్తదాన శిబిరం సందర్భంగా కవిత మాట్లాడుతూ తెలంగాణ అమరులను స్మరించుకుంటూ తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో మెగా బ్లడ్ డొనేషన్ క్యాంప్ నిర్వహించామన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ జాగృతి నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారన్నారు. రాష్ట్రం కోసం ప్రాణత్యాగం చేసిన అమరవీరులను కార్యక్రమంలో తలుచుకోవటం జరిగిందని, కేసీఆర్ దీక్ష, అమరుల బలిదానాలు, విద్యార్థుల త్యాగాలు, తెలంగాణ ప్రజలు చేసిన ఉద్యమం ద్వారా తెలంగాణ తెచ్చుకున్నామన్నారు. కేసీఆర్ ప్రభుత్వం ఉన్నప్పటికీ ఉద్యమకారులను అప్పటి ఎమ్మెల్యేలు, మంత్రులు పట్టించుకోలేదన్నారు. రాష్ట్ర సాధన కోసం త్యాగాలు చేసిన వారిని గౌరవించకపోవటం అందరినీ బాధించిందన్నారు. ఉద్యమంలో 12 వందల మంది అమరులయ్యారని చెప్పారు. కానీ కేవలం 540 కుటుంబాలకు మాత్రమే బీఆర్ఎస్ ప్రభుత్వం సాయం చేసిందని, వారికి కూడా కనీస గౌరవం ఇవ్వలేదని కవిత విమర్శించారు. రాష్ట్రావతరణ రోజున పిలిచి శాలువ కూడా కప్పలేదని మండిపడ్డారు. వారికి గుర్తింపు కార్డులు, గౌరవం ఇవ్వలేదన్న బాధ ప్రజల్లో ఉన్నట్లు జనంబాటలో తిరుగుతున్నప్పుడు నేను గమనించటం జరిగిందన్నారు. మాజీ సీఎం కేసీఆర్ ప్రభుత్వంలో జరిగిన తప్పిదాలను మేము సరిచేస్తామని చెప్పి కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందని , ఆ ఉద్యమకారులకు గుర్తింపు కార్డులు, పెన్షన్లు, 250 గజాల స్థలం ఇస్తామని హామీ ఇచ్చిందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇప్పటికైనా ఉద్యమకారులకు ఇచ్చిన హామీని చెప్పింది చెప్పినట్లుగా డిసెంబర్ 9 నాడు అనౌన్స్ చేయాలన్నారు. ఉద్యమకారులకు పెన్షన్లు, గుర్తింపు కార్డులు ఇచ్చే ప్రక్రియ ప్రారంభించాలని, అప్లికేషన్స్ పెట్టుకోవాలంటూ రెండేళ్లుగా మీరు కాలయాపన చేస్తున్నారని ప్రభుత్వాన్ని ఉద్దేశించి ఆరోపించారు. కనీసం రాష్ట్రావతరణ రోజున ఉద్యమకారులు, వారి కుటుంబాలను గౌరవించిన పాపాన పోలేదని కవిత ఆరోపించారు. మేము డిమాండ్ చేస్తే గానీ అమరుల స్థూపం వద్దకు వెళ్లలేదన్నారు. మీరు ఇవ్వాళ తెలంగాణకు ముఖ్యమంత్రి అయ్యారంటే అమరుల పోరాటమేనని గుర్తించాలన్నారు. వారికి మీరు చేసిన వాగ్దానాలన్నీ కూడా నిలబెట్టుకోవాలన్నారు.

# కాంగ్రెస్ భూ కుంభకోణంపై 'బీఆర్ఎస్' పోరుబాట

● హెచ్ఐఎల్‌పిటీ వలన రూ. 5 లక్షల కోట్ల నష్టం ● నిజనిర్ధారణ కోసం క్షేత్రస్థాయిలోకి కేటీఆర్ ఇతర గులాబీ దళం ● పారిశ్రామిక వాడల్లో పర్యటించేందుకు 8 నిజ నిర్ధారణ బృందాల ఏర్పాటు ● నాయకులకు దిశానిర్దేశం చేసిన వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : హైదరాబాద్ మహానగర పరిధిలోని 5లక్షల కోట్ల విలువైన పారిశ్రామిక భూములను, 'హైదరాబాద్ ఇండస్ట్రియల్ ల్యాండ్ ట్రాన్స్‌ఫర్మేషన్ పాలసీ' పేరుతో ప్రైవేట్ వ్యక్తులకు కట్టబెట్టేందుకు రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలను అడ్డుకునేందుకు భారత రాష్ట్ర సమితి సిద్ధమైంది. దీనిలో భాగంగా పార్టీ అధినేత కేసీఆర్ ఆదేశాల మేరకు, వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ గారు రాష్ట్రవ్యాప్తంగా సీనియర్ నాయకులతో కూడిన 'నిజనిర్ధారణ బృందాలను' నియమించారు. ఈ మేరకు పార్టీ ముఖ్య నేతలు, మాజీ మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో కేటీఆర్ గారు టెలికాన్ఫరెన్స్ నిర్వహించి, క్షేత్రస్థాయి పర్యటనలపై దిశానిర్దేశం చేశారు.

రూ. 5 లక్షల కోట్ల కుంభకోణం నిజా నిజాన్ని ప్రజల ముందు ఉంచాలిబి కేటీఆర్ మంగళవారం నాడు టెలికాన్ఫరెన్స్‌లో కేటీఆర్ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. గత ప్రభుత్వాలు పరిశ్రమల స్థాపన కోసం, ఉపాధి కల్పన కోసం అతి తక్కువ ధరకే కేటాయించిన భూములను, ఇప్పుడు 'మల్టీ యూజ్ జోన్' పేరుతో రియల్ ఎస్టేట్ వ్యాపారానికి మారుస్తున్నారని ఆరోపించారు. సుమారు 9,300 ఎకరాల భూములను మార్కెట్ విలువ కంటే అతి తక్కువకు, కేవలం ఎస్.ఆర్.ఓ రేటులో 30 శాతానికే రెగ్యులరైజ్ చేసి, సుమారు రూ. 5 లక్షల కోట్ల ప్రజాధనాన్ని కొల్లగొట్టే కుట్ర జరుగుతోందని కేటీఆర్ పేర్కొన్నారు. పేదలకు ఇందిరమ్మ ఇళ్లు కట్టడానికి, కనీసం స్మశాన వాటికలకు కూడా స్థలాలు లేవని చెబుతున్న ప్రభుత్వం, వేల కోట్ల విలువైన భూములను మాత్రం ప్రైవేట్ వ్యక్తులకు ధారాదత్తం చేస్తోందని మండిపడ్డారు.

నేడు, రేపు పారిశ్రామిక వాడల్లో క్షేత్రస్థాయి పర్యటనలు

ప్రభుత్వ తీరును ఎండగట్టేందుకు హైదరాబాద్ చుట్టుపక్కల ఉన్న పారిశ్రామిక వాడలను 8 క్లస్టర్లుగా విభజించి, పార్టీ సీనియర్ నాయకుల ఆధ్వర్యంలో బృందాలు పర్యటించనున్నాయి. అక్కడ స్థానిక నాయకులను, ప్రజలను కలుపుకొని వాస్తవ మార్కెట్ విలువకు, ప్రభుత్వం నిర్ణయించిన ధరకు ఉన్న భారీ వ్యత్యాసాన్నిప్రజల ముందు ఉంచనున్నారు. వీటితోపాటు అక్కడి పారిశ్రామిక వాడల ద్వారా ప్రజా ఉపయోగ కార్యక్రమాలు ఏమేమి చేయవచ్చు అక్కడి స్థానిక ప్రజల సుదీర్ఘకాలం డిమాండ్లను ఆకాంక్షలను కూడా పార్టీ నేతలు తెలుసుకోనున్నారు. ఒకప్పుడు అక్కడ పారిశ్రామిక వాడల ఏర్పాటు కోసం ప్రజలు భూములు ఇచ్చిన తీరును ప్రభుత్వం కేటాయించిన తీరును వాటిని అత్యంత చవకగా పారిశ్రామికవేత్తలకు ప్రభుత్వాలు కట్టబెట్టిన అంశాన్ని, వాటి ఉద్దేశాలను పార్టీ నేతల బృందాలు ప్రస్తావించనున్నాయి. హెచ్.ఐ.ఎల్.టి.పి స్కామ్ నిజనిర్ధారణ బృందాల పర్యటన వివరాలు నేడు, రేపు హెచ్.ఐ.ఎల్.టి.పి స్కామ్ పై నిజనిర్ధారణ కోసం బిఆర్ఎస్ పార్టీ ఏర్పాటు చేసిన ఎనిమిది బృందాలు ఆయా ప్రాంతాల్లో పర్యటించనున్నాయి. ఇందులో భాగంగా క్లస్టర్-1లో మాజీ మంత్రి శ్రీ హరీష్ రావు నేతృత్వంలో గంగుల కమలాకర్, దేశపతి శ్రీనివాస్ మరియు మెదక్ ఎమ్మెల్యేల బృందం పాశమైలారం, పటాన్ చెరువు, రామచంద్రాపురం ప్రాంతాలను సందర్శిస్తారు. అలాగే క్లస్టర్-2లో మాజీ మంత్రి జగదీష్ రెడ్డి గారు, బండారి లక్ష్మారెడ్డి, సురభి వాణీ దేవి, ఉప్పల్ నాయకులు కలిసి నాచారం, మల్లాపూర్, ఉప్పల్, చెర్లపల్లి ప్రాంతాల్లో పర్యటిస్తారు. క్లస్టర్-3కు సంబంధించి శ్రీ మధుసూదనాచారి, మర్రి రాజశేఖర్ రెడ్డి, రవీందర్ రావు గారు మౌలాలి మరియు కుషాయిగూడ పారిశ్రామిక వాడలను విజిట్ చేస్తారు. ముఖ్యంగా క్లస్టర్-4లో పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీ కేటీఆర్ గారు, సత్యవతి రాథోడ్, పల్లా రాజేశ్వర్ రెడ్డి, మాధవరం కృష్ణారావు, కేపీ వివేకానంద గార్లతో కలిసి జీడిమెట్ల, కూకట్‌పల్లి ప్రాంతాల్లో పర్యటించనున్నారు. మరోవైపు క్లస్టర్-5లో తలసాని శ్రీనివాస్ యాదవ్, కాలేరు వెంకటేష్, ముఠా గోపాల్, నవీన్ రావు గారు సనత్ నగర్, బాలానగర్ ఏరియాలను పరిశీలిస్తారు. క్లస్టర్-6లో చామకూర మల్లారెడ్డి, శంభీపూర్ రాజు గారు మేడ్చల్ ఇండస్ట్రియల్ పార్కుకు వెళ్తారు. క్లస్టర్-7లో మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి గారు, దేవిరెడ్డి సుధీర్ రెడ్డి, స్వామి గౌడ్, మంచిరెడ్డి కిషన్ రెడ్డి, కార్తీక్ రెడ్డి గారు కాటేదాన్ మరియు హయత్ నగర్ లో పర్యటిస్తారు. చివరగా క్లస్టర్-8లో మాజీ మంత్రి మహమూద్ అలీ గారు, దాసోజు శ్రవణ్, ఎండీ సలీం గార్లు చందులాల్ బారాదరి పారిశ్రామిక వాడను సందర్శించి వాస్తవ పరిస్థితులను పరిశీలిస్తారు.

## ఫుడ్ పాయిజన్.. 15 మంది విద్యార్థులకు అస్వస్థత..

### ఒకరి పరిస్థితి విషమం



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : గద్వాల జిల్లా కేంద్రంలోని ఎస్సీ వసతిగృహంలో కలుషిత ఆహారం తిని 15 మంది విద్యార్థులు అస్వస్థతకు గురయ్యారు. వారిని స్థానిక ప్రభుత్వాసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. అందులో ఒకరి పరిస్థితి విషమంగా ఉన్నట్లు వైద్యులు వెల్లడించారు. ఇవాళ ఉదయం అల్పాహారం తిన్న విద్యార్థులు యథావిధిగా పాఠశాలకు వెళ్లారు. అరగంట అనంతరం విద్యార్థులకు వాంతులు కావడంతో.. వారిని ఆస్పత్రికి తరలించారు. ఉదయం పెట్టిన ఉప్మాలో పురుగులు వచ్చాయని, ఆ విషయాన్ని వార్డెన్‌కు చెప్పడంతో పారవేశారని విద్యార్థులు తెలిపారు. ఆ తర్వాత అరటిపళ్లు, బిస్కెట్లు తిని స్కూల్‌కి వెళ్లారు. కొద్దిసేపటికే కడుపునొప్పి, వాంతులైనట్లు విద్యార్థులు చెబుతున్నారు.

సూర్య



# కలర్స్

LIFE IS A RAINBOW




'ఈ-డిప్' లాటరీలో భక్తులకు టోకెన్లు కేటాయింపు
1.8 లక్షల టోకెన్ల కోసం రికార్డు స్థాయిలో 24 లక్షల మంది పేర్లు నమోదు
డిసెంబరు 5వ తేదీన శ్రీవాణి, రూ 300 ల దర్శన టోకెన్లు ఆన్‌లైన్‌లో విడుదల



# అపురూపం అనిర్వచనీయం

# వైకుంఠ ద్వార దర్శనం

డిసెంబరు 5వ తేదీన శ్రీవాణి, రూ 300 ల దర్శన టోకెన్లు ఆన్‌లైన్‌లో విడుదల

శ్రీవేంకటేశ్వర స్వామి ఆలయంలో డిసెంబర్ 30 నుంచి ప్రారంభం కానున్న వైకుంఠ ద్వార దర్శనాల కోసం మొదటి మూడు రోజులకు సంబంధించిన ఆన్‌లైన్ ఈ-డిప్‌లో రికార్డు స్థాయిలో భక్తులు తమ పేర్లను నమోదు చేసుకున్నారు. తితిదే వెబ్‌సైట్, మొబైల్ యాప్, ఏపీ గవర్నమెంట్ వాట్సప్ బాట్ ద్వారా మొత్తం 17,40,686 మంది భక్తులు రిజిస్ట్రేషన్లు పూర్తి చేసుకున్నారు. వైకుంఠ ద్వారా దర్శనాలకు సంబంధించి మొదటి మూడు రోజులకు (డిసెంబర్ 30, 31, జనవరి 1) మొత్తం 1,76,000 టోకెన్లు అందుబాటులో ఉన్నాయి. ఈ-డిప్‌లో టోకెన్లు పొందిన భక్తులకు డిసెంబర్ 2న ఫోన్ ద్వారా సందేశం పంపబడుతుంది. మొదటి మూడు రోజులు ఈ-డిప్‌లో టోకెన్లు పొందిన వారిని మాత్రమే వైకుంఠ ద్వార దర్శనానికి అనుమతిస్తారు. మిగిలిన ఏడు రోజులు టోకెన్లు లేని భక్తులకు కూడా దర్శనం కల్పించనున్నారు. మరిన్ని వివరాలలోకి వెళితే....

వెంకటేశ్వర స్వామి ఆలయంలో వైకుంఠ ద్వార దర్శనం, భక్తులకు దైవదర్శన సౌకర్యాన్ని మరింత సులభతరం చేసేందుకు %ఋణ% ప్రత్యేక ఏర్పాట్లు చేసింది. ఈ పవిత్ర ఉత్సవం డిసెంబర్ 30, 2025 నుంచి జనవరి 8, 2026 వరకు 10 రోజుల పాటు జరుగుతుంది. వైకుంఠ ఏకాదశి రోజు స్వర్గద్వారాలు తెరుచుకుంటాయని, భక్తులకు మోక్షప్రాప్తి కలుగుతుందని శాస్త్రాలు చెబుతున్నాయి. ఈ పవిత్రరోజుల్లో మొత్తం 8 లక్షల మంది భక్తులకు దర్శనం అందించేందుకు 182 గంటల సమయాన్ని కేటాయించారు, వాటిలో 164 గంటలు సామాన్య భక్తులకు మాత్రమే. సామాన్య భక్తులకు ప్రాధాన్యత ఇవ్వడానికి టిటిడి పలు మార్పులు చేస్తోంది. ముఖ్యంగా వీఐపీ బ్రేక్ దర్శన సమయాన్ని గణనీయంగా తగ్గించారు. గతంలో ఉదయం నుంచే జరిగేవి ఈసారి మధ్యాహ్నం, సాయంత్రాలకు మార్చారు, తద్వారా సాధారణ భక్తుల వేచి ఉండే సమయం తగ్గుతుంది. ప్రొటోకాల్ వారికి మాత్రమే ప్రత్యేక దర్శనాలు కల్పిస్తారు. తొలిరోజు వీఐపీ బ్రేక్ దర్శన సమయాన్ని 4 గంటల 45 నిమిషాలకు, ఇతర రోజుల్లో గరిష్ఠంగా 2 గంటలకు పరిమితం చేశారు.

**ఈ-డిప్ రిజిస్ట్రేషన్ ప్రక్రియ గడువు పూర్తి :** : తిరుమలలో వైకుంఠ ద్వార దర్శనాలకు ఈ-డిప్ రిజిస్ట్రేషన్ ప్రక్రియ గడువు ముగిసింది. దాదాపు 1.80 లక్షల టోకెన్ల కోసం రికార్డు స్థాయిలో 24 లక్షల మంది భక్తులు ఈ-డిప్లో పేర్లు నమోదు చేసుకున్నట్లు తిరుమల తిరుపతి దేవస్థానం (%ఋణ%) ప్రకటించింది. డిసెంబర్ 30 వైకుంఠ ఏకాదశి, డిసెంబర్ 31 ద్వాదశి, జనవరి 1 ఈ మూడు రోజులకు ఆన్లైన్లో ఈ-డిప్ ద్వారా భక్తులు రిజిస్ట్రేషన్ చేసుకున్నారు. 9.6 లక్షల రిజిస్ట్రేషన్ల ద్వారా 24,05,237 లక్షల మంది భక్తులు తమ పేర్లు నమోదు చేసుకున్నారు. ఌ ఈ-డిప్ లాటరీ : డిసెంబరు 2న నిర్వహించే ఈ-డిప్ లాటరీలో ఎంపికైన భక్తులకు టీటీడీ టోకెన్లు కేటాయిస్తుంది. అత్యధికంగా టీటీడీ మొబైల్ యాప్ ద్వారా 13.4 లక్షల మంది, టీటీడీ వెబ్సైట్ ద్వారా 9.3 లక్షల మంది, ఏపీ ప్రభుత్వం వాట్సాప్ ద్వారా 1.5 లక్షల మంది భక్తులు పేర్లు నమోదు చేసుకున్నట్లు టీటీడీ తెలిపింది. మిగిలిన ఏడు రోజులు (జనవరి 2 నుంచి 8వ తేదీ వరకు) సర్వదర్శనానికి యథాతథంగా అనుమతించనున్నట్లు టీటీడీ వెల్లడించింది. రోజుకు 15వేల చొప్పున రూ.300 దర్శనం టోకెన్లు, రోజుకు వెయ్యి శ్రీవాణి టిక్కెట్లను ప్రత్యేకంగా డిసెంబరు 5వ తేదీన ఆన్లైన్లో విడుదల చేయనున్నట్లు తెలిపింది.

**స్థానికుల కోసం రోజుకు 5వేల టో**కెన్లు :
చివరి 3 రోజులు జనవరి 6,7,8 తేదీల్లో స్థానికుల కోసం రోజుకు 5వేల టోకెన్లు చొప్పున డిసెంబర్ 10న విడుదల చేయనున్నట్లు పేర్కొంది. వైకుంఠద్వార దర్శనాల్లో సామాన్య భక్తులకు అధిక ప్రాధాన్యత ఇస్తూ విస్తృత ఏర్పాట్లు చేసినట్లు టీటీడీ ప్రకటనలో పేర్కొంది. తిరుమలలో డిసెంబర్ 30 నుంచి జనవరి 8 వరకు వైకుంఠ ద్వార దర్శనాలు కల్పించనున్నట్లు తిరుమల తిరుపతి దేవస్థానం వెల్లడించిన విషయం తెలిసిందే.

**జనవరి 2 నుంచి 8 వరకు ఆన్లైన్లో** రోజువారీగా 15 వేల ప్రత్యేక ప్రవేశ దర్శనం (రూ.300) టికెట్లు, రోజుకు 1000 శ్రీవాణి దర్శన టికెట్లను రెగ్యులర్ పద్ధతిలో కేటాంచనున్నారు. డిసెంబర్ 5 ఉదయం 10 గంటలకు శ్రీవాణి, మధ్యాహ్నం 3 గంటలకు ప్రత్యేక ప్రవేశ దర్శనం రూ.300 (ఎస్ఈడీ) కోటాను ఆన్లైన్లో మాత్రమే విడుదల చేయనున్నారు. జనవరి 6,7,8 తేదీల్లో స్థానికులకు బుక్ చేసుకునేందుకు అవకాశం కల్పించారు. తిరుపతి, చంద్రగిరి, రేణిగుంట స్థానికులకు రోజూ 4500, తిరుమల వాసులకు 500 టోకెన్లను జారీ చేయనున్నారు. వీరికి డిసెంబర్ 10న టోకెన్లను విడుదల చేస్తారు.

**ప్రివిలేజ్ దర్శనాలు రద్దు**
వైకుంఠ ద్వార దర్శనాల సందర్భంగా శ్రీవారి ఆలయంలో ఆర్జిత సేవలను ఏకాంతంగా నిర్వహిస్తారు. అలాగే ప్రివిలేజ్ దర్శనాలు రద్దు చేశారు. స్వయంగా వచ్చే వీఐపీ ప్రొటోకాల్ ప్రముఖులు మినహా సిఫారసులపై వీఐపీ బ్రేక్ దర్శనాలు సైతం రద్దు చేశారు. డిసెంబర్ 30 నుంచి జనవరి 8 వరకు ఆఫ్లైన్లో ఎటువంటి ఎస్ఎస్డీ టోకెన్లు జారీ చేయరు.రూ.కోటి ఆ పైగా విరాళం ఇచ్చిన దాతలకు వారి కుటుంబ సభ్యులతో డిసెంబర్ 30 నుంచి జనవరి 8 వరకు రోజుకు 125 మందికి మాత్రమే దర్శనం కల్పించనున్నారు.రూ.లక్ష నుంచి రూ.99 లక్షల వరకు విరాళం ఇచ్చిన దాతలకు డిసెంబర్ 30, 31 తేదీల్లో రోజుకు 1000 మందికి, జనవరి 1 నుంచి 8 వరకు రోజుకు 2,000 మందికి దర్శనం కల్పించనున్నారు. వీరు కూడా ఆన్లైన్ అప్లికేషన్లో డిసెంబర్ 5న ఉదయం 10 గంటలకు విడుదల చేసే టికెట్లను ఇప్పుడున్న విధానంలో నమోదు చేసుకోవాల్సి ఉంటుంది.టీటీడీ ఉద్యోగులు, దాతలు, జనరల్ బ్రేక్ కలిగిన భక్తులకు మహాలఘు దర్శనం మాత్రమే కల్పిస్తారు.

**ఎలక్ట్రానిక్ డిప్ ద్వారా దర్శన టోకెన్ల జారీ**
వైకుంఠ ఏకాదశి, వైకుంఠ ద్వాదశి, నూతన సంవత్సరం సందర్భంగా మొదటి మూడు రోజుల వైకుంఠ ద్వార దర్శనాలకు అంటే డిసెంబర్ 30, 31, జనవరి 1వ తేదీలకు ఎలక్ట్రానిక్ డిప్ ద్వారా సర్వ దర్శన టోకెన్లను ఆన్ లైన్ లో కేటాయించనున్నారు. కుటుంబ సభ్యులందరికీ అందుబాటులో ఉండే విధంగా 1o3 విధానంలో టోకెన్లు జారీ చేస్తారు.



తెలియజేయడమైనది.జనవరి 2 నుండి 8వ తేది వరకు %ాజుణ%, శ్రీవాణి దర్శన టికెట్ల జారీ
వైకుంఠ ద్వార దర్శనాల్లో చివరి ఏడు రోజులైన జనవరి 2 నుండి 8వ తేది వరకు రోజుకు 1000 శ్రీవాణి దర్శన టికెట్లు, 15వేల రూ.300 ప్రత్యేక ప్రవేశ దర్శనం టికెట్లను జారీ చేయనున్నారు. డిసెంబర్ 5వ ఉదయం 10 గంటలకు శ్రీవాణి దర్శన టికెట్లను, మధ్యాహ్నం 3 గంటలకు రూ.300 ప్రత్యేక ప్రవేశ దర్శనం టికెట్లను ఆన్ లైన్ లో విడుదల చేయనున్నారు.
డిసెంబర్ 30 నుండి జనవరి 8వ తేది వరకు ప్రత్యేక దర్శనాలు రద్దువైకుంఠ ద్వార దర్శనాల నేపథ్యంలో డిసెంబర్ 30 నుండి జనవరి 8వ తేది వరకు శ్రీవారి ఆలయంలో చంటి పిల్లల తల్లిదండ్రులు, వృద్ధులు, వికలాంగులు, డిఫెన్స్, ఎన్ఆర్ఐ తదితర ప్రత్యేక దర్శనాలను టీటీడీ రద్దు చేసింది.

**జనవరి 6, 7, 8 వ తేదీల్లో స్థానికులకు దర్శనం**
జనవరి 6, 7, 8 మూడు రోజులు స్థానికులకు దర్శనం కల్పించనుంది.. జనవరి 6, 7, 8 మూడు రోజులపాటు స్థానికులకు స్థానికుల కోటా కింద దర్శనం కల్పించనుంది. ప్రత్యేక అప్లికేషన్ ద్వారా దర్శన టోకెన్లు జారీ చేయబోతోంది. రోజుకు 5వేల టోకెన్లు స్థానికులకు కేటాయించనున్న టీటీడీ ఇందులో తిరుపతి, చంద్రగిరి, రేణిగుంట స్థానికులకు రోజుకు 4500 టోకెన్లు కేటాయించగా, తిరుమల స్థానికులకు రోజుకు 500 టోకెన్లను కేటాయించింది. ఈ టోకెన్లు డిసెంబర్ 10 నుంచి ఆన్ లైన్ లో విడుదల చేయబోతున్న టిటిడి ఒక్కో వ్యక్తి 1o3 విధానంలో టోకెన్లు బుకింగ్ చేసుకోవచ్చని పేర్కొంది.

**ప్రోటోకాల్ దర్శనాలపై ఆంక్షలు..**
ఇక స్వయంగా వచ్చే ప్రోటోకాల్ ప్రముఖులకు మాత్రమే వీఐపీ దర్శనం కల్పించబోతున్నట్లు టిటిడి స్పష్టం చేసింది. వైకుంఠ ద్వార దర్శనాల నేపథ్యంలో డిసెంబర్ 30 నుండి జనవరి 8 వరకు స్వయంగా వచ్చే ప్రోటోకాల్ ప్రముఖులకు మాత్రమే వీఐపీ బ్రేక్ దర్శనాలు కల్పించనుంది. ఈ రోజులకు సంబంధించి తిరుమలలో వీఐపీ దర్శనాలకు సిఫార్సు లేఖలు స్వీకరించబడవని స్పష్టం చేస్తోంది. ఆర్జిత సేవలను కూడా రద్దు చేసిన టిటిడి ఆన్ లైన్ ద్వారా దాతలకు దర్శన బుకింగ్ కు అవకాశం కల్పించింది.

**• ఆన్ లైన్ ద్వారా దాతలకు దర్శన బుకింగ్ కు అవకాశం**
రూ.కోటి ఆపైగా విరాళం ఇచ్చిన దాతలు వారి కుటుంబ సభ్యులకు డిసెంబర్ 30 నుండి జనవరి 8 వరకు రోజుకు 125 మందికి దర్శనం కల్పించనుంది. రూ.లక్ష నుండి రూ.99 లక్షల వరకు విరాళం ఇచ్చిన దాతలకు డిసెంబర్ 30, 31 వ తేదీల్లో రోజుకు 1000 మందికి, జనవరి 1వ తేది నుండి 8 వరకు రోజుకు 2వేల మందికి దర్శనం కల్పించాలని నిర్ణయం తీసుకుంది. ఆన్ లైన్ అప్లికేషన్ లో డిసెంబర్ 5 ఉదయం 10 గంటలకు విడుదల చేసే టికెట్లను ఇప్పుడున్న విధానంలోనే బుకింగ్ చేసుకోవాల్సి ఉంటుందని తెలియజేసింది. అన్ని వర్గాల భక్తులను దృష్టిలో ఉంచుకుని టీటీడీ తీసుకున్న నిర్ణయాలకు సహకరించాల్సిందిగా భక్తులకు టీటీడీ విజ్ఞప్తి చేసింది.

## సామాన్య భక్తులకు అధిక ప్రాధాన్యం



శ్రీవారి ఆలయంలో డిసెంబర్ 30 నుంచి జనవరి 8 వరకు పది రోజుల వైకుంఠ ద్వార దర్శనాలు నిర్వహించనున్నారు. సామాన్య భక్తులకు ప్రాధాన్యం ఇచ్చేలా టీటీడీ చర్యలు చేపట్టింది. డిసెంబర్ 30, 31, జనవరి 1 దర్శనాలకు నవంబర్ 27వ తేదీ నుంచి డిసెంబర్ 1 ) వరకు ఆన్లైన్లో ముందస్తుగా భక్తులు నమోదు చేసుకునేందుకు ఈ-డిప్ ద్వారా రిజిస్ట్రేషన్ ప్రక్రియ చేపట్టిన విషయం తెలిసిందే. జనవరి 2 నుంచి 8 వరకు వైకుంఠం క్యూ కాంప్లెక్స్-2 ద్వారా నేరుగా సర్వ దర్శనం అమలు చేయనున్నారు. భక్తులు టోకెన్లు లేకుండా నేరుగా క్యూలైన్లో ప్రవేశించి స్వామివారిని దర్శించుకోవాల్సి ఉంటుంది. ఇందుకుగానూ ఎలాంటి టోకెన్లు జారీ చేయరు.

బి.వి.రమణ
94407 40015



**మొదటి మూడు రోజులు SED, శ్రీవాణి దర్శనాలు రద్దు**
వైకుంఠ ద్వార దర్శనాల్లో మొదటి మూడు రోజులైన డిసెంబర్ 30, 31, జనవరి 1వ తేదీల్లో %ాజుణ%, శ్రీవాణి దర్శనాలు, ఇతర ప్రత్యేక దర్శనాలను టీటీడీ రద్దు చేసింది. ఈ పది రోజుల పాటు, తిరుమల మరియు తిరుపతి విమానాశ్రయంలో ఆఫ్ లైన్ లో శ్రీవాణి దర్శన టికెట్లు జారీ చేయబడవు.

**పది రోజుల పాటు తిరుపతిలో సర్వ దర్శన టోకెన్ల జారీ నిలిపివేత**
వైకుంఠ ద్వార దర్శన రోజులైన డిసెంబర్ 30 నుండి జనవరి 8వ తేది వరకు తిరుపతిలో సర్వదర్శన టోకెన్ల జారీని నిలిపివేయడం జరుగుతుంది.జనవరి 2 నుండి 8వ తేది వరకు వైకుంఠం క్యూ కాంప్లెక్స్ -2 ద్వారా సర్వ దర్శనం వైకుంఠ ద్వార దర్శనాల్లో చివరి ఏడు రోజులైన జనవరి 2 నుండి 8వ తేది వరకు వైకుంఠం క్యూ కాంప్లెక్స్ -2 ద్వారా భక్తులకు సర్వ దర్శనం కల్పించనున్నారు. భక్తులు టోకెన్లు లేకుండా నేరుగా దర్శన క్యూలైన్లలోకి ప్రవేశించి స్వామివారిని దర్శించుకోవాల్సి ఉంటుంది. ఈరోజుల్లో సర్వ దర్శనం టోకెన్లు జారీ చేయబడవని



# ఇరాన్‌పై భారత్ గెలుపు

## 2-1 తేడాతో ఫుట్బాల్ లో విజయం



వచ్చే ఏడాది సౌదీ అరేబియాలో జరిగే ఆసియా కప్కు అర్హత సాధించడం ద్వారా భారత అండర్-17 పురుషుల ఫుట్బాల్ జట్టు చరిత్ర సృష్టించింది. ఆదివారం జరిగిన క్వాలిఫయర్ ఫైనల్లో ఆసియా పవర్ హౌస్ ఇరాన్ను ఓడించడం ద్వారా ఈ ఘనత సాధించింది. అహ్మదాబాద్లోని ఈకే ఏరినాలో జరిగిన ఈ మ్యాచ్లో భారత్ 2-1 తేడాతో ఇరాన్ను చిత్తు చేసింది. గత 20 ఏళ్లలో భారత్ ఆసియా కప్ ఫైనల్స్కు చేరడం ఇది మూడోసారి మాత్రమే. ఆసియా కప్లో భారత్ ఇదే సంచలన ప్రదర్శనలు చేసి టాప్-4లో నిలిస్తే, 2027-17 వరల్డ్ కప్ (ఖతార్) అర్హత సాధిస్తుంది. మ్యాచ్ విషయానికొస్తే..

మ్యాచ్ 19వ నిమిషంలో ఇరాన్ గోల్ చేసి ముందంజలోకి వెళ్లింది. హాఫ్ టైమ్కు ముందు దల్లాల్ముయోన్ గాంగ్టే (కుకి) పెనాల్టీని గోల్గా మలిచి స్కోర్ను సమం చేశాడు. రెండో అర్ధభాగంలో గున్లైబా వాంక్హైరక్పం (మీతై) కౌంటర్ అటాక్లో గోల్ కొట్టి భారత్ను చారిత్రక విజయం దిశగా నడిపించాడు. జాతి ఘర్షణలు పక్కకు పెట్టి దేశం కోసం పోరాడిన యువకులు మణిపూరి జాతి ఘర్షణల్లో ప్రత్యర్థులుగా పోరాడిన కుకి-మీతై తెగలకు చెందిన ఆటగాళ్లు కలిసికట్టుగా గోల్స్ చేసి భారత్ను గెలిపించారు. మణిపూర్లో 2023 నుంచి మీతై-కుకిల మధ్య ఘర్షణలు జరుగుతున్నాయి. భూస్వామ్య హక్కులు, రాజకీయ ప్రతినిధిత్వం, భద్రతా సమస్యలు వంటి అంశాలపై వివాదాలు కొనసాగుతున్నాయి. కుకి అంటే ఈశాన్య భారతదేశంలోని ఓ ప్రధాన గిరిజన సమూహం. వీరి మతం క్రైస్తవం. మీతై అంటే ఈశాన్య భారతదేశంలోని మణిపూర్ రాష్ట్రానికి చెందిన ప్రధాన జాతి సమూహం. వీరు హిందుమతాన్ని ఆచరిస్తారు. ప్రస్తుత భారత జట్టులో 9 మంది మణిపూర్ ఆటగాళ్లు ఉన్నారు. వీరిలో 7 మంది మీతై, 2 మంది కుకి తెగలకు చెందిన వాళ్లు. మణిపూర్ ఎప్పటినుంచో భారత ఫుట్బాల్కు ప్రతిభావంతుల్ని అందిస్తున్న టాలెంట్ ఫ్యాక్టరీగా కీర్తించబడుతుంది. అండర్-15 దశలో, రాబోయే భారత ఫుట్బాల్ క్రీడాకారులు మరియు యూరోపియన్ ఫుట్బాల్ క్రీడాకారుల స్థాయి ఒకేలా ఉంటుంది. 21వ శతాబ్దంలో భారతదేశంలో ఆడిన గొప్ప స్ట్రైకర్ అయిన జోస్ రామిరేజ్ బారెటో చెప్పిన మాటలు ఇవి. మీరు భారతదేశ ర్యాంకింగ్ను గూగుల్లో వెతికి '142' అని చెప్పినప్పుడు షాక్ కలిగించే పదాలు వస్తాయి. నిజానికి, భారత జాతీయ ఫుట్బాల్ జట్టు దశాబ్దంలో అత్యల్ప ర్యాంకింగ్కు పడిపోయింది. కానీ ప్రతిభ అట్టడుగు స్థాయిలో ఉంటే, సమస్య ఎక్కడ ఉంది? ఇది మొత్తం సంస్థాగత సమస్య," అని ఢిల్లీ లో అథ్లీడ్ ఇంగోల్స్టాడ్ట్ జుబా సంఘ అకాడమీ ప్రారంభోత్సవం సందర్భంగా %చీణఖఎ%తో బారెటో ఒక స్పష్టమైన సంభాషణలో అన్నారు."ఆటగాళ్లకు ఏమీ సంబంధం లేదు. భారత ఆటగాళ్లపై అంచనాలు ఎక్కువగా ఉన్నాయని నేను అర్థం చేసుకున్నాను, కానీ ఇదంతా నిర్మాణాల గురించే అని నేను భావిస్తున్నాను. ఆటగాళ్ళు అమ్మకపు ఉత్పత్తి తప్ప మరొకటి కాదు. మీ ఉత్పత్తిని అమ్మడానికి మీరు నిర్మించాల్సిన దశలు మరియు నిర్మాణాలు చాలా ఉన్నాయి. "ఈ రోజుల్లో మనకు లేనిది అదే," అని మోహన్ బగాన్ లెజెండ్ మరియు భారత ఫుట్బాల్లో అత్యంత చరిత్ర కలిగిన క్లబ్లో ఆల్-టైమ్ టాప్ స్కోరర్లలో ఒకరైన బారెటో అన్నారు. కొంతకాలంగా భారతదేశంలో ప్రొఫెషనల్ ఫుట్బాల్ చుట్టూ అలారం గంట మోగుతోంది. దేశంలోని అగ్రశ్రేణి డివిజన్ అయిన ఇండియన్ సూపర్ లీగ్ యొక్క వర్తమానం మరియు భవిష్యత్తు ఇంకా తెలియని సమయంలో, బారెటో మాటలు అలారంను మరింత బిగ్గరగా చేస్తాయి."2030, 2050 కోసం ప్రణాళికలు ఉన్నాయి. కానీ ఇప్పుడు, మీ ప్రధాన లీగ్లలో ఒకటి ఆగిపోయింది. ఫుట్బాల్ ఆగలేదు. విషయాలు సరైన దిశలో వెళ్లడం లేదని ఇది బహిర్గతం చేసింది. విషయాలను మార్చడానికి ఇది సమయం కావచ్చని ఇది చూపిస్తుంది" అని ఆయన జతచేశారు."నేను యూత్ ఫుట్బాల్ కోసం పిల్లలతో ఇంగ్లాండ్కు ప్రయాణించాను. మేము ఆర్సెనల్, లీసెస్టర్ సిటీ, మాంచెస్టర్ క్లబ్ల వంటి వాటితో ఆడాము. 15 స్థాయిలో, భారతీయ పిల్లలు మరియు యూరోపియన్ పిల్లలు - సరిగ్గా ఒకేలా ఉన్నారు! ఆ తర్వాత అంతరం వస్తుంది" అని బారెటో వెల్లడించాడు. 2025 ముగింపు దశకు చేరుకున్న కొద్దీ, భారత ఫుట్బాల్ చుట్టూ ఉన్న భావన నిరాశగానే కొనసాగుతోంది. కొన్ని సంవత్సరాలుగా, భారత ఫుట్బాల్ ఒక దుర్మార్గపు లూప్లో ఉన్నట్లు కనిపిస్తోంది. కానీ బారెటో ఇప్పటికీ ఈ వర్ధమాన తారలకు ప్రేరణాత్మక మాటలు చెబుతున్నారు."మీరు ప్రతికూల అంశాలపై దృష్టి పెట్టలేరు. మీ అభిరుచి పెద్దదిగా ఉండాలి. బ్రెజిల్లో కూడా, నేను చాలా ప్రతికూలతలను ఎదుర్కొన్నాను. నాకు నిర్మాణాలు లేదా కోచ్లు లేవు. నాకు నేనే ఉన్నాడు."

# 2026 మినీ వేలం హీట్



ఇండియన్ ప్రీమియర్ లీగ్ 2026 కోసం మినీ వేలం డిసెంబర్ 16న అబుదాబిలో జరగనుంది. ఆండ్రీ రస్సెల్ %ఖూూ% నుండి రిటైర్ కావడం మరియు గ్లెన్ మాక్స్వెల్ వేలానికి నమోదు చేసుకోకపోవడంతో, అందరి దృష్టి కామెరాన్ గ్రీన్ పైనే ఉంటుంది, ఎందుకంటే అతను పేస్-బౌలింగ్ ఆల్ రౌండర్ పాత్రను అందిస్తాడు. క్రిక్బజ్ నివేదిక ప్రకారం, మొత్తం 1355 మంది ఆటగాళ్ళు వేలం కోసం నమోదు చేసుకున్నారు, కామెరాన్ గ్రీన్ మరియు స్టీవ్ స్మిత్ 2 కోట్ల బ్రాకెట్లో ఉన్నందున ఈ ప్రక్రియలో ముఖ్య పాత్ర పోషించారు. ఈ ప్రక్రియ కోసం ఇతర ముఖ్యమైన అంతర్జాతీయ రిజిస్ట్రేషన్లలో మాథ్యూ షార్ట్, జోష్ ఇంగ్లిస్, జానీ బెయిర్స్టో, జామీ స్మిత్, రాచిన్ రవీంద్ర, షాయ్ హోప్, అకేల్ హొసిన్ మరియు అల్జారి జోసెఫ్ వంటి పేర్లు ఉన్నాయి. మొత్తం 43 మంది విదేశీ ఆటగాళ్ళు తమ బేస్ ధరను రూ. 2 కోట్లుగా నిర్ణయించారు, రవి బిష్ణోయ్ మరియు వెంకటేష్ అయ్యర్ రూపంలో ఇద్దరు భారతీయులు మాత్రమే ఉన్నారు. భారత దేశీయ క్రికెటర్లు మయాంక్ అగర్వాల్, కెఎస్ భరత్, రాహుల్ చాహర్, రవి బిష్ణోయ్, ఆకాష్ దీప్, దీపక్ హుడా, వెంకటేష్ అయ్యర్, సర్ఫరాజ్ ఖాన్, శివం మావి, నవదీప్ సైని, చేతన్ సకారియా, కుల్దీప్ సేన్, పృథ్వీ షా, రాహుల్ త్రిపాఠి, సందీప్ వారియర్, మరియు ఉమేష్ యాదవ్ కూడా వేలం కోసం నమోదు చేసుకున్నారు. %జుూాచీఎతీఅఎఅటశీ% నివేదిక ప్రకారం, గ్లెన్ మాక్స్వెల్ వేలం ప్రక్రియ కోసం తనను తాను నమోదు చేసుకోకూడదని నిర్ణయించుకున్నాడు. గత సంవత్సరం మెగా వేలంలో పంజాబ్ కింగ్స్ (%ూదీఖూ%) మాక్స్వెల్ను కొనుగోలు చేసింది, కానీ అతని ప్రదర్శనతో విఫలమయ్యాడు. ఏడు మ్యాచ్లలో, అతను గాయం కారణంగా టోర్నమెంట్ నుండి వైదొలగడానికి ముందు 48 పరుగులు చేసి నాలుగు వికెట్లు తీసుకున్నాడు. 77 స్లాట్లు అందుబాటులో ఉన్నాయివేలం ప్రక్రియలో మొత్తం 77 స్లాట్లు అందుబాటులో ఉన్నాయి మరియు వాటిలో 31 విదేశీ ఆటగాళ్ల కోసం కేటాయించబడ్డాయి. %ఖూూ% రిటెన్షన్ల తర్వాత, ఫ్రాంచైజీలు బిడ్డింగ్ ప్రక్రియలో ఖర్చు చేయడానికి మొత్తం 237.55 కోట్ల పర్సు కలిగి ఉన్నాయి. కోల్కతా నైట్ రైడర్స్ (%ఖఖ=%) అత్యధిక మొత్తం రూ. 64.30 కోట్లతో వేలంలోకి రాగా, చెన్నై సూపర్ కింగ్స్ (%జూఖ%) రెండవ అత్యధిక బడ్జెట్ రూ. 43.40 కోట్లతో ఉంది. %×చీ=% 2 కోట్ల బేస్ ధర కలిగిన ఆటగాళ్లు రవి బిష్ణోయ్, వెంకటేష్ అయ్యర్, ముజీబ్ ఉర్ రెహమాన్, నవీన్ ఉల్ హక్, సీన్ అబోట్, అష్టన్ అగర్, కూపర్ కొన్నోలీ, జేక్ ఫ్రేజర్-మెక్గుర్క్, కామెరాన్ గ్రీన్, జోష్ ఇంగ్లిస్, స్టీవ్ స్మిత్, ముస్తాఫిజుర్ రెహమాన్, గుస్ అట్కిన్సన్, టామ్ సీ బాంటన్, టామ్ క్యూ బాంటన్, టామ్ సి. లారెన్స్, లియామ్ లివింగ్స్టోన్, టైమల్ మిల్స్, జామీ స్మిత్, ఫిన్ అలెన్, మైఖేల్ బ్రేస్వెల్, డెవాన్ కాన్వే, జాకబ్ డఫీ, మాట్ హెన్రీ, కైల్ జామీసన్, ఆడమ్ మిల్నే, డారిల్ మిచెల్, విల్ ఓ'రూర్కే, డేవిడ్ న్ గెరాల్డ్ రవీంద్ర, ఎల్ గెరాల్డ్ రవీంద్ర, నోర్ట్జే, రిలీ రౌసో, తబ్రైజ్ షమ్సీ, డేవిడ్ వైస్, వనిందు హసరంగా, మతీషా పతిరణ, మహేశ్ తీక్షణ, జాసన్ హోల్డర్, షాయ్ హోప్, అకేల్ హొసేన్, అల్జారీ జోసెఫ్.

# 14 ఏళ్ల వైభవ్ దుమ్ములేపాడు



మొన్న ఐపీఎల్.. నిన్న ఆసియాకప్.. నేడు సయ్యద్ ముస్తాక్ అలీ ట్రోఫీ. ఆ 14 ఏళ్ల యువ సంచలనం దూకుడును ఎవరూ ఆపలేకపోతున్నారు. తన విధ్వంసకర బ్యాటింగ్తో చిన్ననాటి సచిన్ టెండూల్కర్, విరాట్ కోహ్లీలను గుర్తు చేస్తున్నాడు. అవతలి ఎండ్లో బౌలర్ ఎవరైన డోంట్ కేర్. అతడికి తెలిసిందల్లా బంతి బౌండరీకి తరలించడమే. అతడు క్రీజులో ఉన్నాడంటే సీనియర్ బౌలర్లకు సైతం గుండెల్లో రైళ్లు పరిగెత్తాల్సిందే. వయస్సుతో సంబంధం లేకుండా సీనియర్ బౌలర్లను అతడు ఎదుర్కొంటున్న తీరు అత్యద్భుతం. 15 ఏళ్ల నిండకముందే రికార్డులకు కేరాఫ్ అడ్రాస్గా మారిన ఆ చిచ్చరపిడుగు ఎవరో ఈపాటికే మీకు అర్థమైపోయింటుంది. అతడే భారత అండర్-19 స్టార్ ఓపెనర్, బిహార్ యువ ఆటగాడు వైభవ్ సూర్యవంశీ. సయ్యద్ ముస్తాక్ అలీ ట్రోఫీ-2025లో మంగళవారం ఈడెన్ గార్డెన్స్ వేదికగా మహారాష్ట్రతో జరిగిన మ్యాచ్లో సూర్యవంశీ విధ్వంసకర సెంచరీతో చెలరేగాడు. మందకొడి పిచ్పై ఇతర బ్యాటర్లు పరుగులు చేయడానికి ఇబ్బంది పడిన చోట.. వైభవ్ మాత్రం ప్రత్యర్థి బౌలర్లను ఉతికారేశాడు. 31 పరుగులకే 2 వికెట్లు కోల్పోయి కష్టాల్లో పడిన బిహార్ జట్టును వైభవ్ తన అద్భుత బ్యాటింగ్తో ఓ యోధుడిలా పోరాడాడు. ఆకాష్ రాజ్, అయూష్తో విలువైన భాగస్వామ్యాలను నెలకొల్పాడు. ఈ క్రమంలో సూర్యవంశీ కేవలం 58 బంతుల్లో సెంచరీని పూర్తి చేశాడు. అయితే ఇది అతడి స్టాండర్డ్స్ ప్రకారం "స్లో నాక్" అనే చెప్పాలి.

ఎందుకంటే టీ20లలో అతని సగటు స్ట్రైక్ రేట్ 217.88. అంతకుముందు వైభవ్ టీ20ల్లో 32, 35 బంతుల్లో రెండు శతకాలు బాదాడు. ఓవరాల్గా 61 బంతులు ఎదుర్కొని 7 ఫోర్లు, 7 సిక్సర్ల సాయంతో 108 పరుగులు చేసి అజేయంగా నిలిచాడు. దీంతో తొలుత బ్యాటింగ్ చేసిన బిహార్ నిర్ణీత 20 ఓవర్లలో 3 వికెట్లు కోల్పోయి 176 పరుగులు చేసింది. అనంతరం ఆ లక్ష్యాన్ని మహారాష్ట్ర 7 వికెట్లు కోల్పోయి చేధించింది.

**తొలి ప్లేయర్గా..**

ఈ సెంచరీతో వైభవ్ సూర్యవంశీ సరికొత్త చరిత్ర సృష్టించాడు. . సయ్యద్ ముస్తాక్ అలీ టోర్నీలో సెంచరీ చేసిన అతి పిన్న వయస్కుడిగా (14 ఏళ్ల 250 రోజులు) రికార్డు నెలకొల్పాడు. వైభవ్కు ముందు ఈ రికార్డు మహారాష్ట్ర ఆటగాడు విజయ్ జోల్ పేరిట ఉండేది. తాజా ఇన్నింగ్స్తో జోల్ ఆల్టైమ్ రికార్డును ఈ బిహారీ బ్రేక్ చేశాడు.

**సీనియర్ జట్టు ఎంట్రీ ఎప్పుడు?**

వైభవ్ ప్రస్తుతం అద్భుతమైన ఫామ్లో ఉన్నాడు. ఈ టోర్నీకి ముందు జరిగిన ఆసియా కప్ రైజింగ్ స్టార్స్లో యూఏఈపై 42 బంతుల్లో 144 పరుగులు చేసి సంచలనం సృష్టించాడు. అదేవిధంగా రంజీ ట్రోఫీ 2025-26 సీజన్లో బిహార్ సీనియర్ ఆటగాళ్లు తడబడినప్పటికీ వైభవ్ మాత్రం మేఘాలయపై 93 పరుగులతో మెరుపు ఇన్నింగ్స్ ఆడాడు. ఓవరాల్గా ఈ ఏడాదిలో వైభవ్ కేవలం 15 టీ20 ఇన్నింగ్స్లు ఆడి మూడు సెంచరీలు సాధించాడు. దీంతో అతడు త్వరలోనే భారత సీనియర్ టీ20 జట్టులోకి వచ్చే అవకాశముంది. ఇంత చిన్న వయస్సులో అతడి నిలకడైన ఆట తీరు, సీనియర్ బౌలర్లపై అతను చూపిస్తున్న ఆధిపత్యం బీసీసీఐ సెలక్షన్ కమిటీ చైర్మన్ అజిత్ అగార్కర్ను ఖచ్చితంగా ఆలోచింపజేస్తోంది. అతడు వయస్సు తక్కువ కావడం వల్ల టీ20 ప్రపంచ కప్ 2026 నాటికి జట్టులోకి రాకపోయినా.. 15 ఏళ్ల నిండగానే జాతీయ జట్టు తరపున డెబ్యూ చేయడం ఖాయం.

**గిల్ చోటుకు ఎసరు?**

అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్‌రూల్స్ ప్రకారం.. ఓ ఆటగాడు అంతర్జాతీయ క్రికెట్లో అరేంగ్రటం చేయడానికి కనీస వయస్సు 15 సంవత్సరాలు ఉండాలి. వైభవ్ మార్చి 27, 2011 న జన్మించాడు. కాబట్టి అతడు మార్చి 27, 2026 తర్వాతే సీనియర్ జాతీయ జట్టు తరపున ఆడేందుకు అర్హత సాధిస్తాడు. అంటే వచ్చే టీ20 ప్రపంచకప్ సైకిల్లో భారత జట్టు తరపున ప్రాతినిధ్యం వహించాడు.

ఒకవేళ అతడు రాబోయో రోజుల్లో కూడా ఇదే జోరును కొనసాగిస్తే వైస్ కెప్టెన్ గిల్ స్థానం డెంజర్లో పడినట్లే. ప్రస్తుతం టీ20ల్లో భారత జట్టు ఇన్నింగ్స్ను అభిషేక్ శర్మ, గిల్ ప్రారంభిస్తున్నారు. అభిషేక్ దుమ్ములేపుతున్నప్పటికి గిల్ ఆశించినంత మేర రాణించలేకపోతున్నాడు. తదుపరి మ్యాచ్లో కూడా గిల్ ఇదే పేలవ ఫామ్ను కొనసాగిస్తే అతడి స్థానాన్ని శాంసన్ లేదా వైభవ్తో భర్తీ చేసే అవకాశముంది.

**స్పీడ్‌గన్స్ను ఎదుర్కోగలడా?**

అయితే సూర్యవంశీ అంతర్జాతీయ క్రికెట్ ఆడటానికి ఇది సరైన వయస్సు కాదు అని, జోష్ హాజిల్వుడ్, కగిసో రబాడ లేదా మార్క్ వుడ్ వంటి ఫాస్ట్ బౌలర్లను ఎదుర్కోవడం అతనికి చాలా కష్టమని కొంతమంది మాజీలు వాదిస్తున్నారు. కానీ సూర్యవంశీ ఇప్పటికే ఐపీఎల్లో మహ్మద్ సిరాజ్, వెటరన్ ఇషాంత్ శర్మ, అర్ష్దీప్ సింగ్, మార్కో జాన్సెన్ వంటి స్పీడ్స్టార్లను ఉతికారేశాడు. కాబట్టి అతడికి ప్రీమియర్ ఫాస్ట్ బౌలర్లను ఎదుర్కొవడం పెద్ద టాస్క్ ఏమి కాదు.

# నేడే రెండవ వన్డే

**భారత్ సిరీస్‌ను పట్టేస్తుందా?**
**లేదా సఫారీలు సిరీస్‌ను సమం చేస్తారా?**



దక్షిణాఫ్రికాతో జరిగిన మూడు వన్డేల సిరీస్ను విజయంతో ప్రారంభించిన తర్వాత, బుధవారం రాయ్పూర్లోని షహీద్ వీర్ నారాయణ్ సింగ్ అంతర్జాతీయ స్టేడియంలో భారత్ రెండో మ్యాచ్ ఆడనుంది. విరాట్ కోహ్లీ మరియు రోహిత్ శర్మ భారత విజయంలో నిర్ణయాత్మక పాత్ర పోషించారు, ఇది సిరీస్లో 1-0 ఆధిక్యంలోకి వెళ్లడానికి సహాయపడింది. కోహ్లీ 120 బంతుల్లో 135 పరుగులు చేయగా, రోహిత్ క్రీజులో ఉన్న సమయంలో 60 పరుగులు చేశాడు. స్థిరంగా కొంచెం నెమ్మదిగా ఉన్న మైదానంలో, కుల్దీప్ యాదవ్ సమర్థవంతంగా రాణించి నాలుగు వికెట్లు తీయగా, హర్షిత్ రాణా మూడు వికెట్లు పడగొట్టాడు. జట్టు సమిష్టి కృషి ఫలితంగా జాతీయ జట్టుకు 17 పరుగుల తేడాతో విజయం లభించింది. రెండవ మ్యాచ్ కోసం అందరి దృష్టి మరోసారి కోహ్లీ మరియు రోహిత్ స్టార్ ద్వయంపై ఉంటుంది. ముఖ్యంగా తలపడండి రెండు జట్ల మధ్య మొత్తం 95 మ్యాచ్లు జరిగాయి, వాటిలో 51 మ్యాచ్లలో దక్షిణాఫ్రికా విజయం సాధించింది. భారత్ 41 మ్యాచ్లో విజయం సాధించగా, మూడు మ్యాచ్లు ఫలితం లేకుండా ముగిశాయి. భారత్‌దక్షిణాఫ్రికా మధ్య జరిగే 2వ వన్డే ఎప్పుడు జరుగుతుంది భారత్ మరియు దక్షిణాఫ్రికా మధ్య జరిగే మూడు మ్యాచ్ల సిరీస్లో రెండో వన్డే నవంబర్ 30 ఆదివారం మధ్యాహ్నం 1:30 గంటలకు జరుగుతుంది. టాస్ భారత కాలమానం ప్రకారం మధ్యాహ్నం 1 గంటలకు జరుగుతుంది. భారత్ మరియు దక్షిణాఫ్రికా మధ్య జరిగే మొదటి వన్డేను రాయ్పూర్లోని షహీద్ వీర్ నారాయణ్ సింగ్ అంతర్జాతీయ స్టేడియం నిర్వహిస్తుంది. భారత్ మరియు దక్షిణాఫ్రికా మధ్య జరిగే 2వ వన్డేను భారతదేశంలోని జియోహాట్స్టార్ యాప్ మరియు వెబ్సైట్లో ప్రత్యక్ష ప్రసారం చేస్తారు.

**భారత్:** యశస్వి జైస్వాల్, రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ, రిషబ్ పంత్, కేఎల్ రాహుల్, వాషింగ్టన్ సుందర్, రవీంద్ర జడేజా, నితీష్ కుమార్ రెడ్డి, హర్షిత్ రాణా, అర్ష్దీప్ సింగ్, ప్రసిద్ధ్ కృష్ణ, రుతురాజ్ గైక్వాడ్, తిలక్ వర్మ, ధ్రువ్ జురెల్, కుల్దీప్ యాద్లవ్. దక్షిణాఫ్రికా: ఐడెన్ మార్క్రామ్, క్వింటన్ డి కాక్, టెంబా బావుమా(సి), మాథ్యూ బ్రీట్జ్కే, డెవాల్డ్ బ్రెవిస్, రూబిన్ హెర్మన్, మార్కో జాన్సెన్, కార్బిన్ బాష్, కేశవ్ మహరాజ్, నాండ్రే బర్గర్, లుంగి న్గిడి, ర్యాన్ రికెల్టన్, ఒట్నీల్ డి జార్జిన్, టోనీల్ డి జర్జాన్.

# ఐపీఎల్ 2026 మినీ వేలం హడావుడి



2026 ఐపీఎల్ సీజన్కు సంబంధించి ఇప్పటి నుంచే హడావుడి మొదలైంది. ట్రేడింగ్, రిటెన్షన్ల ప్రక్రియ ముగియగానే ఫ్రాంచైజీలకు వేలం ఫీవర్ పట్టుకుంది. ఈసారి వేలంలో రికార్డు స్థాయిలో 1355 మంది ఆటగాళ్లు పాల్గొంటున్నారని క్రిక్బజ్ నివేదిక తెలిపింది. ఏ ఫ్రాంచైజీ ఎవరిని దక్కించుకుంటుంది, ఎంతిచ్చి సొంతం చేసుకుంటుందోనని క్రికెట్ ప్రపంచమంతా ఆసక్తిగా ఎదురు చూస్తుంది. ఈ మినీ వేలం డిసెంబర్ 16న అబుదాబీలో జరుగనుంది. 15 దేశాల ఆటగాళ్లు

క్రిక్బజ్ నివేదిక ప్రకారం.. ఈసారి వేలంలో భారత్ సహా 15 దేశాలకు చెందిన ఆటగాళ్లు పాల్గొంటున్నారు. ఆఫ్ఘనిస్తాన్, ఆస్ట్రేలియా, ఇంగ్లండ్, బంగ్లాదేశ్, ఐర్లాండ్, న్యూజిలాండ్, దక్షిణాఫ్రికా, శ్రీలంక, వెస్టిండీస్, జింబాబ్వే, నెదర్లాండ్స్, స్కాట్లాండ్, యూఎస్ఏతో పాటు మలేషియా లాంటి దేశం నుంచి ఆటగాళ్లు తమ అదృష్టాన్ని పరీక్షించుకోనున్నారు.

**బరిలో హేమాహేమీలు**

ఈసారి వేలం బరిలో హేమాహేమీలు ఉన్నట్లు తెలుస్తుంది. భారత్ నుంచి పృథ్వీ షా, వెంకటేష్ అయ్యర్, రవి బిష్ణోయ్.. ఆస్ట్రేలియా నుంచి కెమెరూన్ గ్రీన్, స్టీవ్ స్మిత్, మాథ్యూ షార్ట్, జోష్ ఇంగ్లిస్.. ఇంగ్లండ్ నుంచి జానీ బెయిర్స్టో, జేమీ స్మిత్, లియామ్ లివింగ్స్టోన్, టామ్ కర్రన్.. శ్రీలంక నుంచి వనిందు హసరంగ, మతీష పతిరణ.. న్యూజిలాండ్ నుంచి రచిన్ రవీంద్ర.. బంగ్లాదేశ్ నుంచి ముస్తాఫిజుర్ రహ్మాన్.. ఆఫ్ఘనిస్తాన్ నుంచి నవీన్-ఉల్-హక్.. సౌతాఫ్రికా నుంచి గెరాల్డ్ కొయెట్జీ, లుంగి ఎంగిడి, అన్రిచ్ నోర్జే తదితరులు పాల్గొంటున్నారు.

**వెంకటేష్ అయ్యర్ మరోసారి జాక్పాట్ కొడతాడా..?**

గత సీజన్ వేలంలో భారత ఆటగాడు వెంకటేష్ అయ్యర్ రూ. 23.75 కోట్ల రికార్డు ధర దక్కించుకొని జాక్పాట్ కొట్టాడు. భారీ అంచనాలతో కేకేఆర్ అతన్ని సొంతం చేసుకుంది. అయితే వెంకటేష్ నుంచి ఆశించిన ఫలితాలు రాకపోవడంతో కేకేఆర్ అతన్ని వదిలించుకుంది. దీంతో ఈసారి అతను వేలం బరిలో నిలిచాడు. గత సీజన్లా కాకపోయినా ఈసారి కూడా వెంకటేష్కు భారీ మొత్తమే లభిస్తుందని విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. దీనికి తగ్గట్టుగానే అతను అత్యధిక బేస్ప్రైజ్ అయిన 2 కోట్ల విభాగంలో తన పేరు నమోదు చేసుకున్నాడు. భారత్ నుంచి వెంకటేష్తో పాటు రవి బిష్ణోయ్ మాత్రమే ఈ విభాగంలో 2 కోట్ల బేస్ప్రైజ్ విభాగంలో ఎవరెవరు 2 కోట్ల బేస్ప్రైజ్ విభాగంలో పోటీపడుతున్నాడు.

# భారత్ 13-0 తో విజయం



సోమవారం శాంటియాగోలోని సెంట్రో డిపోర్టివో డి హాకీ కాస్పెడ్, ఎస్టాడియో నేషనల్లో జరిగిన మ్యాచ్లో భారత జూనియర్ మహిళల హాకీ జట్టు నమీబియాపై 13-0 తేడాతో సమగ్ర విజయంతో తమ జూనియర్ మహిళల ప్రపంచ కప్ ప్రచారాన్ని ప్రారంభించింది. హినా బానో (35', 35', 45') మరియు కనికా సివాచ్ (12', 30', 45') హ్యాట్రిక్లు సాధించగా, సాక్షి రాణా (10', 23') రెండు గోల్స్ సాధించారు. బినిమా ధన్ (14'), సోనమ్ (14'), సాక్షి శుక్లా (27'), ఇషిక (36'), మరియు మనీషా (60') కూడా స్కోర్షీట్లో ఉన్నారు. ఈ విజయంతో, భారతదేశం పట్టికలో చేరుకుంది. భారతదేశం ప్రారంభం నుండే చర్య తీసుకుంది, ఈ పోటీ యొక్క మొదటి ముప్పై సెకన్లలోనే లక్ష్యంపై తమ మొదటి షాట్ను నమోదు చేసి నమీబియా కీపర్ నుండి సేవ్ను బలవంతంగా తొలగించింది. గోల్ కోసం ఎదురుచూస్తూ వారు ముందు వరుసలో ఉండి, మొదటి క్వార్టర్ ముగియడానికి ఆరు నిమిషాలు మిగిలి ఉండగానే పెనాల్టీ కార్నర్ను సాధించారు.

సూర్య www.suryaa.com
బుధవారం 3 డిసెంబర్ 2025

## మాస్ మహారాజా రవితేజ, ఆషికా రంగనాథ్

# 'భర్త మహాశయులకు విజ్ఞప్తి'

మాస్ మహారాజా రవితేజ, కిషోర్ తిరుమల దర్శకత్వం వహిస్తున్న అవుట్ అండ్ అవుట్ ఎంటర్‌టైనర్ 'భర్త మహాశయులకు విజ్ఞప్తి'తో అలరించబోతున్నారు . %టూం% సినిమాస్ బ్యానర్‌పై సుధాకర్ చెరుకూరి ఈ చిత్రాన్ని హై ప్రొడక్షన్ వాల్యూస్ తో నిర్మిస్తున్నారు. జీ స్టూడియోస్ ఈ చిత్రాన్ని సమర్పిస్తోంది. ఇందులో రవితేజ సరసన ఆషికా రంగనాథ్ , డింపుల్ హయతి కథానాయికలుగా నటిస్తున్నారు. అద్భుతమైన టైటిల్ గ్లింప్స్ తర్వాత, మేకర్స్ ఇప్పుడు ఫుట్‌ట్యాపింగ్ ట్రాక్ బెల్లాబెల్లాతో మ్యూజిక్ ప్రమోషన్‌లను ప్రారంభించారు. మాస్-ఆకట్టుకునే చార్ట్‌బస్టర్‌లను అందించడంలో పాపులరైన భీమ్స్ సిసిరోలియో, జానపద సంగీతంతో కూడిన ఫుట్‌ట్యాపింగ్ నంబర్‌తో ఆకట్టుకున్నారు. ఇన్‌స్ట్రు మెంటేషన్, విజువల్స్‌ను ఎలివేట్ చేసే సౌండ్ స్కేప్‌ను క్రియేట్ చేసింది. ఇది ఇన్‌స్టంట్‌గా హిట్ అయ్యింది. "స్పెయిన్ కే అందాలనిట్ట, అద్దిన ఓ పూలా బుట్టా... వీధుల్లో పోతుంటే అట్టా వార్తల్లో రాయాలి చిట్టా" అంటూ సురేష్ గంగుల రాసిన లిరిక్స్‌లో వైబ్ అదిరిపోయింది. నకాష్ అజీజ్, రోహిణి సోర్రాట్ ఎనర్జిటిక్ వోకల్స్‌తో జోష్‌ను తెచ్చారు. శేఖర్ మాస్టర్ కొరియోగ్రఫీ కట్టిపడేసింది. రవితేజ తన ట్రేడ్ మార్క్ మాస్ మహారాజా స్వాగర్‌తో అదరగొట్టారు. రవితేజ, ఆషికా రంగనాథ్ ఆన్-స్క్రీన్ కెమిస్ట్రీ రిఫ్రెషింగ్, ఎలక్ట్రిక్‌గా అనిపిస్తుంది. భర్త మహాశయులకు విజ్ఞప్తి సంగీత ప్రయాణానికి అద్భుతమైన ప్రారంభంగా నిలిచిన ఈ సాంగ్ జింతాక్ లీగ్‌లో మరో చార్ట్‌బస్టర్‌గా మారనుంది. టాప్ టెక్నికల్ టీం ఈ సినిమాకి పని చేస్తోంది. సినిమాటోగ్రఫీ ప్రసాద్ మురెళ్ల, జాతీయ అవార్డు గ్రహీత శ్రీకర్ ప్రసాద్ ఎడిటర్, ప్రొడక్షన్ డిజైనర్ ఏఎస్ ప్రకాష్. భర్త మహాశయులకు విజ్ఞప్తి 2026 సంక్రాంతికి విడుదల కానుంది.



# ఫిబ్రవరిలో 'అనుమాన పక్షి'

డి.జె. టిల్లుతో బ్లాక్ బస్టర్ డెబ్యూ చేసిన రచయిత-దర్శకుడు విమల్ కృష్ణ, ఇప్పుడు యంగ్ ట్యాలెంటెడ్ రాగ్ మయూర్ హీరోగా చిలకా ప్రొడక్షన్స్ బ్యానర్ లో హిలేరియస్ ఎంటర్టైనర్ అనుమాన పక్షి మూవీ డైరెక్ట్ చేస్తున్నారు. నిర్మాతలు రాజీవ్ చిలకా, రాజేష్ జగ్తియాని, హీరాచంద్ దండ్ నిర్మిస్తున్నారు. మెరిన్ ఫిలిప్ కథానాయిక. ఈ చిత్రం టైటిల్, ఫస్ట్-లుక్ పోస్టర్ ఇప్పటికే మంచి బజ్ క్రియేట్ చేశాయి. మేకర్స్ ఇప్పుడు రాగ్ మయూర్ పాత్ర ద్వారా సినిమా రిలీజ్ టైంని వెల్లడించే ప్రమోషనల్ వీడియోను విడుదల చేశారు. ఈ ప్రోమోలో రాగ్ మయూర్ అనుమాన పక్షిగా పరిచయం అయ్యారు. అతిగా ఆలోచించడం, అతిగా జాగ్రత్తగా ఉండే స్వభావంతో తన చుట్టూ ఉన్నవారిని గందరగోళపరిచే విచిత్రమైన క్యారెక్టర్ ఆకట్టుకుంది. ప్రోమోతో పాటు, చిత్ర ప్రచార కార్యక్రమాలు త్వరలో ప్రారంభమవుతాయని, ఫిబ్రవరిలో సినిమా విడుదల కానుందని తెలియజేశారు. ఖచ్చితమైన తేదీని త్వరలో అనౌన్స్ చేస్తారు. బలమైన పాత్రలతో అలరించే దర్శకుడు విమల్ కృష్ణ, ప్రత్యేకంగా రాగ్ మయూర్ కోసం రూపొందించిన యూనిక్ క్యారెక్టర్‌తో వస్తున్నారు. అతని సిగ్నేచర్ స్టైల్, హాస్య భరితమైన కథ ప్రమోషనల్ వీడియోలో స్పష్టంగా కనిపిస్తుంది. ఈ చిత్రంలో ప్రిన్స్ సెసిల్, అనన్య, చరిత్, బ్రహ్మాజీ, రాశి, అజయ్, మస్త్ అలీ కీలక పాత్రల్లో నటిస్తున్నారు. సునీల్ కుమార్ నామా సినిమాటోగ్రఫీని, శ్రీ చరణ్ పాకాల సంగీతాన్ని అందిస్తున్నారు, జెకె మూర్తి ఆర్ట్ డైరెక్టర్‌గా పని చేస్తున్నారు. అభినవ్ కునపరెడ్డి ఎడిటర్.



# రష్మిక రిలీజ్ చేసిన మోగ్లీ 2025 ట్రైలర్

యంగ్ హీరో రోషన్ కనకాల తన రెండవ చిత్రం మోగ్లీ 2025లో పూర్తిగా డిఫరెంట్ అవతార్‌లో కనిపించనున్నారు. జాతీయ అవార్డు గ్రహీత సందీప్ రాజ్ దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రాన్ని పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్ పై టిజి విశ్వ ప్రసాద్, కృతి ప్రసాద్ నిర్మించారు. ఈ చిత్రం ఇప్పటికే బలమైన బజ్ సృష్టించింది. నేషనల్ క్రష్ రష్మిక మందన్న ఈ సినిమా థియేట్రికల్ ట్రైలర్‌ను లాంచ్ చేశారు. ట్రైలర్ విలన్ పాత్రను పోషించిన బండి సరోజ్ కుమార్ పరిచయంతో ప్రారంభమవుతుంది. కథనం మోగ్లీ ప్రశాంతమైన ప్రపంచానికి మారుతుంది. అతని గర్ల్ ఫ్రెండ్, చెవిటి-మూగ డ్యాన్సర్, అడవిలో షూటింగ్ చేస్తున్న ఫిల్మ్ యూనిట్‌లో భాగం. దర్శకుడు ఆమెతో ఫ్లిర్ట్ చేయడానికి ప్రయత్నించినప్పుడు, మోగ్లీ వార్నింగ్ ఇస్తాడు. సరోజ్ కుమార్ ఆ ప్రాంతంలో పోస్టింగ్ కావడం, ఆ అమ్మాయి పట్ల అతనికి ఉన్న ఆసక్తితో ఉద్రిక్తతలు మరింత పెరుగుతాయి. ఆమెను రక్షించాలని నిశ్చయించుకున్న మోగ్లీ యుద్ధానికి సిద్ధమవుతాడు. తన తొలి సినిమా కలర్ ఫోటోతో మనసుని ఆకట్టుకునే ప్రేమ కథలను రూపొందించడంలో తన నైపుణ్యాన్ని ప్రదర్శించిన దర్శకుడు సందీప్ రాజ్, ఈసారి చాలా పెద్ద కాన్వాస్‌పై అదరగొట్టారు. చెవిటి-మూగ హీరోయిన్, అసాధారణ కథానాయకుడు, రామాయణ శైలి కథనం ఈ చిత్రానికి ప్రత్యేకతని జోడించింది. రోషన్ కనకాల మోగ్లీగా పాత్రలో అదరగొట్టారు. ఈ పాత్ర కోసం కంప్లీట్ ట్రాన్స్ ఫర్మేషన్ అయ్యారు. సాక్షి మడోల్కర్ సవాలుతో కూడిన పాత్రను పోషించారు. బండి సరోజ్ కుమార్ విలన్ గా అద్భుతంగా నటించారు. అతని శక్తివంతమైన విలన్ పాత్ర కథలో హీరోయిజాన్ని పెంచుతుంది. హర్ష చెముడు తనదైన ముద్రవేశాడు. అటవీ నేపథ్యాన్ని అందమైన విజువల్స్‌తో రామ మారుతి ఎం సినిమాటోగ్రఫీ ప్రత్యేకంగా నిలుస్తుంది.



# మాస్ ఫన్ యాక్షన్ ఎలిమెంట్స్ తో G.O.A.T

జైశ్నవ్ ప్రొడక్షన్, మాహాతేజ క్రియేషన్స్‌లో అద్భుతం, టేనంట్ వంటి అద్భుతమైన చిత్రాలని నిర్మించిన మొగుళ్ళ చంద్రశేఖర్ గారి నిర్మాణంలో... క్రికెట్ నేపధ్యంలోనే కామెడీ ప్రధాన అంశంగా సుడిగాలి సుధీర్,దివ్యభారతి ప్రధాన పాత్రధారులుగా రూపొందిన మూవీ G.O.A.T. ఇప్పటికే విడుదల చేసిన పాటలకు అద్భుతమైన రెస్పాన్స్ వచ్చింది. మేకర్స్ అదిరిపోయే టీజర్ రిలీజ్ చేశారు. ప్రొడ్యూసర్ చంద్రశేఖర్ మాట్లాడుతూ.. ఈ టీజర్‌ని రిలీజ్ చేసిన దిల్‌రాజుకి థాంక్యూ. నేను చేసిన ఫస్ట్ సినిమా అద్భుతంకు చాలా బాగా ఆదరించారు. చాలా మంచి రేటింగ్ ఇచ్చారు. సినిమాని అంత బాగా పరిశీలించి రేటింగ్స్ ఇవ్వడం నాకు చాలా ఆనందాన్ని ఇచ్చింది. ఈ సందర్భంగా మీడియా మిత్రులకు ధన్యవాదాలు. ఈ సినిమాని కూడా మేము చాలా బాధ్యతా యుతంగా తీసాము. మధ్యలో కొన్ని ఆటంకాలు వచ్చాయి గాని మళ్లీ రీవర్క్ చేసుకుని అద్భుతంగా సినిమాని తీర్చిదిద్దాం. ముందున్న టీము మాకు అంతగా సపోర్ట్ చేయలేదు. తప్పని తప్పనిసరి పరిస్థితుల్లో ఒక నిర్ణయం తీసుకోవాల్సి వచ్చింది. ఎవరో చేసిన తప్పులకి నిర్మాతగా నాలుగైదు రెట్లు ఎక్కువ బడ్జెట్ పెట్టడం నేను తీసుకోలేకపోయాను. నాలుగైదు సార్లు వార్నింగ్ ఇచ్చే ఆ నిర్ణయం తీసుకున్నాను. నేను సినిమా అంటే ఫ్యాషన్ తోనే సినిమా చేశాను. నేను కథ విన్నప్పుడు ఒక ప్రేక్షకుడి లాగా వింటాను. మళ్లీ ఒక కొత్త టీం తో మేము అనుకున్న కథని అద్భుతంగా తీశాం. టీజర్ లో కామెడీ మాస్ యాక్షన్ మీరు చూశారు. ఈ సినిమా ఒక ఫుల్ మీల్స్ లాగా ఎంజాయ్ చేసే సినిమా.

# 'సైక్ సిద్ధార్థ'తో ఈసారి ఖచ్చితంగా హిట్ కొడుతున్నాం

యంగ్ హీరో శ్రీ నందు తన అప్ కమింగ్ మూవీ 'సైక్ సిద్ధార్థ'కు రానా దగ్గుబాటి స్పిరిట్ మీడియా బ్యాకింగ్‌తో వస్తున్నారు. ఈ చిత్రానికి వరుణ్ రెడ్డి దర్శకత్వం వహించారు. స్పిరిట్ మీడియా, నందునెస్ కీప్ రోలింగ్ పిక్చర్స్ బ్యానర్లపై శ్రీ నందు, శ్యామ్ సుందర్ రెడ్డి తుడి సంయుక్తంగా నిర్మించారు. మ్యాడ్ మాక్స్-స్టైల్ మ్యాడ్‌నెస్‌తో యూత్‌ఫుల్ ఎంటర్‌టైనర్‌గా రూపొందిన సైక్ సిద్ధార్థ లో హై ఎనర్జీ ఎంటర్టైన్మెంట్ వుండబోతుంది. ఈ చిత్రంలో యామిని భాస్కర్ కథానాయికగా నటించగా, ప్రియాంక రెబెకా శ్రీనివాస్, సాక్షి అత్రీ, మౌనిక కీలక పాత్రలు పోషించారు. ఇప్పటికే విడుదలైన టీజర్ అద్భుతమైన రెస్పాన్స్ వచ్చింది. డిసెంబర్ 12న సైక్ సిద్ధార్థ గ్రాండ్‌గా విడుదల కానుంది. మేకర్స్ ట్రైలర్ లాంచ్ చేశారు. ట్రైలర్ లాంచ్ ఈవెంట్‌లో హీరో శ్రీ నందు మాట్లాడుతూ.. చాలా ఎమోషనల్‌గా ఉంది. ఇదంతా ఒక టీం జర్నీ. డైరెక్టర్ వరుణ్ ఆర్కిటెక్చర్ ఆ ఫీల్డ్‌లో గోల్డ్ మెడల్స్ వచ్చాయి. తనకి ఫిలిం మేకింగ్ అంటే ప్యాషన్. అన్నపూర్ణ స్టూడెంట్. రామనాయుడులో డెబ్యూ చేస్తున్నాడు. నాకు రైటింగ్, డైరెక్షన్ మీద మొదటి నుంచే ఆసక్తి ఉంది. కొన్ని మ్యూజిక్ వీడియోస్‌కి డైరెక్షన్ చేశా. బ్రోచేవారు బ్యానర్లో నాకు డైరెక్టర్‌గా ఒక సినిమా ఓకే అయింది. అప్పుడే ఒక రైటర్ కావాలంటే వరుణ్ పరిచయమయ్యాడు. కానీ కొన్ని కారణాల వల్ల ఆ ప్రాజెక్టు ఆగిపోయింది. ఆ జర్నీలో మా ఇద్దరి మధ్య ఒక నమ్మకం వచ్చింది. నిజానికి ఈ సినిమా ఒక డెమో లాగా షూట్ చేశాడు. దాన్ని ఒక ఓటీటీ సంస్థ నుంచి ఆఫర్ కూడా వచ్చింది. అయితే ఇది మంచి స్కేల్లో ఇంకా చాలామందికి రీచ్ కావాల్సిన కథ అని చెప్పను. ఆ తర్వాత మేమే ఈ సినిమాని చేయాలనుకుని నిర్ణయించు కున్నాం. వరుణ్ నా నమ్మకాలు నిలబెట్టుకున్నాడు. ఈ సినిమాకి మీలాంటి యువకుడి కథ అనే ట్యాగ్లైన్ పెట్టాం. ఈ కథ కూడా ఇప్పుడున్న సొసైటీకి రిలేట్ అయ్యేలాగా యూత్‌కి కనెక్ట్ అయ్యేలా ఉంటుంది. లెజెండ్రీ రాఘవేంద్రరావు, డైరెక్టర్ సాయి రాజేష్, అనుదీప్ ఈ సినిమా చూసి చాలా అభినందించారు. సురేష్ బాబు చూసి వెంటనే సైన్ చేశారు. నిర్మాతగా నేను ప్రాఫిట్‌లో ఉన్నాను. ఈ సినిమాని తీసుకున్న సురేష్ బాబు కూడా చాలా హ్యాపీగా ఉన్నారు. ఇది టేబుల్ ప్రాఫిట్ ఫిలిం. పెళ్లిచూపులు సినిమాలో సెకండ్ లీడ్‌గా చేశాను. ఆ సినిమా సక్సెస్ సమయంలోనే నాకు ఇలాంటి ఒక రోజు రావాలని బలంగా కోరుకున్నాను. ఈరోజు సురేష్ ప్రొడక్షన్స్ ఈ సినిమాని తీసుకోవడం నా డ్రీమ్ నెరవేరినట్లుగా అనిపించింది.



# "రాజా సాబ్"

## బొమన్ ఇరానీ బర్త్ డే పోస్టర్



రెబల్ స్టార్ ప్రభాస్, టాలెంటెడ్ డైరెక్టర్ మారుతి, ప్రెస్టీజియస్ ప్రొడక్షన్ హౌస్ పీపుల్ మీడియా ఫ్యాక్టరీ కాంబినేషన్ లో రూపొందుతున్న క్రేజీ మూవీ "రాజా సాబ్". ఈ సినిమాలో ఒక ఇంపార్టెంట్ క్యారెక్టర్ లో నటిస్తున్నారు వెర్సటైల్ యాక్టర్ బొమన్ ఇరానీ. ఈ రోజు బొమన్ ఇరానీ బర్త్ డే సందర్భంగా ఆయనకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేస్తూ మూవీ టీమ్ స్పెషల్ పోస్టర్ రిలీజ్ చేసింది. "రాజా సాబ్" సినిమాలో సైకియాట్రిస్ట్, హిప్నాటిస్ట్, పారానార్మల్ ఇన్వెస్టిగేటర్ గా బొమన్ ఇరానీ క్యారెక్టర్ ప్రేక్షకులను థ్రిల్ చేయనుంది. సంక్రాంతి సందడిని రెట్టింపు చేసేందుకు జనవరి 9న "రాజా సాబ్" సినిమా వరల్డ్ వైడ్ గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు రెడీ అవుతోంది. హారర్ కామెడీ జానర్ లో ఎవర్ గ్రీన్ మూవీగా నిలిచిపోయేలా "రాజా సాబ్"ను తెరకెక్కిస్తున్నారు దర్శకుడు మారుతి. ఈ సినిమాను భారీ ప్రొడక్షన్ వ్యాల్యూస్‌తో అన్ కాంప్రమైజ్డ్‌గా నిర్మిస్తున్నారు నిర్మాత టీజీ విశ్వప్రసాద్. ఇటీవల రిలీజ్ చేసిన "రాజా సాబ్" ఫస్ట్ లిరికల్ సాంగ్ 'రెబల్ సాబ్' హ్యూజ్ రెస్పాన్స్ దక్కించుకుంది. మాళవిక మోహనన్, నిధి అగర్వాల్, రిద్ధి కుమార్ ఈ చిత్రంలో హీరోయిన్స్ గా నటిస్తున్నారు. ప్రేక్షకులతో పాటు ట్రేడ్ వర్గాల్లోనూ రాజా సాబ్ క్యూరియాసిటీ క్రియేట్ చేస్తోంది. అన్ని వర్గాల ప్రేక్షకులు రాజా సాబ్ ను ఫస్ట్ డే ఫస్ట్ షో చూసేందుకు వెయిట్ చేస్తున్నారు.

# ఇండియన్, తెలుగు ఆడియన్స్ కోసం కంటెంట్ క్రియేట్ చేస్తాం

న్యూఢిల్లీలోని కొరియా రిపబ్లిక్ రాయబార కార్యాలయం, కొరియన్ ఫిల్మ్ కౌన్సిల్ భాగస్వామ్యంతో, హైదరాబాద్‌లోని కొరియా గౌరవ కాన్సులేట్ జనరల్ మూడవ కొరియన్ ఫిల్మ్ ఫెస్టివల్‌ను లాంచ్ చేసింది. ఈ కార్యక్రమం 2025 డిసెం బర్1న, బంజారా హిల్స్ లోని ఎల్.వి. ప్రసాద్ ఫిల్మ్ ల్యాబ్స్‌లో జరిగింది. అన్ని వయస్సుల వారికి ఉచిత ప్రవేశం కలిగిన ఈ వేడు కలో వివిధ జానర్లకు చెం దిన ఆకట్టుకునే కొరియన్ సినిమాలను ప్రదర్శించారు. అలాగే, సందర్శ కుల కోసం ప్రత్యేకంగా ఏర్పాటు చేయబడిన స్టాల్స్‌లో ఫేస్ పెయింటింగ్, హాంబోక్ ట్రైయల్స్, కొరియన్ కాలిగ్రఫీ, కొరియన్ నాట్స్, థీమ్ ఫోటో జోన్లతో కొరియన్ సంస్కృతిని ఎక్స్‌పీరియన్స్ చేసే ప్రత్యేక ఆకర్షణలు వున్నాయి. ఈ ఏడాది ఫెస్టివల్‌కు మరింత ప్రత్యేకత ఉంది. ప్రముఖ కొరియన్ దర్శకుడు, నిర్మాత యూ ఇన్-షిక్ స్వయంగా హాజరై అభిమానులతో మీట్-అండ్-గ్రీట్, ఇంటరాక్టివ్ సెషన్‌లో పాల్గొన్నారు. యూ ఇన్-షిక్ ఎక్స్‌ట్రార్డినరీ అటార్నీ వూ, డాక్టర్ రొమాంటిక్, వాగబాండ్ వంటి అద్భుతమైన కొరియన్ డ్రామాల ద్వారా ప్రపంచ వ్యాప్తంగా పేరు పొందిన ప్రముఖ దర్శకుడు. ఆయన పర్యవేక్షణలో తెరకెక్కిన పలు సిరీస్‌లు అంతర్జాతీయంగా విశేషమైన అభిమానం సంపాదిం చాయి. కొరియన్ డైరెక్టర్, ప్రొడ్యూసర్స్ యూ ఇన్-షిక్ మాట్లాడుతూ.. ఇండియాకి రావడం ఇదే మొదటిసారి. హైదరాబాద్ బిర్యానీ సూపర్‌గా ఉంది. నాకు చాలా నచ్చింది. ఇక్కడ కొంతమంది ప్రేక్షకులుని కలిసాను. వాళ్ళు నా నేను చేసిన సినిమాలు, డ్రామాలు అన్ని చూశారు.



# విధాత తొలి కాపీ సిద్ధం



ఏబిసి ప్రొడక్షన్ పతాకంపై భాస్కర్, కోటేశ్వరరావు, ప్రధాన పాత్రదారులుగా మణికంఠ రాజేంద్రబాబు దర్శకత్వంలో అప్పినిపల్లె భాస్కర చారి నిర్మించిన చిత్రం విధాత. ఇటీవలే షూటింగ్ పూర్తి చేసు కున్న ఈ చిత్రం ప్రస్తుతం డబ్బింగ్ కార్యక్రమాలు పూర్తి చేసుకుని తొలి కాపీతో సిద్ధమైంది. ఈ సందర్భంగా చిత్ర నిర్మాత భాస్కరా చారి మాట్లాడుతూ "ఇది ఒక వైవిధ్య భరిత మైన చిత్రం. ఒక యదార్థ సంఘటన ఆధారంగా ఈ చిత్రం రూపొందించడం జరిగింది. ఈ చిత్రంలో పాత్రలన్నీ చాలా సహజ సిద్ధంగా ఉంటాయి. సంగీత పరంగా కూడా మా చిత్రానికి మంచి మార్కులు ప్రేక్షకులు వేస్తారని ఆశిస్తున్నాను. ఈ చిత్రాన్ని అతి త్వరలో మీ ముందుకు తీసుకురానున్నాము. ప్రేక్షకులు ఆదరిస్తారని ఆశిస్తున్నాను. అని అన్నారు. చిత్ర దర్శకుడు రాజేంద్ర మాట్లాడుతూ"మా నిర్మాత నా మీద ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టే విధంగా ఈ చిత్రాన్ని తెరకెక్కించాను. ఈ చిత్రంలోని ప్రతి పాత్ర ఓ కొత్త కోణాన్ని వెలుగు చూస్తుంది. ఈ చిత్రంలో నటీనటులు న్యాచురల్‌గా నటించారు.



సూర్య www.suryaa.com

# సినిమా

గాడ్ ఆఫ్ మాసెస్ నందమూరి బాల కృష్ణ, బ్లాక్ బస్టర్ దర్శ కుడు బోయ పాటి శ్రీను పవర్ ఫుల్ కొలాబరేషన్‌లో వస్తున్న మోస్ట్ అవైటెడ్ డివైన్ యాక్షన్ ఎక్స్‌ట్రావగాంజా 'అఖండ 2 తాండవం'. రామ్ ఆచంట, గోపీ ఆచంట ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తు న్నారు. ఎం తేజస్విని నందమూరి సగర్వంగా చిత్రాన్ని సమర్పిస్తున్నారు. ఎస్ థమన్ సంగీతం అందించారు. టీజర్, ట్రైలర్ సాంగ్స్ సినిమాపై భారీ అంచనాలు పెంచాయి. 'అఖండ 2 తాండవం' 2, 3 రెండు ఫార్మా ట్లలో డిసెంబర్ 5, 2025న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల కానుంది. ఈ సందర్భంగా హీరోయిన్ సంయుక్త విలేకరుల సమావేశంలో సినిమా విశేషాలని పంచుకున్నారు.

**తెలుగులో ఎక్కువ సినిమాలు చేస్తూ బిజీగా ఉన్న హీరోయిన్స్ లో మీరే కనిపిస్తున్నారు.. ఎలా అనిపిస్తుంది?**

# 'అఖండ 2'లో చాలా ఇంపార్టెంట్ క్యారెక్టర్ చేశాను



ఆనందంగానే ఉంది. విరూపాక్ష తర్వాత చాలా సినిమాలు వచ్చా.యి నేను మాత్రం సెలెక్టెడ్ గా చేస్తున్నాను. బింబిసారా, విరూపాక్ష, సార్ భీమ్లా నాయక్ ఒకేసారి సైన్ చేశాను. అయితే రిలీజ్ టైమ్స్ డిఫరెంట్ గా అయ్యాయి. తర్వాత స్వయంభు, నారీ నారీ, ఆ తర్వాత అఖండ 2 సైన్ చేశాను. ఆ తర్వాత పూరి సినిమా చేశాను. ప్రతి కథలో కంటెంట్ నచ్చి చేస్తున్నాను. ఇలాంటి కథ ప్రేక్షకులు ఇష్టపడతారు, వారికి నచ్చుతుంది అని ఉద్దేశంతోనే చేస్తాము. అది ఫైనల్ గా ఆడియన్స్ కి నచ్చితే వెరీ హ్యాపీ.

**అఖండ2 ప్రాజెక్టు లోకి ఎలా వచ్చారు?**

డైరెక్టర్ ఈ కథ గురించి చెప్పారు. ముందు డేట్స్ ఉన్నాయో లేదో మా టీంని అడిగాను. లేవని చెప్పారు. ఎలాగైనా ఈ సినిమా చేయాలని చెప్పాను. అప్పుడు వాళ్ళు డేట్స్ అడ్జస్ట్ చేశారు. బోయపాటి చాలా గ్రేట్ విజన్ తో ఈ సినిమా తీశారు. మన ఇమాజినేషన్ కి మించి ఉంటుంది.

**ఈ సినిమాలో మీ క్యారెక్టర్ ఎలా ఉండబోతుంది?**

ఈ సినిమాలో నా క్యారెక్టర్ వెరీ ఇంపార్టెంట్ సీక్వెన్స్ లో చాలా కీలకంగా ఉంటుంది. నా క్యారెక్టర్ స్టయిలీష్‌గా వుంటుంది. సినిమాలో సాంగ్ చేయాలని చెప్పారు. నాకు నిజంగా ఆ పాట విన్న తర్వాత చాలా నెర్వస్ గా అనిపించింది. అంత మాస్ సాంగ్ నేనెప్పుడూ చేయలేదు. తప్పకుండా సాంగ్ ని అద్భుతంగా చేయాలని నిర్ణయించుకున్నాను. రెండు రోజులు ప్రాక్టీస్ తర్వాత నా మోకాలు సహకరించలేదు. తర్వాత ఫిజియోథెరపీ తీసుకున్నాను ఆడియన్స్ థియేటర్స్ కి వచ్చిన తర్వాత వాళ్లని ఎంటర్టైన్ చేయాలి. అదే నా ఫైనల్ గోల్. నా క్యారెక్టర్ ఎందులో చాలా స్టైలిష్ గా ఉంటుంది.

**బాలయ్యతో వర్క్ చేయడం ఎలా అనిపించింది?**

బాలయ్య చాలా ఫ్రెండ్లీ పర్సన్. ఆయన్ని తొలిసారి ఒక యాడ్ షూట్ లో కలిసాను. అప్పుడే నేను ఎంతో పరిచయం ఉన్న మనిషి లాగా మాట్లాడారు. ఆయన డైరెక్టర్ యాక్టర్. డైరెక్టర్ ఏది చెప్తే అది చేస్తారు. ఆయనలో ఆ క్వాలిటీ నాకు చాలా నచ్చింది. ఆయనతో పని చేయడం చాలా కంఫర్టబుల్ గా ఉంటుంది. బాలయ్యకి బసవతారకం క్యాన్సర్ హాస్పిటల్ అంటే చాలా పాషన్. ఆయన చాలా అంకితభావంతో అక్కడ పనిచేస్తున్నారు. తొలిసారి కలిసినప్పుడే క్యాన్సర్‌కి అవగాహన కల్పించే ఒక కార్యక్రమానికి వెళ్ళమని చెప్పారు.

**వైజాగ్ ఈవెంట్‌లో జరిగిన ఒక వీడియో మీమ్‌గా వైరల్ అయింది.. అది మీ దృష్టికి వచ్చిందా ?**

వచ్చింది. దానికి సంబంధించిన ప్రతి మీమ్ సేవ్ చేసుకున్నాను. ఆయనకు చూపించినప్పుడు చాలా సరదాగా నవ్వుకున్నాం. మీమ్స్ మనం క్రియేట్ చేయలేం. అవి ఆర్గానిక్‌గా క్రియేట్ అవ్వాలి.

# రైటర్స్ అసోసియేషన్ ఆఫ్ తెలుగు టెలివిజన్

రైటర్స్ అసోసియేషన్ ఆఫ్ తెలుగు టెలివిజన్ సర్వసభ్య సమావేశం 30-11-25 న ఫిలిం ఛాంబర్ లో ఘనంగా జరిగింది. డాక్టర్ ఎం. వినోద్ బాల ప్రధాన ఎన్నికల అధికారిగా, ఎన్నికల కమిటీ నూతన కార్యవర్గానికి ఎన్నికల ప్రక్రియ ప్రారంభించి... 27- 11 - 25న నామినేషన్ల ఉపసంహరణ తరువాత అభ్యర్థులు ఏకగ్రీవంగా గెలిచినట్లు ప్రకటించారు. ఎన్నికైన నూతన



కమిటీ.... బుర్రా సాయి మాధవ్, అంజన్ మేగోటి సమక్షంలో సర్వసభ్య సమావేశంలో ప్రమాణస్వీకారం చేసింది. ఫిలిం ఛాంబర్ లో పెద్ద సంఖ్యలో హాజరైన సభ్యుల సమక్షంలో పలు అంశాలపై చర్చించారు. సంస్థ అభివృద్ధి, భవిష్యత్ ప్రణాళికలపై ప్రధాన కార్యదర్శి నివేదికను జి. శ్రీ శశాంక సభ్యులకు వెల్లడించారు. అతిథులు శివ నాగేశ్వరరావు, కాదంబరి కిరణ్ కుమార్... ఏకగ్రీవంగా ఎన్నికైన సర్వశ్రీ కొమ్మనాపల్లి గణపతి రావు (అధ్యక్షులు), జి. శ్రీ శశాంక (ప్రధాన కార్యదర్శి), వై నరేంద్ర కుమార్ (కోశాధికారి), గోవర్ధన్ రెడ్డి (ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్)' బి.వి.రామారావు- (వైస్ ప్రెసిడెంట్), ఎం. ఫణి కుమార్- (జాయింట్ సెక్రెటరీ), ఇతర ఈసీ మెంబర్స్ ని అభినందించారు. అనంతరం ఇటీవల స్వర్గస్తులైన ప్రముఖ కవి - రచయిత "అందెశ్రీ"కి సభ రెండు నిమిషాల మౌనం పాటించి శ్రద్ధాంజలి ఘటించింది.